
పాఠకులకు ఇది జ్యోతి దీపావళి ప్రత్యేక కానుక!

యండమూరి వీరేంద్రనాథ్ పూర్తినవల

# రాధ కుంతి



ఇన్ హైప్లేసెస్‌లో లా —

డిసెంబరు నెల ఇరవై రెండో తారీకు సాయంత్రం నాలుగున్నరకి మూడు వేర్వేరు ప్రదేశాల్లో మూడు వేర్వేరు సంఘటనలు జరిగాయి.

ఒకటి రాధ ఇంట్లో. ఇంకొకటి ఆల్ ఇండియా రేడియో స్టేషన్ డైరెక్టర్ పార్థసారథి కార్యాలయంలో. మూడోది "మాడిజం" సంస్థ అసిస్టెంట్ రిజిష్ట్రారు ఆఫీసులో ...

ఈ మూడు విషయాలకి సంబంధం లేదు పైకి.

## 1

"చూడమ్మాయ్. నా సహనానికి ఓ హద్దు వుంది. ఇప్పటికి ఆర్నెల్ల అద్దె బాకీ. ఇంక వూరుకొనేది లేదు. ఇన్నాళ్ళూ మొగదక్షత లేని వాళ్ళు కదా అని తటపటాయించాను. రేపు సాయంత్రంలోగా ఇల్లు ఖాళీ చేయక పోతే నేనే మీ సామాన్లు బయటపడెయ్యవలసి వస్తుంది" అంటూ లేచాడు.

రాధ అయన వైపు నిస్సహాయంగా చూసింది లోపల గుమ్మం దగ్గిర నిలబడ్డ రాధ బామ్మ ఒక్కడుగు ముందుకువేసి ఏదో చెప్పబోయింది. ఆయన వినిపించుకోకుండా వెళ్ళటానికి ఆయత్తమవుతూ "అర్థమయింది గా. రేపే ఆఖరి రోజు" అని విసవిసా వెళ్ళిపోయాడు.

రాధ అటువైపే చూస్తూ నిలబడింది. గదంతా మసక చీకటి నెమ్మదిగా అలుముకుంటోంది. కరెంటు వాడు కనెక్షన్ తీసేసి నాల్గు నెలలయింది. కిర్సనాయిలయిపోయి రెండు నెలలయింది.

రాధ నెమ్మదిగా వెనుదిరిగింది. వెనుక నాయనమ్మ అలాగే గుమ్మం దగ్గర నిలబడివుంది. ఇద్దరి చూపులు కలుసుకున్నాయి. రాధ మొహంమీదకి బలవంతాన నవ్వు తెచ్చుకొని "నాయనమ్మా ఈ రోజు వర్జమేమన్నా వుందా?" అని అడిగింది.

బామ్మ నవ్వింది. "ఈ రోజేం ఖర్మమమ్మా. మీ తాతగారు పోయినప్పట్నుంచీ వర్జమే. ఇహ మీ నాన్న పోయినప్పట్నుంచీ అంటావా-అంతా మూఢమే-"

కష్టమొచ్చినప్పుడు నవ్వటం రాధ కలవాటు. జోకు లెయ్యటం బామ్మ కలవాటు. కష్టాలని నవ్వుతో పరిహసించటం వాళ్ళిద్దరూ పదిసంవత్సరాల క్రితమే నేర్చుకున్నారు.

"-నేనలా బైటికెళ్ళొస్తాను బామ్మా" అంది రాధ.

"చీకటి పడ్తోందమ్మాయ్. తొందరగా వచ్చెయ్యి." లోపలి చీకటి కన్నా బైట చీకటి బావుంటుంది.-రాధ బైటకి నడిచింది. ఊరిచివర కాబట్టి ఇళ్ళు విసిరేసినట్టున్నాయి అక్కడక్కడా. మైదానంమధ్య ట్రంకు రోడ్డు నల్లగా పాములా వుంది. రాధ అటువైపు వెళ్ళకుండా కుడిపక్కకు నడిచింది. వందగజాలు నడిస్తే చెరువు. అక్కడక్కడా పెద్ద పెద్ద బండరాళ్ళు. ఓ రాయి మీద కూర్చొంది.

సూర్యుడు పశ్చిమంవైపు జారిపోతున్నాడు. శీతాకాలం అవటంవల్ల చలి చీకటిపడకుండానే ప్రారంభం అయింది. దూరంగా ట్రంక్ రోడ్ మీద ఓ పోలీస్ వాన్ చెరువుకు అటువైపునుంచి పెద్ద శబ్దం చేసుకొంటూ వెళ్ళిపోయింది. అప్పుడు జ్ఞాపకం వచ్చింది రాధకి-ప్రధానమంత్రి ఆ రోడ్డువెంటే మరుసటి రోజు వెళ్తారని.

రేపే ఆంధ్రప్రదేశ్‌లో మరో రేడియో స్టేషన్ ప్రారంభోత్సవం. దానికోసమే ప్రధానమంత్రి వస్తూన్నది.

తనని రేపు ఇంటర్వ్యూలో ఈ విషయం గురించే ప్రశ్నిస్తారని రాధకి బాగా నమ్మకం. అందులోనూ ఇంటర్వ్యూకి వెళ్తున్నదికూడా రేడియో స్టేషన్‌కే!

ఆమెకి నమ్మకంలేదు ఉద్యోగం వస్తుందని. అయినా వెళ్ళకతప్పదు.

చెరువుమీదనుంచి చల్లటి గాలి వీస్తూంది. ఇంకోవైపు మైదానంలో దూరంగా ఓ ఒంటరి గేదె సమస్యల్లేకుండా హాయిగా గడ్డి మేస్తూంది. భూమీ ఆకాశం కలిసే చోటునుంచి సంధ్య ఎర్రటి మేలిముసుగు సవరించుకొంటూ వస్తూంది. ఆమెకో ఆలోచన వచ్చింది.

ఆత్మహత్య చేసుకొంటే?

ఉహూ...దానివల్ల సమస్య తీరదు. ఇంటిగలాయన్ని ఏడిపించటం కోసం అయితే చేసుకోవచ్చు. ఏ చెడు నక్షత్రమో చూసి చేసుకొంటే ఇల్లు నాల్గునెలలు పాడు పెట్టాల్సివస్తుంది. అప్పుడుగానీ కసి తీరదు.

మళ్ళీ అంతలోనే ఆమెకి ఇంటాయనమీద జాలేసింది. ఆయనమాత్రం ఏంచేస్తాడు-ఆర్నెల్ల అద్దె బాకీ! అసలు ఇంతకాలం వుండనిచ్చినందుకే సంతోషించాలి. ఆమెకి నవ్వొచ్చింది.

కానీ అంతలోనే అకస్మాత్తుగా దుఃఖం వచ్చింది ఒంటరితనం ఎంత భయంకరమైనదో చాలామందికి తెలీదు. నిజానికి ఒంటరితనంకన్నా వేదన కల్గించేది మనిషికి ఇంకొకటి లేదు. ఆ మసక చీకట్లలో-ఆ నిర్మానుష్యపు



మైదానంలో ఆమె అలా ఏడుస్తూ చాలాసేపు వుండిపోయింది. బొమ్మ అనే బంధం ఒకటి లేకపోతే ఆక్షణం ఆ చెరువులో దూకి ఆమె ఆత్మహత్య చేసుకొనేదే.

కొంచంసేపయిన తర్వాత ఆమె తేరుకుంది. కానీ అలానే కదలకుండా మోకాళ్ళమధ్య తల వుంచుకొని కాళ్ళదగ్గర వున్న నీళ్ళకేసి చూస్తూ వుండిపోయింది.

అప్పుడు వినిపించింది "దబ్" మన్న చప్పుడు. చెరువులో ఎవరో పడినట్టు ఆమె చప్పున తలెత్తి చూసింది. అంతా నిర్మానుష్యంగా వుంది. దూరంగా మిలటీ వాన్ వెళ్తోంది. ఆమె నీళ్ళ కేసి చూసింది. లోపల్నుంచి గాలి బుడగలు బుడగలుగా వస్తూంది. అంతలో ఓ చెయ్యి నీళ్ళలోంచి బైటకొచ్చి, పట్టుకోవటానికి ఏమీ దొరక్క మళ్ళ లోపలికి వెళ్ళిపోయింది. ఆమెకేం చెయ్యాలో తెలియలేదు ఎక్కడా జన సంచారమే లేదసలు. చుట్టూ చూసి, సహాయానికి ఎవరూ రారని నిశ్చయించుకొని, నీటివైపు చూస్తే ఓ తల బైటకొచ్చింది. నోట్లొంచి, నీటిగుర్రంలోంచి వచ్చినట్టు నీళ్ళు వస్తుండగా మళ్ళీ ఆ తల మునిగిపోయింది. ఆపైన రెండు చేతులూ పైకివచ్చి, ఏదైన గడ్డి పరక దొరుకుతుందేమోనని వెదకి మళ్ళీ మునిగిపోయాయి.

రాధ చెరువుచుట్టూ చూసింది. చెరువుకి అటువైపు పొలాలు. రెంటికీ మధ్య రోడ్డు. చిన్న బ్రిడ్జి అంతా నిర్మానుష్యం.

ఆమెదృష్టి చెరువులో, బ్రిడ్జిదగ్గర వున్న వెదురుబొంగులమీద పడింది. ఉరుకులూ పరుగుల్తో అక్కడకు చేరుకొంది. చెరువులో తేలుతున్నాయి వెదురు బొంగులు-బ్రిడ్జివైపు నిలబెట్టబడి. ఆమె బురదలో దాదాపు జారిపడబోయి నిలదొక్కుకుంది. ఒక వెదురుని పట్టుకొని లాగబోయింది. ఒకదానికి ఒకటి కట్టివున్నాయేమో అవి రాలేదు. ఆమె నిస్సహాయంగా మళ్ళీ చూసింది. చెరువులో అలికిడి లేదు. ఆమెకు భయం వేసింది. టెన్షన్‌తో కళ్ళనీళ్ళు తిరిగేయి. మళ్ళీ తను నిలబడిన పూర్వపు స్థానానికి పరుగెత్తింది.


జాగ్రత్తగా చూస్తే, ఒక్కో గాలిబుడగా బుళుక్‌బుళుక్‌మని శబ్దం చేస్తూ రావటం కనిపించింది. లోపలజీవి ఇంకా బాల్చి తన్నెయలేదన్నమాట. చీరవిప్పి, వీరవనితలా అతగాణ్ణి పైకి లాగుదామా అనుకొంది. కానీ తన కున్నది ఒకే చీరె అనీ, దానికి రెండు సంవత్సరాల వయసనీ, ఒకవేళ తను అందించినా, అది చిరిగి, సగం తన చేతిలోనూ సగం నీటిలోనూ మిగిలిపోతుందనీ ఆమె గుర్తించింది.


ఆ చెరువు ఏప్రాంతంలోనూ నాలుగు అడుగులకన్నా ఎక్కువ లోతుండదని ఆమెకి గన్‌షాట్‌గా తెలుసు. అయినా ఈ పడినవాడు మూడు చెరువుల నీళ్ళు తాగుతున్నాడంటే, వీడు రెండు గన్ షాట్స్‌గా పొట్టివాడూ, మూడున్నర అడుగుల ఎత్తువాడూ అయివుంటాడు. "అటువంటివాడికోసం చీరె విప్పటం అనవసరం" అంటుంది విజయేగానీ తనస్థానంలో వుంటే.

విజయ తన పరిస్థితిలో వుంటే ఏంచేస్తుందీ అన్న ఆలోచనకి టైమ్ లేదు. చెరువులో, అడుగున, ఆ పడినవాడు కాళ్ళూచేతులూ కొట్టుకొంటున్నాడు.

ఆమె మరి ఆలోచించకుండా నీళ్ళలో దూకింది. అరనిముషంలో కోటు చేతికి దొరికింది. దాన్ని పట్టుకొని లాగుతే, దానితోపాటూ శరీరమూ బైటకొచ్చింది. ఆమె అభిప్రాయం కరెక్టే. ఆ చెరువు నాల్గు అడుగులకన్నా ఎక్కువ లోతుండదు.

అతను వామనుడే.





వవక్లో హీరో కాదు. అరవై ఏళ్ళవాడు.

అతి కష్టంమీద అత[illegible]ని షైటకి లాగి పడుకోబెట్టింది. కనుచూపు మేరలో జనసంచారం లేదు. అతణ్ణి [illegible]ల్లకిలా పడుకోబెట్టి కడుపు నొక్కాలా, బోర్లా పడుకోబెట్టి వీపు నొక్కాలా అన్న విషయం, ఆరోక్లాసులోనో, ఏడోక్లాసులోనో చదువుకొన్నది గు[illegible] రాక నుదురు కొట్టుకొంది.

కానీ, ఆమెకు ప[illegible] శ్రమ ఇవ్వకుండానే ఆ ముసలివాడు కళ్ళు విప్పేడు.

"ఎవర్నువ్వు? రంభ[illegible] ఊర్వశివా??"

"నా పేరు రాధ తాతగారూ"

"అయితే ఇది ద్వాపరయుగం అన్నమాట" అంటూ [illegible] లేచేడు. "స్వర్గానికి రాకుండా కృష్ణసామ్రాజ్యానికి వచ్చేనేమిటి" [illegible].

అప్పు డర్థమయింది రాధకి జోకు. నవ్వుమంటింది. [illegible] ఒంటరి ఆడపిల్లల్ని చూస్తే ముసలివాడికి కూడా జోకు వెయ్యా[illegible]ది. కృష్ణసామ్రాజ్యమట—కృష్ణసామ్రాజ్యం.

"వసుదేవుడుగారూ-మీ ఆరోగ్యం బానే వుందికదా" అంది [illegible].

"నీకాళ్ళు పట్టుకొంటానమ్మా. నా ప్రాణాలు రక్షించేవు" అ[illegible]డు అంతే నమ్రతగా అతడు.

రాధ బుగ్గలు ఉక్రోషంతో ఎర్రబడ్డాయి. అయినా అ[illegible]డి స్పాంటేనియిటీని అభినందించింది మనసులోనే.

ఈలోపులో ఆ వృద్ధుడు కోటు విప్పి నీళ్ళు పిండసాగేడు. [illegible]లార్ జంగ్ తాతగారి కోటులా వుంది.

రాధకూడా తన చీరె బాగా తడిసిపోయిందని గుర్తొచ్చింది. [illegible]క్క డక్కడా వాచుకూడా అంటుకొంది. ఆ మరుసటిరోజు ఇంటర్వ్యూ [illegible] జ్ఞాపకం వచ్చి విచారమేసింది. ఉట్టినీళ్ళతో ఉతికితే ఈ [illegible] పోతుందో పోదో తెలీదుకానీ బట్టలసబ్బు మాత్రం ఇంట్లో లేదని [illegible]ంగా తెలుసు.

"ఏమిటమ్మాయ్ ఆలోచిస్తున్నావ్?"

ఆమె పేలవంగా నవ్వి "ఏంలేదు తాతగారూ" అంది. "[illegible]రే" అన్నాడతడు. "ఏముందీ-ఇంకో అరగంట వుంటే ఆరిపోతుంది. [illegible] ఇల్లు కూడా దూరం లేదులెండి. అదిగో, ఆ కనబడేదే-దూరంగా"

"ఈలోపులో జలుబుచేస్తుంది" అని ఏదో అనబోయి, [illegible] ఏం ఆలోచించుకొన్నాడో ఏమో, "సరే అయితే" అంటూ లేచేడు. "[illegible] రక్షించినందుకు నీకేం సాయం చెయ్యగలనో చెప్పు-అమ్మాయ్" [illegible].

రాధ కో క్షణం అర్థం కాలేదు.

అయోమయంగా అతడివైపు చూసింది. తైలసంస్కారంలేని [illegible], అస్తవ్యస్తంగా పెరిగిన మీసాలూ, పాతకోటు క్రిందనుంచి [illegible] చిరిగిన కాలరూ, అతుకుల పంట్లామూ... పిట్టలదొరలా వున్నాడు [illegible] సాయం చేస్తానంటున్నాడు జోగీజోగీ రాసుకుంటే బూడిద రాలట[illegible] ఇదే. ఆమెకి నవ్వొచ్చింది. [illegible] కనబడనివ్వకుండా, "[illegible] ఏం సాయం చెయ్యగ[illegible]" అంది.

కవితకి కార్టూన్:




దుర్భర మంబు శోకమ్మున బతలు కంటె
శాంతి దాయన కానల స్థలమె మేలు.

—దువ్వూరి రామిరెడ్డి.

---

"సింహం చిట్టెలుకా కథ జ్ఞాపకం లేదా రాధమ్మా?"

"ఇంకా నయం. రాజకుమార్తె ఏడుగురు మరుగుజ్జులూ కథ జ్ఞాపకం తెచ్చుకోమన్లేదు" అని వెంటనే బాధపడింది అలా ఎందుకన్నానా అని. అయితే అతను దాన్ని నవ్వుతూనే స్వీకరించేడు. తన ఆకారంవైపు ఒకసారి చూసుకొని, తలెత్తి ఆమెవైపు చూసి, "నువ్వేలా అనుకున్నా పర్లేదు. చెప్పు నీకేం సాయం చెయ్యగలను" అని అడిగేడు.

ఏం చేస్తారు మీరు-ఐ మీన్-అంటే మీరెవరు?"

"టి. యస్. అనే సంస్థ తెలుసా? దాని ప్రెసిడెంట్‌ని నేను."

"టి. యస్సా? అంటే....'

"ట్రబుల్ షట్టర్స్."

ఆమెకి అర్థం కాలేదు. "పిల్లి అంటే మార్జాలం అన్నట్టుంది" అంది.

"ట్రబుల్ షట్టర్స్ అంటే కష్టాల్ని పరిష్కరించేవాళ్ళు అన్నమాట. దీన్నే తెలుగులో చెప్పాలంటే అ. ఆ. ఇ. ఈ సంఘం" అన్నాడు. "అ ఆ ఇ ఈ అంటే అనాథల్ని ఆపదల్నుంచి ఇవతలకి ఈడ్చే సంఘం. మీ ఇంట్లో పనిమనిషి ట్రబులిచ్చినా, వంటవాడు స్ట్రైకు చేసినా, మీ ఇంటిముందు వీధి దీపం ఆర్నెల్లనుంచి వెలక్కపోయినా, మీ ఆఫీసరు రాత్రి పదింటి వరకూ పని పని అని తోముతున్నా, మీకు న్యాయంగా కావల్సిన ప్రమోషను అనివార్య కారణాలవల్ల రాకపోయినా, మీకు ఎమ్మెల్యే పదవి రావాలన్నా, ఖారు రాయబారిగా అమెరికాలో మీరు సెటిల్ అవ్వాలన్నా, మీకు పెళ్ళి అవ్వాల్సి వుండీ. రుక్మిణీ కళ్యాణం పుస్తకం దొరక్కపోయినా, మీ చంటి వాడికి ధర్మాసుపత్రిలో మందు సరిగ్గా ఇవ్వకపోయినా ఏ సమస్య అయినా సరే—అది సాంఘికం గానీ, రాజకీయం గానీ, ఆర్థికం గానీ—ఏదైనా సరే మీ సమస్యలకోసం సంప్రదించండి—ట్రబుల్ షట్టర్స్! అతి తక్కువ ఖర్చుతో మీ సమస్య అతి త్వరగా పరిష్కరింపబడాలంటే—ట్రబుల్ షట్టర్స్ టింగ్ టింగ్" అని అడ్వర్టయిజ్‌మెంట్‌లా గడగడా చెబుతున్న వాడల్లా చప్పున ఆగి, "సారి అమ్మాయ్. నీకైతే ఫీజు అక్కర్లేదు. టి. యస్ ప్రాణాలు రక్షించిన దృష్ట్యా నీకు ఫ్రీ సర్వీసు హామీ ఇస్తున్నాం" అన్నాడు.

ఆమె వచ్చే నవ్వు ఆపుకొని, "మీ ఆఫీసు నేనెక్కడా చూడలేదే" అన్నది

"అ ఆ ఇ ఈ సంఘానికి ఆఫీసుండదమ్మాయ్. కష్టాలు ఎక్కడుంటే అది అక్కడుంటుంది. అ ఆ ఇ ఈ అంటే అతడు ఆమె ఇతడు ఈమె."

ఆమెకిదంతా ఏదో ఫాంటసీ కథలా వుంది. అయినా దాని గురించి పట్టించుకోకుండా, "వెళ్లొస్తాను తాతగారూ" అంది

"అదేమిటమ్మాయ్—సాయం కోరకుండానే వెళ్ళిపోతున్నావ్."

ఆమెకి అంతకుముందు వాళ్ళిద్దరి మధ్యా జరిగిన సంభాషణలోని పురాణగాథా ప్రసక్తి జ్ఞాపకం వచ్చింది. నవ్వు దాచుకొని "మీరేమన్నా ఆర్చేవారా తీర్చేవారా స్వామీ" అని అడిగింది అమాయకత్వం నటిస్తూ.

"ఆర్చలేనేమో గానీ తీరుస్తానమ్మాయ్ అలా తీర్చటంకోసం కావాలంటే మనుష్యుల్ని ఆర్చుతానుకూడా."

మొదటి 'ఆర్చటానికి' అర్థం అరవటం అనీ, రెండో 'ఆర్చటానికి' అర్థం ఆడించటం అనీ ఆమెకి తెలీదు. బి.యేలో సోషియాలజీ ఆమెది మెయిన్.

"బి.యే సెకెండ్ క్లాసులో పాసయ్యేను. ఏదైనా ఉద్యోగం ఇప్పించు పరమేశ్వరా" అంది. ఇలాటి కథల్లో పార్వతీ పరమేశ్వరులు ఆకాశమార్గాన తిరుగుతూ భక్తుల కష్టాలు చూసి, మనుష్యరూపంలో వచ్చి "నీ కష్టం ఏమిటి" అని అడుగుతారని ఆమె ఎప్పుడో చందమామలో చదివింది. అదే నిజమైతే తను "పరమేశ్వరా" అనగానే మారువేషంలో వున్న ఈ ఈశ్వరుడు ఉలిక్కిపడతాడని అనుకొంది. అయితే టి. యస్. ప్రెసిడెంట్ నని చెప్పుకొంటున్న ఈ వృద్ధుడు ఉలిక్కిపడలేదు సరికదా, పైగా నవ్వి "ఏ ఆఫీసులో కావాలమ్మాయ్ నీకు ఉద్యోగం" అని అడిగేడు దేశంలో ఆఫీసులన్నీ తనవే అయినట్టు.

"ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఆఫీసులో కావాలి స్వామీ" అంది నమ్రతగా—మొహంలో భక్తి అల్లరిచేస్తూ వుండగా, పళ్ళ బిగువున నవ్వు అదిమిపెట్టి.

"సర్లే దానికేముందమ్మా—తథాస్తు."

ఈసారి ఆమె నవ్వు ఆపుకోలేక పోయింది పైట నోటికి అడ్డం పెట్టుకుందామనుకొంది కాని అది బాగా తడిసిపోయింది. పైగా అక్కడక్కడ నాచు అంటివుంది కూడానూ.

"రేపే ఇంటర్వ్యూ తాతగారూ. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఆఫీసులో. ఐమీన్—అదే—రేడియో స్టేషన్‌లో."

"ఇక దానిగురించి నువ్వాలోచించకమ్మాయ్."

"మరి నేను వెళ్ళిరానా తాతగారూ" తడిసిన చీరవైపు చూసుకొంటూ అన్నది. చీరకి అక్కడక్కడా అంటిన నాచువైపు చూస్తూ అతడన్నాడు "అనవసరంగా నీళ్ళలో దూకేవు. అన్నీ వెదురుబొంగులున్నాయి. ఒకటి అందిస్తే సరిపోను కదా."

నీళ్ళలోంచి పైకొచ్చిన బొంగులవైపు చూస్తూ "అబ్బే - అవి ఇనుము పైపుల్లా వున్నాయి. ఎంత లాగినా రాలేదు" అంది.

అతడు ఉలిక్కిపడ్డాడు. అప్పటివరకూ ఆ వృద్ధుడి మొహంలో వున్న ఆందోళన, మేఘం విచ్చుకున్నట్టూ తొలిగిపోయింది. చప్పున ఆ వెదుర్లవేపు దృష్టి సారించేడు. తన భావాల్ని తనలోనే దాచుకొని, "మంచిదమ్మా వెళ్ళిరా" అన్నాడు.

ఆమె వెనుదిరిగింది.

ఆమె నడుస్తూంటే వెనుకనుంచి అతడు అరిచేడు. "రాధమ్మా— జ్ఞాపకం వుంచుకో. ఎప్పుడు ఎలాటి కష్టాల్లో పడినా అ ఆ ఇ ఈ."

[illegible]
కుండా వస్తాను. పడకూడదనే ఆశిద్దాం" అంది ఆటదులుగా.

ఆమె కొద్దిదూరం సాగిన తర్వాత, అతడు ఓ చిన్నరాయి తీసుకొని వెదుర్ల కేసి విసిరేడు.

'టంగ్' మని చప్పుడయింది

—ఏదో లోహానికి తగిలినట్టు!

అతడు ఉలిక్కిపడ్డాడు.

మరి ఆలోచించకుండా నీళ్ళలో దూకేడు.

అప్పటికి రెండువందల గజాలపైగా నడిచివుంటుంది రాధ. వెనుక దబ్‌మన్న చప్పుడు వినిపించింది. చప్పున ఆగి, వెనక్కి తిరిగి చూసింది. వృద్ధుడు కనిపించలేదు. అతడు మళ్ళీ పడ్డాడా అని అనుమానం వచ్చింది.

అతడి మొదటి విషయమై ఆమెకి మొదట్నుంచీ అనుమానంగానే వుంది తనని ఏడిపించటానికి ఓ బండరాయిని వేసి పక్కన దాక్కొన్నా దాక్కొని వుండవచ్చు.

ఆమె దండించుకొని ఇంటివైపు నడక సాగించింది. ఆ చప్పుడు వృద్ధుడు చేసిందేనని ఆమెకి తెలుసు. ఆమెకి తెలియనిదల్లా అతడు గజయీతగాడనీ, నీళ్ళల్లో మునిగి నాలుగైదు నిముషాలదాకా వూపిరి బిగపట్ట గలడనీ.

దాదాపు అయిదు నిముషాల్దాకా ఆ చెరువు, పైన మామూలుగానే వుంది. అడుగున మాత్రం వృద్ధుడు చేపలా కదుల్తూ తిరగసాగేడు.

నీటిలో అడుగున వెదురు బొంగులు దూరంగా, అస్పష్టంగా కనిపిస్తున్నాయి. మూడు బారల్లో వాటిని చేరుకున్నాడు. అడుగున బురదలో పాతిపెట్టబడి వున్నాయి. చేత్తో వాటిని తడివి చూసేడు.

అతడి వళ్లు జలదరించింది.

అవి వెదుర్లు కావు.

ఆ షేప్‌లో అమర్చిన ఇనుప గొట్టాలు.

అతడు చేత్తో వాటిని చివర వరకూ తడిమేడు. అక్కడ దొరికింది చిన్నవైరు.

అతడోసారి నీటిపైకి వచ్చి గుండెల్నిండా ఊపిరి పీల్చుకొని,, మళ్ళీ మునిగేడు.

ఇనుప గొట్టం చివర్లో వున్న రెండు వైర్లు ఎక్కడికి వెళ్తున్నాయో చూసేడు. మరో ఇనుప గొట్టపు వైరు వచ్చి కలిసినయ్. చివరికి వచ్చేసరికి జల్లెడలా తయారయినాయ్. ఆ జల్లెడ చివర చిన్న ప్లాస్టిక్ పాకెట్ సీల్ చేయబడివుంది. అతడు పాకెట్ విప్పేడు. పాకెట్ కాలిక్యులేటర్ లాంటిది అందులో వుంది. నీటికి నానకుండా ప్లాస్టిక్ కవర్లో చుట్టబడి. అన్ని వైర్లూ అక్కడ షోల్డరింగ్ చేయబడి వున్నాయి.


అతడు జేబులోంచి కటింగ్ ప్లేయర్ తీసి వైర్లు కట్ చేయబోయి ఏదో అనుమానం వచ్చి ఆగేడు. ఇనుప గొట్టాల యింకో చివర ఏ ముందో అని వచ్చి చూసేడు.

నీటిలో వుండబట్టి సరిపోయిందిగానీ, లేక పోతే అతని నుదుటి మీద చెమట పట్టి వుండేదే.

ఇనుప గొట్టంలో మినీ బాంబు అమర్చబడి వున్నాయి. అతడి కటింగ్ ప్లేయర్, వైరుని కత్తిరించిన మరుక్షణం అతడి వొళ్ళు ఖండ ఖండాలుగా ఆ చెరువులో తేలూవుండేదే.

తన అదృష్టాన్నీ, సమయస్ఫూర్తినీ అభినందించుకుంటూ అతడు ప్లేయర్ లోపల పెట్టుకొని నీటిపైకి వచ్చేడు. ఒడ్డుకు వచ్చి, బట్టలు పిండుకుంటూ ఆలోచన్లో పడ్డాడు.

నీటిలోంచి సగం లేచిన వెదురు బొంగులు పైకి అమాయకంగా కనిపిస్తున్నాయి. చూపరులకు వెదురు బొంగుల్లాగే వున్నాయి. అవి ఎంత మారణాయుధాలో తల్చుకొంటే అంతటి అనుభవజ్ఞుడికి కూడా వళ్లు జలదరించింది. క్షణం పాటూ ఏం చెయ్యాలో తోచలేదు.




కాలు జారడం నేరం కాదు
కారణం తెలుసుకోకపోవడం ఘోరం!

— శ్రీశ్రీ

---

ఆ రోడ్డు మీద నుంచే మరునాటి రోజు ప్రధాన మంత్రి "ఫార్మ్" ప్రారంభోత్సవానికి వెళ్తున్నారని అతడికి తెలుసు. ఆయన మీద హత్యా" ప్రయత్నం జరగబోతుందని కూడా తెలుసు - ఓ. టి. యన్. ఇన్‌ఫార్మర్ ద్వారా. అప్పట్నుంచీ దాని గురించి వెతుకుతూనే వున్నాడు అతడు — ఏ పద్ధతిలో జరుగుతుందా అని - ఇంత పకడ్బందీగా జరుగురుందని అతడు వూహించలేదు.

"పరశురాముడూ-నువ్వు చాలా తెలివైనవాడివిరా" అనుకున్నాడు మనసులో.

## 2

"నేను యీ దేశపు సగటు తెలివైనవాణ్ణని నా వుద్దేశం. సగటు తెలివైన వాడూ అంటే జరుగుతున్న విషయాల్ని చూస్తూ, గ్రహించ గలిగే వాడూ అన్నమాట" అన్నాడు పరశురాముడు. అతని ముందు, ఆ గదిలో ఇరవై మంది యువకులు కూర్చొని వున్నారు. నాకు యీ దేశంలో జరుగుతున్నదంతా చూస్తూంటే వళ్ళు మండిపోతుంది. మీకు తెలుసా? సామాన్యుడు ప్రభుత్వానికి కట్టే పన్నులో అరవై శాతం కేవలం ప్రభుత్వ యంత్రాంగపు ఖర్చు - అంటే కేవలం మంత్రులు, గవర్నర్లు, బ్యూరోక్రాట్లు — వీళ్ళ ఖర్చుకే సరిపోతుంది. సగటు భారతీయుడి ఆదాయం నెలకి రూ. 44. దాదాపు ముప్ఫై కోట్ల మంది ప్రజలు ప్రతిపూటా తిండి లేక బాధ పడ్తున్నారు. ఇదంతా చీకటి వైపు. అవతలి వైపుకి చూస్తే ...." పరుశురాముడు బల్లమీదున్న గ్లాసుతో నీళ్ళు తాగి చెప్పటం ప్రారంభించేడు. అప్పుడు నాలుగున్నరయింది. మాడిజం అన్ రిజిస్టర్డు ఆఫీసది.

"ఒక్కొక్కడూ ఒక్కొక్క రోమన్ రాజులాగా మన దేశపు ఆరు వందల మంది మంత్రులు రాజభోగాల్ని అనుభవిస్తున్నారు. మొన్నమొన్ననే మన టూరిజం మంత్రి గారు ఫ్రాంక్ ఫర్టు నుంచి లండన్ మీదుగా పారిస్ ద్వారా జనీవా చేరుకున్నారు. అంత కన్నా హాస్యాస్పదమూ, అవమాన

సేమెమో అయిన విషయం ఏమిటంటే, టూరిజం డెరెక్టర్ గోవాలో ఒక క్షవరవేళాన్ని వాయిదా వేయటంకోసం తన శాయశక్తులా ప్రయత్నించేడు. మాదా కారణం అది తన "స్ప్రెయిన్" ప్రయాణానికి అడ్డురావటమే! ఆ కినియత్నంలో ఆయన దాదాపు పాతిక వేలు ఖర్చు పెట్టాడు. (అదీ ప్రభుత్వపు అకౌంటులో)".

"మీలో ఎంతమందికి తెలుసు? ఒక కాబినెట్ మినిస్టర్ సంవత్సరపు ఆదాయం నాలుగు లక్షలనలభై ఎనిమిదివేలని? ఒక సగటు భారతీయుడికన్నా అతడు 848 రెట్లు ఎక్కువ సంపాదిస్తాడని?" పరశురాముడు ఒక ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ చూపించాడు.

నాలుగు లక్షలమంది ఓటర్లు మాకు ఎమ్మెల్యేగా నువ్వు వద్దు" అని ఎలక్షన్లలో ఓడిస్తే, అతగాడిని ఓదార్చడానికి ప్రభుత్వపు రూలింగ్ పార్టీ అతడికిచ్చే పదవిపేరు 'గవర్నర్'. లక్షమందిచే తిరస్కరింపబడ్డవాడు అయిదుకోట్లమందికి అధికారి అవుతాడు. ఒక సంవత్సరపు మహారాష్ట్ర గవర్నరు ఖర్చు తోట, కరెంటు, నీరు, టాక్సులు కలిపి ఆరు లక్షలా యాభై వేలు. మన ప్రెసిడెంటు వుంటున్న ఇల్లు ముప్పైనాలుగు కోట్ల రూపాయల విలువుగలది. డెభ్భైనాలుగు లాబీలూ, మైలున్నర పొడవున్న వరండాలూ, పద్దెనిమిది చోట్ల మేడమెట్లు, ఇరవైఏడు పౌంటెన్లు మూడువందలా నలభై గదులూ వున్న రాజభవనం—ఫుట్‌పాత్‌లమీద నిద్రపోయేవాళ్ళు పదిశాతం వున్న మన భారతదేశపు ప్రజల ఫస్ట్‌సిటిజన్‌ది" అతడి గొంతు నాలుగు గోడలమధ్యా ప్రతిధ్వనించింది.

"ఒక ఎకరంలో వరిపండించడంకన్నా పొగాకు పండిస్తే లాభదాయకం. ప్రజలు తిండిలేక చచ్చిపోతున్నాసరే——" అతడి మొహం మీద విషాదకరమైననవ్వు వెలిసింది. "...సమసమాజధ్యేయంతో పని చెయ్యవలసిన మన ప్రభుత్వం, రెండులక్షలు అని ఆశపెట్టి రాత్రనకా పగలనకా రిక్షాలాగేవాడిదగ్గర రూపాయితో లాటరీ టిక్కెట్టు కొనిపిస్తుంది. రేసులు దగ్గర నిండే కార్లకన్నా రేసుకోర్సు సైకిల్‌స్టాండ్‌లో వున్న సైకిళ్ళను చూస్తే ఎన్నిమధ్యతరగతి కుటుంబాలు నాశనమవుతున్నాయో తెలుస్తుంది. నిరుద్యోగం పేరుతో ప్రొహిబిషన్ పెట్టడంలేదీ ప్రభుత్వం. ఫ్రెండ్స్... ఇటువంటి వ్యవస్థని కూలదొయ్యడం కోసం రకరకాల సిద్ధాంతాల ద్వారా రకరకాలమంది ప్రయత్నంచేసేరు. 'టోటల్ రివల్యూషన్' అన్నారు కొంతమంది. "కమ్యూనిజం" అన్నారు కొంతమంది. "నక్సలిజం" అన్నారు కొంతమంది. నేను నాపద్ధతిలో వ్యవస్థని మార్చటానికి ప్రయత్నిస్తాను. నా ఇజంపేరు "మాడిజం". తెలుగులో చెప్పాలంటే "పిచ్చితనం". పరశురాముడు నవ్వేడు. "ఈదేశపు మేధావులంతా జరుగుతున్నది చూస్తూ నిస్సహాయంగా వుండిపోయారంటే వాళ్ళంతా నిజంగా పిచ్చివాళ్ళు. ఈపిచ్చివాళ్ళంతా కలిసి వ్యవస్థని మార్చటానికి చేసే ప్రయత్నమే "మాడిజం" వానికి ప్రయత్నమే ఈ ప్రధాన మంత్రిని ఆటపట్టించటం".

"దానివల్ల లాభం ఏమిటి?" ఎవరో అడిగేరు.

"ఏ ఇజమూ మనవ్యవస్థని మార్చలేకపోయింది. అంత మూర్ఖులు మన ప్రజలు! మనం వాళ్ళ ప్రతినిధుల మవ్వాలంటే మరింత మూర్ఖులుగా రూపించుకోవాలి. ఇలాటి పన్లు చేసేకొద్దీ మనబలం విస్తరిస్తుంది. వచ్చే ఎలక్షన్లలో మనకే ఓట్లువేస్తారు. నేను మిమ్మల్ని కోరేదల్లా నా పార్టీలో చేరమని మీరంతా చదువుకున్న వాళ్లు, డబ్బులేనివాళ్ళు, తెలివితేటలనే ఆస్థిమాత్రమేవున్నవాళ్ళు, నాతో చేయిగలపండి——"

"రేపటి మీ కార్యక్రమం ఏమిటి?"

పరశురాముడు నల్లటి బోర్డుమీద సుద్దముక్కతో రెండు గీతలు గీసేడు "ఇదిరోడ్డు" అన్నాడు. "ప్రధానమంత్రి చెరువు పక్కనుంచి, ఫార్మ్ ప్రారంభోత్సవానికి వెళ్ళేది ఈదారినే. ఇదిగో ఇక్కడ చిన్న బ్రిడ్జి. చెరువునీరు దారికి ఆటువైపుగా వెళ్ళటానికి కాలువ ఈ బ్రిడ్జికి రెంటు క్రర స్థంభాలు సపోర్టు. సరీగ్గా ప్రధానమంత్రి కారు ఈ బ్రిడ్జిమీదకొచ్చేసరికి ఈ స్థంభాలు పేల్చివేయబడ్తాయి."

ఆ గదిలో క్షణం నిశ్శబ్దం ఆవరించింది. ముందు వరుసలో కూర్చున్న యువకుడు తల అడ్డంగా వూపుతూ "అది అంత సులభం కాదు" అన్నాడు.

"సెక్యూరిటీ అధికారులు చేతులు ముడుచుకుని కూర్చోరు. ప్రధాన మంత్రి వెళ్ళే దారి ఎలక్ట్రానిక్ పరికరాలతో పరీక్ష చేయబడుతుంది. దూరంగా తుపాకీ పట్టుకుని నిలబడి కాల్చెయ్యటానికి ఇది ఇంగ్లీషు సినిమా కాదు. అందులోనూ అదంతా చెరువు. దారికిరువైపులా మనుష్యులుంటారు. పోలీసులుంటారు. రెండు స్తంభాలూ ఒకేసారి కూలాలంటే ఫిరంగులు కావాలి. అవి పేలే సమయానికి కారు సరీగ్గా బ్రిడ్జి మీద ఉండాలి. అన్నిటికన్న ముఖ్యంగా, ఆ ఫిరంగులు పేల్చేవాడు ప్రాణాల మీద ఆశ వదులుకొని ఆ పనికి సిద్ధపడాలి. నా ఉద్దేశంలో ఇదంతా నిజంగా పిచ్చితనమే- అదే- ఐ మీన్ మాడిజం".

పరశురాముడు ఆ యువకుడి వైపు చూసి నవ్వేడు. "మీరేం చదువుకున్నారు?"

"ఎమ్. టెక్. ఎలక్ట్రానిక్స్".

అంగీలోంచి చుట్టతీసి వెలిగిస్తూ "నేనంత చదువుకోలేదు" అన్నాడు పరశురాముడు... కానీ ఒక బ్రిడ్జి కూల్చేయటానికి — ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ ఇంతగా అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో అంత కష్టపడనక్కర్లేదను కొంటాను".

అతడు బ్లాక్ బోర్డు వైపు తిరిగాడు.

"ఈ చెరువులో వెదురు బొంగుల్లా కనపడే నాలుగు ఇనపగొట్టాలు పాతేను" అతడు చెప్పటం ప్రారంభించాడు.

"ఆ ఇనుప గొట్టాల్లో తుపాకి మందు కూరబడి వుంది, గొట్టాల చివర ట్రిగ్గర్ వుంది. దాన్ని కదల్చగానే స్థంభాలు పేలి పోతాయి."

నవ్వుతూ ఎవరో "మీరుగానీ జల స్తంభన విద్య ద్వారా నీళ్ళలో వుండి, కారు రాగానే పేలుస్తారా?" అని వెనక నుంచి అన్నారు. గొల్లున నవ్వులు. పరశురాముడు కూడా నవ్వేడు.

నవ్వుతూ "అది పేలే సమయానికి నేను అక్కడ వుండను. నేనే కాదు ఎవరూ వుండరు మనవాళ్ళు" అన్నాడు.

"టైం బాంబు పెడ్తారా?" ఒకరడిగారు.

"ఎలా? కారు ఎప్పుడొస్తుందో తెలీదుగా" ఇంకోరన్నారు.

"మరెలా? నీటిలోని ఫిరంగుల్ని ఏది పేలుస్తుంది?"

పరశురాముడు మళ్ళీ నవ్వేడు. "ఏ కారు బ్రిడ్జి మీదకు రాగానే స్థంభాలు కూలిపోవాలో, ఆ కారే చెరువులోని ఫిరంగుల్ని పేలుస్తుంది."

"ఎలా?" నాల్గైదు కంఠాలు ప్రశ్నించాయి.

"ఆ కారు వెనుక చక్రం దగ్గిర గుర్రపు నాడా అయస్కాంతం పెడ్తాను కాబట్టి".

"అయితే?"

అతడు చెప్పటం ప్రారంభించేడు.

"రోడ్డు మీద చెక్క బ్రిడ్జిలనీ ఎప్పుడైనా గమనించేరా? బ్రిడ్జి ప్రారంభం అవబోయే ముందు దారికి అడ్డంగా ఇనుప పూచ వుంటుంది. ప్రస్తుతం ఈ బ్రిడ్జికి కూడా అలానే వుంది. ఏ వాహనమైనా ఈ పూచని తొక్కుకుంటూనే వెళ్ళాలి" అతడు ఆగేడు.

"రోడ్డు చివరకంటా వచ్చిన ఆ పూచకి, చివర్న ఒక రాగి వైరు చుట్టేను" అన్నాడు. "ఆ రాగి వైరుని నీళ్ళలోకి దింపేను. ఆ రాగి తీగెలకి, ఒక ఆపరేషన్ ఆంప్లిఫయిర్; ఒక స్టెప్పర్ మోటార్ తగిలించబడివున్నాయి...."

"...కారు ఇనుప పూచ మీద నుంచి దాటగానే కారుకి అతికించబడివున్న అయస్కాంతం వల్ల క్షణంలో వెయ్యోవ వంతు (మిల్లీ సెకండ్) పాటూ రాగి తీగల్లో కరెంట్ ప్రవహిస్తుంది. ఆ మాత్రం కరెంటు చాలు మనకి. అది ఆపరేషన్ ఆంప్లిఫయర్ ద్వారా అయిదు వోల్టులకి పెంచబడి స్టెప్పర్ మోటార్‌ని ఒక స్టెప్పర్ ముందుకు తోస్తుంది. లివర్ ముందుకు వెళ్ళగానే ఫిరంగి పేల్తుంది...."

"....చెక్క ( )డ్జీ కాబట్టి కారు గంటకి ముఫై మైళ్ళ వేగంలో వె ళ్తుంది. వైర్లలో కరెంటు ప్రవహించి, ఫిరంగిని పేల్చడానికి నూట యాభై మిల్లీ సెకన్లు పడ్తుంది. గంటకి ముఫై మైళ్ళ వేగంతో వెళ్ళే కారు నూట యాభై మిల్లీ సెకన్ల కాలంలో దాదాపు అరవై అడుగుల దూరం వె ళ్తుంది. అంటే బ్రి స్తంభాలు కూలే సమయానికి అది సరిగ్గా మధ్యలో వుంటుందన్న మాట-.."

అతడు వూపి పీల్చుకోవడానికి ఆగేడు. ఆ గదిలో సూది పడితే వినిపించేటంత నిశ బ్దం వ్యాపించి వుంది. అందరూ అచేతను లై వింటున్నారు. చెవుల్ని నమ్మలేక పోతున్నారు. అందరిలోకీ ముందు తేరు కున్న ఒక యువకుడు అడిగేడు.

"స్తంభాల్ని ే ల్చే య్యడం ఎందుకు ? ఏకంగా కారునే పేలె య్యొచ్చుగా."

పరశురాముడు తాపీగా "ప్రధాన మంత్రిని చంపడం నా వుద్దేశ్యం కాదు. స్తంభాలు కూ గానే బ్రిడ్జి నీళ్ళలోకి దిగిపోతుంది. కారు నీళ్ళలో మునిగిపోతుంది. అం మలోంచి ప్రధానిని బైటికి తీయటానికి అందరూ చావా హైరానా పడి తారు. తడిసిన బట్టలతో, నానిన జుట్టుతో ప్రధాని నీళ్ళలోంచి భైటికి వస్తూంటే ఎన్నో వందల కెమెరాలు క్లిక్‌మంటాయి. మొగవాళ్ళు కర్చీఫులూ ఆడవాళ్ళు పైటలూ చాటు చేసుకుని నవ్వుకొంటారు. అదీ మనకి కావల్సింది —"

ఒక యువకుడు ఆవేశంగా పైకి లేచాడు. "కేవలం అక్కడున వాళ్ళని నవ్వించడం కోసం ఇంత ప్రయత్నమా- నేనొప్పుకోను. ఇది నిజంగా మాడిజమే."

పరశురాముడు తాపీగా అన్నాడు- "పూర్వం మన మంత్రివరేణు డొకాయన గాంధీ గారి సమాధిని గంగాజలంతో శుద్ధి చేస్తానన్నాడట. నేను చేస్తున్న పని మంత్రి గారు చేసిన దానికంటె హాస్యాస్పదం కాదు.

## 3

అదే రోజు - నలుగున్నరయింది.

ఆల్ ఇండియా రేడియో స్టేషన్‌లో అన్ని గడియారాలూ సెకన్లతో సహా నాలుగున్నర చూపిస్తున్నాయి. డైరెక్టర్ పార్థసారథి తన కాబిన్‌లో కూర్చుని ఉత్తరాలు చదువుతున్నాడు. మూడోది చిన్న టెలెక్స్. దాన్లో నాల్గే లైన్లున్నాయి. చదువుతూనే అతడు నిటారుగా అయ్యేడు అందులో ఇలా వుంది :

"డిసెంబర్ ఇరవై మూడు : ఆంధ్ర రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రధాన మంత్రిపై ఈ రోజు హత్యా ప్రయత్నం జరిగి ది. మిగతా వివరాలు అందిన వెంటనే..."

ఇంగ్లీషులో టెలెక్స్ టైపు చేసిన విషయం అది.

సారథికి ఒక క్షణం ఏమీ అర్థం కాలేదు. మెదడు స్తంభించినట్ట యింది. ఆ మరుసటి రోజు ప్రధాన మంత్రి ఆంధ్ర రాష్ట్రానికి వసున్నా రని తెలుసు. రేపే రాష్ట్రంలో ఆ రో రేడియో స్టేషన్ ప్రారంభోత్సవం.

.... సారథికి ఏం చెయ్యాలో తోచలేదు. హత్యా ప్రయత్నం విఫల మయినట్టా ? అడేకాని క్షణంలో ప్రసారమవుతున్న ప్రోగ్రాములన్నిటినీ ఆపుచేసి, మోర్నింగ్ మ్యూజిక్ ప్రారంభించాలి. దానికి ముందు అసలు, వార్తని ధృవపర్చుకోవా . ఒక సారి రేడియోలో వార్త ప్రసారమయితే కొన్ని కోట్ల మంది దాని "రియాక్టు" అవుతారు. వెనక్కి తీసుకోలేం. రాష్ట్రంలో జీవితం స్తంభించి పోతుంది టెలిఫోన్ కాల్స్ ప్రారంభం అవుతాయి.

ఎంక్వయిరీలు ... ప్రశ్నలు ...

అసలు ప్రధాన మంత్రి ప్రోగ్రాంలో ఏదైనా మార్పు వచ్చిందా ? వస్తే తనకు తెలియకుండా ఎలా వుంటుంది ?

కవితకి : ఖాన్




దేహమే గొప్పది
అనాకారి ఆత్మ కంటే,
నిరాకార నిరంజనుడి కంటే
సినిమా తారే గొప్పది।

— వేగుంట మోహన్‌ప్రసాద్.

అతడు చేతిలోని టెలెక్స్ వైపు చూసేడు. అప్రయత్నంగా దృ దాని తారీఖు మీద పడింది ఉలిక్కిపడ్డాడు.

ఇరవై మూడు.

అంటే రేపు.

రేపటి వార్త యీ రోజు టెలెక్స్‌లో .... అనుమానంతో అతడ మరింత పరిశీలనగా చూసేడు. అప్పుడు కనబడి ది. పెన్సిల్‌తో వ్రాసింది చిన్న చిన్న అక్షరాలు.

".... రేపు చదవ వలసిన వార్త ...." అని.

అప్పుడు అర్థమయింది సారథికి తనని ఎవరో ఫూల్‌ని చెయ్యటాని ప్రయత్నించారన్న విషయం.

ఆల్ ఇండియా రేడియో స్టేషన్ మీద ప్రాక్టికల్ జోకులు వేసే వాళ్లు చాలా మంది.

తనలో తనే నవ్వుకొంటూ, కాగితం నలిపి చెత్తబుట్టలో వేసేడు సారథి. అదంత నవ్వు కొనే విషయంకాదని మరుసటి రోజు తెలిసింది.

○ ○ ○ ○

డిసెంబర్ ఇరవై మూడు.

పొద్దున్న ఆరున్నర.

"పట్టు పరిశ్రమకి చెంగల్పట్టు ప్రసిద్ధి. అత్తరుకి కోయం... —" రాధ చదువుతూంది.

"తల తుడుచుకోవే జలుబు చేస్తూంది" అంటూ బామ్మ వంటిట్లోకి వచ్చింది.

"ఈసారన్నా ఉద్యోగం రాకపోతే మన జబ్బులు వదిలి పోతుంది. అన్నట్టూ బామ్మా – ఈ రోజు అమావాస్య కదూ" అంది రాధ తులసి కోట పక్కనే చదువుతూన్న పుస్తకం పెడ్తూ –

"ఈవయసులో ఈ నమ్మకాలేమి పిసినీకు" అందిబామ్మ.

"సెంటిమెంటుని ప్రశ్నించకు బామ్మోయ్ ఎవరిసెంటిమెంటు వాళ్ళది" నవ్వేసి మళ్ళీపుస్తకం తీసుకుంది చేతిలోకి.

రెండు గంటలపాటూ మిగతా ప్రపంచాన్ని మర్చిపోయి చదువులో మునిగిపోయింది రాధ. ప్రపంచయుద్ధాలు, మహా పురుషుల జననాలు, అబ్రివేషన్లూ వగైరా వగైరా.

ఎనిమిదన్నర అవుతూవుండగా ఆమె పుస్తకం మూసి, "నాయనమ్మా నేను వెళ్తున్నాను." అని అరిచింది. పదింటికి ఇంటర్వ్యూ.

రేడియో స్టేషన్ ఊరికి అటు చివర. ఎంత తొందరగా బస్ దొరికినా గంటపడ్తుంది.

నాయనమ్మ రాధతో పాటు గుమ్మం దాకొచ్చింది.

రాధ మెట్లు దిగబోతూ ఎవరో తుమ్మిన ధ్వని విని, అరుగుమీద కూలబడింది.

బామ్మ నవ్వింది. "నువ్వా ప్రశ్నలడిగే గదిలోకి వెళ్ళేటప్పుడు ఎవరైనా తుమ్మితే అలాగే తిరిగి వచ్చేస్తావా ఏమిటే?"

"బామ్మా-ఒక విషయం చెప్పనా

"ఏమిటే?"

"నేను నీకాలంలోనూ, నువ్వు నాకాలంలోనూ పుట్టవలసిన వాళ్ళం బామ్మా"

"సర్లే-వెళ్ళు-వెళ్ళు"

రాధ నసుగుతూ "శకునం" అంది.

అయిదు నిమిషాల తర్వాత ఎదురుగా వస్తున్న నీళ్ళకావిడిని చూసి, "వెళ్లొస్తాను బామ్మా" అంది రాధ మెట్లు దిగుతూ.

రాధ నడుము మీద పొడవాటిజడ అటూ ఇటూ గెంతుతూంది. ఎందుకో బామ్మ కళ్ళుతడి అయ్యేయి. 'రత్నంలాంటిపిల్ల. ఈడబ్బు అనే సమస్యలేకపోతే ఎలా వెలిగిపోయేది! ఆడుతూ పాడుతూ —

"బామ్మా నువ్వు వినటంలేదు"

"ఏమిటమ్మా"

"నేను వెళ్తున్నాను. వెళ్తున్నప్పుడు ఏం అనాలని చెప్పాను?

బామ్మ తడబడింది. "బె....బె.. "

"బెస్ట్ ఆఫ్ లక్".

"ఆఁ అదే. నాకు నోరు తిరగదు కానీ నన్ను చంపకు"

రాధ నవ్వి పది అడుగులు వేసి, వెనుదిరిగి- చెయ్యి ఊపి, మళ్ళీ నడక సాగించింది.

రోడ్డుమీద ఫర్లాంగు నడిస్తేగాని బస్‌స్టాప్ రాదు. ఉదయపు సూర్యుడు డిసెంబర్ చలిని ఇంకా పూర్తిగా పారద్రోలేదు. అందులోనూ చెరువు మీదనుంచి వచ్చే గాలి!

రాధ చెరువువైపు చూసింది.

ఆమెకు నిన్నటి సంఘటనలోని పొట్టివాడు వస్తూ కనిపించేడు. చిరిగిన కోటూ, మాసిన పాంటూ...

"నమస్కారం తాతగారూ" అంది రాధ నవ్వి.

"ఎవరూ—" అని బుట్టల్ని సవరించి తల పైకెత్తి "నువ్వా రాధమ్మ తల్లీ- ఇంటర్వ్యూకా" అని అడిగేడు.

రాధ తలూపింది. "మీరెక్కడికి"

"చిన్న పనిమీద వెళ్తున్నాన్లే అమ్మా"

రాధకో చిలిపి అనుమానం వచ్చింది "అ ఆ ఇ ఈ సంఘం ప్రెసిడెంటు గారూ- మీది యావద్భారత దేశం అంతా ప్రతినిధులున్న పెద్ద సంఘం కదా – మరి ఎప్పుడూ ఈ ఊరి చివరే తిరుగుతున్నారేం—" అని అడుగుదామనుకుంది కానీ, బాధపడ్తారని ఊరుకుంది.

"ఏమిటవి?" బుట్టల వంక చూస్తూ అడిగింది

"ఒక బుట్టలో బంతి పూలు – ఇంకో బుట్టలో చామంతులు" అని అతడు సాగిపోయేడు- "ఎందుకు" ఆమె అడిగే లోపులో,

మరో అయిదు నిముషాలలో ఆమె బస్ స్టాపు చేరుకుంది. తొమ్మిది కావస్తూంది. శీతాకాలమైనా ఆ రోజు బాగా ఎండగా వుంది. దూరంగా ఎక్కడా బస్ వచ్చే జాడ కనబడటం లేదు. ఆమె నుదుటి మీద చిరు చెమట పట్టింది.

మరో అయిదు నిమిషాలు గడిచినయ్. అంతలో దూరంగా ఏదో వాహనం వస్తున్న చప్పుడు వినిపించి, ఆశగా అటు వైపు చూసింది.

ఓ పూలషర్టబ్బాయి

స్కూటర్‌మీద రివ్వున వచ్చి ఆగి "లిఫ్ట్ కావాలా మాడమ్" అని అడిగేడు.

రాధ అతడివైపు ఓక్షణం సూటిగా చూసింది.

—ఏమిటి వీళ్లు-ఈ మొగవాళ్లు—ఎంతమంది ఈ రోడ్డున వెళ్ళటంలేదు? ఎవర్నీ అడక్కుండా నన్నే అడగటం ఎందుకు? ఒంటరిగా అమ్మాయి కనిపిస్తే చా....

"ఇప్పట్లో బస్ రాదు మేడమ్. స్నేహపూర్వకంగా ఆహ్వానిస్తూంటే కాదనకండి—"

"స్నేహం... ఈ పదం ఎంత తేలికైపోయింది. కేవలం స్కూటర్ వెనుక లిఫ్ట్ ఇచ్చినందువల్ల స్నేహం, స్కూటర్‌మీద వెళ్తుండగా పేరు అడగటం-పరిచయం...., స్నేహం ఆ పరిచయంతో హఠాత్తుగా ప్రేమగా మారిపోతుంది కాబోలు. పైకి ఎంత అమాయకంగా వున్నాడో ఈఅబ్బాయి. అయినా ఎంత, ధైర్యం. వళ్లు మండిపోతూంది.

ఏమిటాలోచిస్తున్నారు? నేను జెంటిల్మన్‌నండీ-"

నవ్వొస్తూంది జెంటిల్మన్‌నని చెప్పుకొనే జెంటిల్మన్.

"ఏమిటి నాయనా – ఒంటరి ఆడపిల్లని ఏడిపిస్తున్నావ్" అన్న కంఠం పక్క నుంచి వినబడటంతో తలతిప్పి-చూసింది.

టి. యస్. వృద్ధుడు.

ఆమె నవ్వి, "ఇప్పుడు చెప్పు" అన్నట్టుగా అబ్బాయికేసి చూసింది. అతను తొణకలేదు.

"అబ్బే – మాకు తెలిసిన వాళ్లమ్మాయండీ. ఆలస్యమయి పోతూందని ఒక వైపు, స్కూటరెక్కితే ఎవరైనా ఏమైనా అనుకుంటారేమోనని ఒక వైపూ – ఎటూ నిర్ణయించుకోలేక పోతూంది. అంతే కాదూ సుమిత్రా-"

"మైగాడ్" అనుకుంది రాధ. ఇతను యిలాంటి వ్యవహారాల్లో ఆరి తేరిన వాడిలా వున్నాడు. ఆమె ఏదో అనబోయేటంతలో టి. యస్. కల్పించుకొని "అమ్మాయికి మన సాంప్రదాయాల మీద యింకా నమ్మకం వున్నట్టుంది నాయనా" అన్నాడు.

"అంతే నంటారా – అంతే లెండి –". స్కూటర్ స్టార్టు చేసి. రాధ వైపో చూపు పారేసి, ముందుకు సాగేడు.

"థాంక్స్ తాతగారూ". అంది

"దానికే ముందమ్మా – "

స్కూటర్ మెయిన్ రోడు మీద దూరంగా అదృశ్యమయింది.

"బంతిపూల బుట్టలు ఏం చేసేరు?" అడిగింది.

"చిన్న పని చేసొచ్చేన్లే తల్లీ" అన్నాడు వృద్ధుడు. "...కొంచెం కొన్ని మిస్త్రీ అదుగో ఆ స్కూటర్ పెట్రోలు టాంకులో పోసేను."

రాధకి మొదట ఒక క్షణం అర్థం కాలేదు. అర్థం కాగానే విస్మయంతో— "ఏమిటి" అంద

"ఎంత సేపమ్మా ? పాపం కుర్రవాడు నీతో మాట్లాడుతూ ప్రపంచాన్నే మరిచిపోయాడాయె. చకచకా కదిలే చేతి వేళ్ళకి— టాంకు మూత విప్పటం- పూల రేకుల్ని దిమి వేయటం ఎంతలో పని! అయితే రాధమ్మా ఈ ఎండలో ఆ కుర్రవాడు ..పాపం స్కూటర్ ఎందుకు ఆగిపోయిందో తెలియక-...." ఆపైన అత మాటల్ని నవ్వు కమ్మేసింది.

రాధక్కూడా నవ్వొచ్చింది.

ఇంతలో దూరంగా బస్ రావటం కనిపించింది. మరో నిముషంలో అది వచ్చి స్టాప్‌లో ఆగింది.

"వెళ్లొస్తాను తాతగారూ"

మంచిదమ్మా-బెస్ట్ ఆఫ్ లక్ ఇన్ యువర్ ఇంటర్వ్యూ."

ఆమె ఎక్కగానే బస్ కదిలింది.

అతడు అటువైపు క్షణం సాలోచనగా చూస్తూ నిలబడ్డాడు. రేడియో స్టేషన్ డైరెక్టర్ సారధికి-ఈ అమ్మాయి విషయం ఎవరిద్వారా చెప్పించాలా అని.

రాధ అరగంటలో దిగవలసిన స్టాపు చేరుకుంది.

విశాలమైన మైదానంలో-చెట్లమధ్య-నిస్తేజంగా వున్న పెద్ద భవనం. పెద్ద పెద్ద గేట్లు. ప్రహరీగోడదగ్గర "ఆకాశవాణి—... రేడియో కేంద్రము" అని వుంది. "ఈసారన్నా ఉద్యోగం వస్తే భగవంతుడా—ప్లీజ్-అనుకొంది.

ఆమె రోడ్డు క్రాస్ చేసి అటువైపు వెళ్ళి, రేడియో స్టేషన్‌లోకి ప్రవేశించబోతూ, దృష్టి దేనిమీద పడి, చటుక్కున ఆగింది.

రోడ్డుకి ఒకపక్క ఎండలో, స్కూటర్ దగ్గర వంగుని పూలషర్ట్ బ్బాయి దాంతో కుస్తీ పడు న్నాడు. అతడి పక్కనే విస్తరిలో పదార్థాల్లా స్కూటర్ తాలూకు సైడ్ ట్లూ, ప్లెగ్గూ, కిట్‌బాక్సూ పడివున్నాయి.

రాధకి నవ్వొచ్చింది తలవంచుకొని స్టేషన్ కార్యాలయంలోకి నడిచింది.

## 4

"వందేమాతరం....వందేమాతరం" అని ప్రారంభం అయింది రేడియో.

ఆల్ ఇండియా రేడియో, స్టేషన్ డైరెక్టరు పార్థసారథి బ్లాంకెట్‌లో అటునుంచి ఇటు తిరిగేడు. అతకు ముందురోజు రాత్రి పదకొండింటి వరకూ మరుసటిరోజు ప్రారంభం అవబోయే రేడియో స్టేషన్ విషయంలోనూ, ప్రధాని ఆగమనంకోసం చేసే ఏర్పాట్లతోనూ సరిపోయింది. ఇంటికొచ్చి పడుకొనేసరికి పన్నెండున్నర.

దూరంగా, పక్కింట్లోంచి రేడియో లౌడ్‌స్పీకర్ వాల్యూమ్‌లో వినబడుతూంది. 'తెల్లవారింది న్నమాట' అనుకొన్నాడు. విప్పిన కళ్ళు మంట పెడితే మళ్ళీ మూసుకొన్నాడు. కిటికీ అద్దాల్లోంచి ఒక సూర్యకిరణం ఏటవాలుగా పడుతూంది.

అతడికి ఒక చిన్న కోర్కె కల్గింది.


ఓ అమ్మాయి—

ఇరవై రెండేళ్ళ వయసున్నది.

తలంటుకొని, ఆ ప్రభాత సమయాన, మంచి చీరెకట్టుకొని, తన పక్కన నిలబడి బెడ్‌కాఫీ అందిస్తున్నట్టూ.

—"కాఫీ తీసుకొని ఆమెను కాఫీతోపాటూ తీసుకొని....ముద్దు పెట్టుకుంటానా" అని ఒక క్షణం ఆలోచించేడు ... వద్దొద్దు. అలా చూడటమే చాలు....అన్న భావన మనస్సు.

ఇంకో అనుమానం వచ్చింది.



కోకిలమ్మ చేసికొన్న పుణ్యమేమి
కాకి చేసికొన్న కర్మమేమి ?
మధుర భాషణమున మర్యాద ప్రాప్తించు !

— కరుణశ్రీ

తన స్థానంలో ఇంకో కుర్రవాడు వుంటే అతడు ముద్దు పెట్టుకుండా వుండటం గురించి ఆలోచించేవాడా? కేవలం వయసు మీరటం తన ఆలోచన్లు ఇంత 'పవిత్రంగా' సాగుతున్నాయా?

అయినా వయసేం మీరిందని? ముప్పై ఏడు. !

అతడు కళ్ళు మూసుకొని మళ్ళీ నిద్ర పోవటానికి ప్రయత్నించేడు మెలకువరాగానే పక్కమీంచి లేవకుండా అలానే పడుకుంటే వచ్చే ఆలోచన్లు ఆ రోజంతా వుండే మూడ్‌మీద తమ ప్రభావాన్ని చూపిస్తాయి.

అతడికి మాగన్నుగా నిద్ర పట్టింది.

మళ్ళీ మెలకువ వచ్చేసరికి ఎనిమిదిన్నర కావొస్తూంది. ఇల్లు నిశ్శబ్దంగా వుంది. లేచి వాష్ బేసిన్ దగ్గరకు వెళ్ళబోతూ రేడియో ఆన్ చేసేడు.

వస్తూన్న ప్రోగ్రాం అయిపోయినట్టుంది.

"ఆకాశవాణి.,... కేంద్రం., ఇప్పుడు మీరు పుష్పవిలాపం వింటారు రచన జంధ్యాల; గొంతు ఘంటసాల."

సారధి మొహం చిట్లించేడు గొంతేమిటి—గొంతు. ఈ అనౌన్సర్లు ముఖ్యంగా యువవాణికి వచ్చేవాళ్ళు ఏదో కొత్తదనం చూపించాలనే తయంతో చేసే ప్రయోగాలు చాలా ఇబ్బందికరంగా వుంటాయి. ఒకో జి. వి. రావు పాడిన పాట అంటూంటారు. 'ఎవరా' అని ఆలోచిస్తూ అంతలో ఘంటసాల వెంకటేశ్వర్రావు స్వరం వస్తుంది.

అతడు దాన్ని గురించి అంత పట్టించుకోలేదు. అతడికి పద్యంలో వుండే ఆర్ద్రత అంటే ఇష్టం. పక్కనేవున్న ఈజీఛైర్‌లో కూర్చుని కళ్ళు మూసుకొన్నాడు. నేనొక పూలమొక్కకడ నిల్చి....అన్న ఎత్తు అతడికి చాలా ఇష్టం.

రికార్డుమీద 'పిన్' చేస్తున్న శబ్దం గరగర—తరువాత పద్యం మొదలైంది.

పార్థసారథి కళ్ళు తెరిచి విసుగ్గా ట్రాన్సిస్టర్ వైపు చూసేడు. రికార్డు రెండో వైపు పెట్టారెవరో … అతను క్షణం ఆగేడు. క్షమాపణలతో పాట సరిగ్గా వస్తుందనుకున్నాడు. రాలేదు. అది పూర్తయ్యాక రెండో వైపు (నిజానికి మొదటి వైపు) వచ్చింది.

పార్థసారథి నిస్పృహతో తల విదిలించాడు.

పుష్ప విలాపంలో మొదటి భాగం ఏదో, రెండో భాగం ఏదో తెలియని వాళ్లు కూడా తన ఆఫీసులో పని చేస్తున్నారంటే అంత కన్నా అవమానం యింకొకటి లేదు. ఇంక రేపట్నుంచి వుత్తరాలొస్తాయి. ఫలానా రోజు ఫలానా గంటలకు రికార్డు తప్పుగా వేసేరని.

అలా వ్రాస్తే పర్లేదు.

"నిద్రపోతున్న అనౌన్సరూ - మేలుకో" అని ఒకరు హెడ్డింగ్ పెడ్తారు. "రికార్డు పెట్టే ముందు ఏది మొదటి భాగమో చదివే అలవాటు లేదా" అని యింకొకరు వ్రాస్తారు. ఉత్తరాల మీద ఉత్తరాలు … అతడికి ఆశ్చర్యంగా వుంటుంది. ఇంత మంది జనం యింత శ్రద్ధగా రేడియో వింటున్నారన్న విషయం తలంపుకొస్తే, అతడికి అసిస్టెంట్ స్టేషన్ డైరెక్టర్ సుబ్రమణ్యస్వామి మాటలు జ్ఞాపకం వచ్చేయి. "… మన స్టాపు కెంత బుద్ధి లేదో యీ శ్రోతలకి అంత బుద్ధి లేదోయ్. చిన్న తప్పు జరిగిందే అనుకో-దానికి పదిహేను పైసలు ఖర్చు పెట్టి మనకి వుత్తరం వ్రాయాలా. మన తప్పు మనకి తెలీదూ" అంటాడు. ఆయన రాటు దేలిపోయాడు - వయసు యాభై దాటుతున్నా స్టేషన్ డైరెక్టర్‌గా ప్రమోషన్ రాక.

- తప్పు అనగానే అతడికి సంవత్సరం క్రితం జరిగిన సంఘటన జ్ఞాపకం వచ్చింది. ఇప్పటికే అది నిన్నా మొన్నా జరిగిన దాన్లాగే వుంది.

ఆ రోజు -

రాత్రి ఎనిమిదింటికి అతడు ఏదో పుస్తకం చదువుకొంటూంటే ఏదో ఫోన్ మ్రోగింది. ఎత్తి 'హలో' అన్నాడు.

"ఆల్ ఇండియా రేడియో—స్టేషన్ డైరెక్టర్‌గారేనా?"

"ఔను"

"అయ్యా—మీ పేరు"

విసుగ్గా "సారథి" అన్నాడు.

"మీ ఇంటినెంబరు తెలియక కొంచెం అవస్థపడవలసి వచ్చింది. డైరెక్టరీలో మీనెంబరు మారిపోయింది….ఎంక్వయిరీలో కనుక్కొని చేస్తున్నాను. అయ్యా డైరెక్టర్‌గారూ-మీఇంట్లొ రేడియో వుందాండీ"

సారథి ఉలిక్కిపడి "ఏమిటీ" అన్నాడు.

"మీ ఇంట్లొ రేడియోవుంటే ఒకసారి పెడ్తారా? పెట్టి, ఆ వివిధ భారతిలో వస్తూన్న పాటకొంచెం వింటారా? అయ్యా-నాకు నలుగురు కూతుళ్లు-ఇద్దరు కొడుకులు. ఇంటిల్లిపాదినీ అలరించే ఏకైక సాధనమైన రేడియో అందరూకలిసి వినాలన్న కోర్కెమాది. ఒక్కొక్క గదిలో ఒక్కొక్క ట్రాన్సిస్టర్ పెట్టుకొని వినేటంత డబ్బున్న వాళ్లం కాము. అయ్యా వింటున్నారా. ఇదిగో ఈపాట రాగానే మా రెండో కుర్రాడు నవ్వుతున్నాడండీ. పెద్దది లేచి లోపలికి వెళ్ళిపోయింది. రెండోది వెళ్లాలా వద్దా అని ఆలోచిస్తూంది. మా ఆవిడ నామొహంచూసి రేడియో కట్టెయ్యమన్నట్టు సైగ చేసింది మరి అలా కట్టేస్తే, ఆపాట నాకు అర్థమయిపోయినట్టు మాపెద్దకొడుక్కి అర్థమయిపోతుందేమోనని భయంవేసి, పరుగుపరుగున పక్కింటికొచ్చి యాభై పైసలిచ్చి మీకు ఫోన్ చేస్తున్నాను." సారథి ఏదో అనబోయేటంతలో ఫోన్ పెట్టేసేడు.

సారథికూడా ఫోన్‌పెట్టేసి, రేడియో దగ్గరికి వెళ్లి "ఆన్ చెయ్యబోయి, మళ్ళీ విరమించుకొన్నాడు.

అనవసరం.

అందులో వచ్చేపాట ఎలాటిదో అతను ఊహించగలడు.

….సినిమాలో వున్న ప్రతీ పాటనీ రేడియో ప్రసారం చెయ్యక్కర్లేదు. కొన్ని పాటలలో వాక్యాలు సినిమాలో సెన్సార్ చెయ్యబడినా, రికార్డుల్లో వచ్చేస్తూ వుంటాయి. అయితే … రేడియోలో ప్రసారం చెయ్యబోయే ముందు పాటల్లో అశ్లీలత వుందా లేదా అని చూస్తూవుంటారు. ఒక కమిటీ ఏర్పడి, ఏ రికార్డుల్లో అలాటి అశ్లీలత వుందా అన్న పరీక్ష చేస్తూ వుంటారు. ద్వంద్వార్థాలున్నవి, అశ్లీలత వున్నవి ఈ విధంగా రేడియోలో ప్రసారం జరుగకుండా ఆపు చెయ్యబడతాయి.

అయితే ఒక పాటని ఈ విధంగా 'నిరాకరించటం' అంత సులభం కాదు. ఎన్నో వత్తిడులను, మరెన్నో 'వాటినీ' తట్టుకోగల్గి వుండాలి.

ఇంత జేసినా ఇలాటి విమర్శలు తప్పవు.

తనకింకా నయం. టి. వీ. స్టేషన్ డైరెక్టర్‌కైతే, సాయంత్రం ఏడింటినుంచీ నరకం ప్రారంభం అవుతుంది. మొన్న పార్టీలో అదే చెప్పి గోల పెట్టాడు. సాధారణంగా టి. వీ. వున్నవాళ్ళందరకీ ఫోన్లుంటాయి. ఒకావిడ, టి. వీ. లో ప్రోగ్రాం వస్తూవుంటగా ఫోన్ చేసి, "మా కారు డ్రైవర్‌తో టి. వీ. సెట్టు పంపుతున్నాను" అందట ఒక రాత్రి.

ఇతడు అమాయకంగా 'ఎందుకు' అన్నాడు.

"మీ నెత్తినేసి బద్దలు కొట్టటానికి" అని ఫోన్ పెట్టేసింది. ఇది చెప్పగానే పార్టీలో అంతా ఒకటే నవ్వు.

…కానీ ఈ కష్టాలు తప్పవు.

ఎంత టైమ్ దేనికి కేటాయించాలో గవర్నమెంటే నిర్ణయిస్తుంది. ఉదాహరణకి జనవరి నెలలో ఒకరోజు ఉదాహరణగా తీసుకొంటే ఆ నెలలో మొత్తం 1036 గంటలా 16 నిముషాలపాటు ప్రసారం జరిగింది. అందులో 792 గంటలు స్వంతస్టేషను ప్రసారాలు. 244 గంటలు బైటస్టేషను రిలేలు. వీటిని మరింత విడగొట్టిచూస్తే 28,840 నిముషాలు భారతీయ వాద్యసంగీతం 700 నిముషాలు పాశ్చాత్య వాద్యసంగీతం, 10,154 నిముషాలు న్యూస్, యువకుల కోసం 7154 నిముషాలు, స్త్రీల కార్యక్రమాలు 1480 నిముషాలు, దాదాపు 7600 నిముషాలు టాక్సు వగైరా. వీటిల్లోనే వయోజన విద్య, మద్య నిషేధం, సాంఘిక అత్యాచారం, వగైరాలు. ఇన్నిటిమధ్యా ప్రజలకి ఆనంద కరమైన ప్రోగ్రాములని చొప్పించటం అంత సులభమైన విషయం కాదు. దురదృష్టవశాత్తు ఈ విషయం చాలామందికి తెలీదు. వీటికితోడు తమ చుట్టూ తిరిగే రచయితలూ, నటులూ—

ఆలోచన్లతోనే అతడు స్నానం పూర్తి చేసేడు. క్యారియర్ కుర్రవాడు హోటల్ నుంచి భోజనం తెచ్చాడు. అతడు డైనింగ్ టేబిల్ ముందు కూర్చొన్నాడు. పొడుగాటి డైనింగ్ టేబిల్ నలుగురైదుగురు పిల్లలున్న కుటుంబానికి సరిపోయే టేబులు. ఒక మూల ఒంటరిగా అతడు. మౌనంగా భోజనం చేస్తున్నాడు. అతడి మొహంలో ఏ భావమూ లేదు. కానీ జాగ్రత్తగా గమనిస్తే అతడి నుదుటి ముడతల్లో ఒక విధమైన గాంభీర్యంతో కూడిన విషాదం కనిపిస్తుంది.

అతడు భోజనం పూర్తి చేసి బట్టలు మార్చుకొని తయారయ్యేసరికి తొమ్మిదిన్నర అయింది. కార్లో అయిదు నిముషాల డ్రైవు.

అతడు రేడియో స్టేషన్ చేరుకొనే సరికి పావుతక్కువ పది కావొస్తుంది. పూలషర్టబ్బాయి - పాతయిన స్కూటర్ దగ్గిర వంగునే, మసి చేతుల్తో విష్ చేసేడు.

… పార్థసారథి తన ఛాంబర్‌లోకిరాగానే ప్రోగ్రాం చార్టు చూసేడు

పన్నెండింటికి ఎయిర్ పోర్ట్‌కి వెళ్ళాలి

ప్రధాన మంత్రి ఆగమనం …. రెండింటికి పబ్లిక్ మీటింగ్ …. అయిదున్నరకి "ఫార్మ్" ఓపెనింగు …. ఆరున్నరకి కార్లో ప్రయాణం… రెండు వందల మైళ్ళ దూరంలో వున్న రేడియో స్టేషన్ పురోహితులు పెట్టిన ముహూర్తానికి ప్రారంభోత్సవం …

ఇదంతా రేడియోలో కవర్ చెయ్యాలి.

"పార్థసారథి మెమొ్ డ్ మీద ఓ పేరు వ్రాసి "ఇతణ్ణి రమ్మను" అని చెప్పారు.

ఐదునిముషాల తర్వా ఓ కుర్రవాడు వచ్చేడు. ఇరవై ఏళ్లుంటాయి. బెల్ బాటమ్ వేసేడు. కళ్లల్లో బెదురు కనబడుతోంది.

"పుష్పవిలాపంలో వె దటిభాగం ఏదో తెలీదా?"

అతడు మాట్లాడలేదు.

"జంధ్యాల తెలుసా వరో"

అతడు తపపటాయిం "తెలుసు" నన్నట్టూ అస్పష్టంగా తలూపేడు.

"ఎవరు?"

"అడవిరాముడు, వే గాడు చిత్రాల రచయిత."

పేపర్ వెయిట్ తీసిక్ ద్రామన్నంత కోపాన్ని బలవంతంమీద ఆపుకొని "నేను అడుగుతున్నది పాప య్య శాస్త్రిగారి గురించి" న్నాడు.

మౌనం

రికార్డు పెట్టేటప్పుడు ఏది మొదటిభాగమో ఏది రెండవ భాగమో చద వక్కర్లేదా"

మళ్లీ మౌనం.

"వెళ్లు. ఇంకెప్పుడూ ఇలా జరగనివ్వకు" ఇంగ్లీషులో అన్నాడు. అతడు బ్రతుకు జీవుడా అ ట్టు వెళ్లిపోయేడు.

తరువాత ఓగంట సే అతడు చిన్నచిన్న పనులు చూసుకొన్నాడు. పదకొండుంపావు అవుతూం గా అతడు లేచి, బైట వరండాలోకి వచ్చాడు.

క్రిందలాన్‌లో గుం లు గుంపులుగా జనం.

రేడియో స్టేషన్‌లో. గ్రామ్‌లు ఇవ్వడానికి వచ్చినవాళ్లకోసంవేసిన కుర్చీలు ఏమూలకీ సరిపోవు అందువల్లగార్డెన్‌లో చేరుతూవుంటారు.

అయితే ఆ లాన్‌లో న్నవాళ్ళంతా కేవలం రేడియో స్టేషన్‌తో పని వున్నవాళ్ళు కారు. మామ లు తోటకన్న ఇక్కడే బావుంటుందని వచ్చే జంటలు కొన్ని.

వరండాలో వున్న అభ్యర్థుల్ని చూసేక జ్ఞాపకం వచ్చింది ఆరోజు ఇంటర్వ్యూ లున్నాయని.

అసిస్టెంటు డైరెక్టర్, ఇంకో ఇద్దరూ కలిసి ఇంటర్వ్యూ నిర్వ హిస్తున్నారు.

పారథి ఆ రూమ్‌లోకి వెళ్ళాడు. ఇంటర్వ్యూలు జరుగుతున్న రూము. పొడవాటి టేబిల్ చుట్టూ ముగ్గురు మెంబర్లు కూర్చొని వున్నారు. ఒకవైపు అభ్యర్థి కుర్చీ వుం.

సారథిని చూసి అసిస్టెంటు డైరెక్టరు లేచి నిలబడబోయాడు. అతణ్ణి కూర్చోమన్నట్టు సైగచేసి సారథి కూడా ఒక కుర్చీ లాక్కొని కూర్చొన్నాడు.

మెంబర్లు ప్రశ్నలడు తున్నారు. ఆమె సమాధానాలు చెబుతూంది.

"భారతదేశంలో మొ మొదటి రేడియో బ్రాడ్‌కాస్ట్ ఎప్పుడు జరిగింది?"

"1924 లో మద్రాస్ ప్రెసిడెన్సీ రేడియో క్లబ్ ద్వారా "

సారథి ఆమెవైపు వినందిస్తున్నట్టు చూసేడు. ఇంటర్వ్యూకి వెళ్ళే టప్పుడు ఆ ఆర్గనైజేషన్ గురించి ఆ మాత్రం తెలుసుకొని వచ్చేవాళ్లు చాలా తక్కువ.

ఆమె తల వంచుకొని కూర్చొనివుంది, చేతివేళ్ల గోళ్లవైపు చూస్తూ. ఆమెకి ఇరవై రెండేళ్లుంటాయి. మొహంలో లేతదనం పోలేదు.

"రేడియో చరిత్ర గురించి మీకేం తెలుసు ?"

ఆమె ఆ ప్రశ్న అ ం కానట్టు చూసింది. నిజానికి ఆ ప్రశ్న సారథికే అర్థం కాలేదు. అతను విసుగ్గా మెంబరు కేసి చూసేడు. అభ్యర్థిని కంగారు పెట్టే సాడిస్ట్ మన స్తత్వం కొంత మంది మెంబర్ల కుంటుంది.

"చరిత్ర అంటే తెలీదా - హిస్టరీ" నవ్వేడు మెంబరు.

ఆమె గొంతు విప్పింది. ఎక్కడా తడవుకోకుండా స్వచ్ఛమైన ఇంగ్లీషులో చెప్పటం ప్రారంభించింది.

"1924 లో ప్రారంభించబడిన రేడియో కంపెనీ, చాలా నష్టాన్ని పొంది 1927 తో మూతపడింది. తరువాత ప్రారంభింపబడిన కంపెనీలు కూడా నష్ట పోవటంతో ప్రభుత్వమే యీ పనిని శాశ్వతంగా అపు ద్దామా అని ఆలోచించింది. అయితే మరి రెండు సంవత్సరాలలో రేడియోలు కొనుక్కున్న వాళ్ల 1600 మందికి పైగా అవటంతో కొంచం లాభం కనబడింది ...

.... భారతదేశంలో రేడియోలు పెరగటానికి కారణం సర్దార్ వల్లభాయ్ పటేల్. 1934లో 1600 రేడియోలు, పదహారు సంవత్సరాల్లో 5,6,319 చేరుకున్నాయి. ఈ సమయంలో రేడియో సిలోన్ స్థాపించబడి మన కన్నా వాళ్ల ఎక్కువ పాపులారిటీ పొందటం ఆల్ ఇండియా రేడియో యాజమాన్యానికి కంగారు పుట్టించింది. ఆ కారణంగా 1957 లో "వివిధ భారతి" జన్మించింది. దాన్నే ఆకాశవాణికా పంచరంగీ ప్రో గ్రాంగా వివరిస్తారు. ఒకప్పుడు చిన్న పెట్టుబడితో స్థాపించ బడిన రేడియో, ఇప్పుడు మనిషి జీవితంలో ఒక భాగంగా రూపు నంతరించుకొంది. అయితే దీని వెనక యాభై సంవత్సరాల చరిత్ర వుంది ..." చరిత్ర అన్న పదాన్ని నొక్కి పలుకుతూ, ఆమె చెప్పటం పూర్తి కాగానే ఆ గదిలో నిశ్శబ్దం కూడా ఆదోలాటి సంతృప్తిని పొందింది. ఆగదిలోని నలుగురు శ్రోతలూ క్షణం పాటు మౌనం వహించారు. "దీన్నే స్పెల్ బౌండ్ అంటా రేమో" అనుకున్నాడు సారథి.

అతడు ఆమెవైపు పరిశీలనగా చూసేడు.

కొందర్ని చూస్తే మొదటి చూపులో ప్రేమించాలనిపిస్తుంది. మరికొంద రంటే పూజ్య భావం కల్గుతుంది. కొందరికి అకారణంగా దూరం ఉండాలని పిస్తుంది. ఆమెని చూస్తూంటే అతడికి ఇవేమీకావు-ముచ్చటేసింది.

చాలా చిత్రమైన భావం.

అలాంటి కూతురుంటే బావుణ్ణన్న భావన. భావాలకీ వయసుకీ సంబంధం లేదు.

"ఏం అమ్మాయ్ ! రేడియో స్టేషన్‌కి వస్తున్నానని దాని చరిత్ర అంతా కంఠతా పట్టేవా?"

ఆ అమ్మాయి మాట్లాడలేదు.

"మీ హాబీస్ ఏమిటి-"

"చదవటం-"

"మీ అభిమాన రచయిత్ర-రచయితలెవరు?"

ఈ ప్రశ్న ఆ అమ్మాయిని కొద్దిగా ఇరకాటంలో పెట్టినట్టుంది. కొంచం తటపటాయించింది. "-అభిమాన"అంటూ ఎవరూలేరు. ఒక రచయిత ఒక రచన చాలా గొప్పగా వుండొచ్చు. ఇంకొకటి పేలవంగా వుండొచ్చు."

గడ్డం క్రింద చెయ్యి పెట్టుకుని - సూటిగా ఆమెనే చూస్తున్నాడు సారథి. ఆమె గుండ్రటి మొహం .... అమాయకమైన కళ్ళు - పిటపిటాడు. ఆమె మొహంలో ఏదో పవిత్రత వుంది. అయితే బిగించిన పెదవుల పట్టు దలని సూచిస్తున్నాయి. తాయిలం ముందు కూర్చొని, అడగటానికి అభిమాన పడే చిన్న పిల్లలా కనిపించింది.

అతడికి జాలేసింది.

దేశంలో తెలివి తేటలున్న వాళ్లంతా ఎందుకూ పనికిరాకుండా పోతున్నారు.

మెంబరు మరో ప్రశ్న అడగటానికి సిద్ధమయ్యేడు. సారథి అతడి వైపు విసుగ్గా చూసేడు. ఎలాగూ వుద్యోగం యివ్వనప్పుడు ఎందుకిలా వేధించటం అన్నట్టు. అతడి భావాన్ని గ్రహించినట్టు అసిస్టెంటు డైరెక్టరు కుర్చీ వెనక్కివాలి, "మంచిది. వెళ్లిరామ్మా" అన్నాడు.

ఆమె లేచి, నమస్కరించి, వెళ్ళబోతూంటే, ఒక మెంబర్, పేర్ల లిస్టు పరిశీస్తూ, "నీ పేరేమిటన్నావమ్మాయ్" అని అడిగాడు.

"రాధ" వెనక్కి తిరుగుతూ అంది ఆమె.

o o o o

పార్థసారథి తన ఆఫీసులో కూర్చొని ఆఖరిసారి తన ప్రోగ్రాం షీటు చూసుకొంటున్నాడు. ప్రధాన మంత్రి వచ్చే విమానం యింకో ఒక గంటలో రాబోతూంది. విజిటర్స్ ఎవర్నీ లోపలికి పంపవద్దన్నారు. సాధారణంగా స్టేషన్ డైరెక్టర్‌ని "ఆఫీసు" పని మీద కలుసుకోవటానికి పెద్దగా విజిటర్స్ ఎవరూ రారు. కేవలం పబ్లిక్ రిలేషన్స్ నిలుపుకోవటానికే అతడు చాలా మందితో మాట్లాడవలసి వస్తుంది.

అతడి పియే ఫోన్ చేసి ప్రధాన మంత్రి విమానం ఢిల్లీలో బయల్దేరిందని చెప్పాడు. అతడి రూమ్ ముందు ప్యూన్ కునికిపాట్లు పడుతూ కూర్చొని వున్నాడు. ఓ చెయ్యి తట్టిలేపటంతో ఉలిక్కిపడి లేచాడు. ఎదురుగా నిలబడి వున్న వృద్ధుణ్ణి చూసి మొహం చిట్లించేడు.

"స్టేషన్ డైరెక్టర్ని కలుసుకోవాలి"

ప్యూన్ తల అడ్డంగా వూపుతూ "ఆయన యిప్పుడెవర్నీ కలుసుకోరు" అన్నాడు.

"నా వుద్దేశ్యం - ఎవరన్నా వస్తే ఆయనకి చెప్పటం కోసమే నువ్విక్కడ నియమింపబడ్డావని - ఆ పని మాత్రమే నువ్వు చెయ్యాల్సింది. అలా చెయ్యని పక్షంలో నీ మీద క్రమశిక్షణ చర్య తీసుకోవలసి వుంటుంది".

ప్యూన్ అర్థంకాక అయోమయంగా చూసి "మీ పేరు" అన్నాడు. అతడు నవ్వి - చేతి వుంగరం తీసి యిస్తూ "వెళ్లు ఆంజనేయా' లోపల యిచ్చిరా —" అన్నాడు. "... ఇదే విజిటింగ్ కార్డు."

ప్యూన్ లోపలికి వెళ్లి చెప్పేసరికి పార్థసారథి "నో - నో - యిప్పుడెవర్నీ చూడను. రేపు రమ్మను" అన్నాడు. ప్యూన్ ఉంగరాన్ని అతడి ముందు టేబుల్ మీద పెట్టి "ఇదేనట సార్, ఆయన విజిటింగ్ కార్డు" అన్నాడు. పార్థసారథి మొహంలో ఆశ్చర్యం చోటు చేసుకొంది ఉంగరాన్ని చేతిలోకి తీసుకొని చూశాడు. దాని మీద టి. యస్. అని వుంది. ఇదేదో తెల్సుకోవాలని - "రమ్మను" అన్నాడు. రెండు నిమిషాల తర్వాత ఆ వృద్ధుడు పార్థసారథి ఎదుట సీట్లో ఆసీనుడై వున్నాడు.

"ఎవరు మీరు — ఏం కావాలి?" మొహం చిట్లిస్తూ విసుగ్గా అడిగేడు పార్థసారథి. ప్రాక్టికల్ జోకువేసే వాళ్లంటే చిరాకు అతడికి.

నా పేరు టి. యస్. .... అ ఆ ఇ ఈ సంఘం ప్రెసిడెంట్‌ని.

అ ఆ ఇ ఈ అంటే అనాధల్ని, ఆపదల్నించి ఇవతలకి ఈడ్చే సంఘం.

పార్థసారథి చేతిలోంచి ఉంగరం జారి బల్ల మీద పడింది. విస్మయంగా అతడివైపు చూసి - "ఏం కావాలి మీకు" అన్నాడు. టి. యస్. నవ్వి "అసలు విషయానికి డైరెక్టుగా వస్తాను అన్నాడు.

"మీ ఆఫీసులో యీ రోజు ఇంటర్వ్యూలు జరిగేయి. ఖాళీ పోస్టులు నాలుగు. అయితే యీ నాలుగు పోస్టులకీ యివ్వటికే నలుగురూ భర్తీ అయిపోయారు. రికమెండేషన్లున్న కాండేట్లు ... నా కేండేంట్‌కి వుద్యోగం కావాలి" తాపీగా చెప్పాడు వృద్ధుడు.

పార్థసారథి బెల్ కొట్టి "మీరిక వెళ్లొచ్చు" అన్నాడు.

వృద్ధుడు కదల్లేదు. "మీరు బెల్ కొట్టారు. అర నిముషంలో ప్యూన్ వస్తాడు అతణ్ణి వెళ్లిపొమ్మనండి. నేను చెప్పేది అతడు వింటే మీ మీదున్న గౌరవం దూదిపింజల్లా ఎగిరిపోవచ్చు" అన్నాడు. అంతలో ప్యూన్ లోపలికి వచ్చేడు. వెళ్లి పొమ్మన్నాడు పార్థసారథి.

"గుడ్" అన్నాడు వృద్ధుడు. "నా కాండేట్‌కి ఉద్యోగం యివ్వగలిగేది మీరే అని తెలిసిన తర్వాత మొత్తం అ ఆ ఇ ఈ సంఘం అంతా మీ కార్యకలాపాల్నీ, మీ గత జీవితాన్నీ శోధించింది. ఈ రెండు రోజులూ మీ ఇంట్లో జరిగిన ప్రతీ విషయమూ క్లిక్ సినిమాలోలా మావాళ్లు చూసేరు. మీ ఒంటరితనం - మీ దిన చర్యా - అంతా - కొంచం మంచి నీళ్లు తాగొచ్చా" అని జవాబు కోసం ఎదురుచూడకుండా తాగి, మళ్లీ మొదలు పెట్టాడు -

"సరిగ్గా పన్నెండు సంవత్సరాల క్రితం నవంబరు ఆరున మీకు పెళ్లయింది. మీ భార్య పేరు నిర్మల. ఆమెకి మీ కన్నా ముందే ఓ క ఫ్రెండు వున్నాడు. మీకు శోభనం నవంబరు పన్నెండున అయింది. అ రాత్రి మీరు ఘోరంగా ఫెయిల్యారు. "అదేమిటి అలాక్కాదు. ఆ మాత్రం తెలీదా - పెద్ద మగాళ్లు" అని మీ భార్య అనటం ఆ రాత్రి మీరు ఫెయిలవటానికి కారణం. సున్నితమైన మీ మనస్తత్వం మీద ఆ మాటలు ఎంత విపరీతంగా పని చేసినయంటే — ఆ తర్వాత జరిగిన మీ మూడేళ్ల వైవాహిక జీవితంలోనూ ఆమెకి మీరు చేరువకాలేక పోయారు. స్త్రీ దగ్గరకి చేరుకొనే కొద్దీ ఆ మాట గుర్తొచ్చి టెన్షన్‌తో ఏమీ చేయలేనేమో అన్న బెదురుతో మీరు ఏమీ సాధించలేక పోయేవారు. ఆ తర్వాత మూడు సంవత్సరాలకి మీ భార్య పురిటిలో చచ్చిపోయింది. అయినా దానికి మీరంత బాధపడలేదు. కారణం ఆమె కడుపుకి కారణం మీరు కాదని మీ ఇద్దరికీ తెలుసు. మొత్తానికి మీరు జీవితంలో - మొగవాళ్లనేమంటారో తెలీదు కాని - ఆడవాళ్లని కన్నె అంటారు. అలా వుండిపోయారు."

పార్థసారథి మొహం ఎర్రగా కందిపోయింది. పళ్లు బిగించి- "నా డైరీలన్నీ చదివేరా" అన్నాడు. టి. యస్. తలూపి క్షమించండి. మేం యింకా చాలా చేసేం. మీరు స్త్రీ పట్ల అనాసక్తులు కారు — కేవలం భయంవల్లే మీరు శక్తిని కోల్పోయారు. "అందుకని మీరేం చేస్తారు" అన్న అనుమానం మాకొచ్చింది. రాత్రిళ్లు కూడా మిమ్మల్ని గమనించేం- మీరేం చేస్తారో తెల్సా ?"

"ఏం చేస్తాను"

టి. ఎస్. చెప్పాడు.

అతడి కింది పెదవిలో పన్ను కసుక్కున దిగింది. మొహం తెల్లగా పాలిపోయింది. చేతులు పైకెత్తి అరచేతుల్తో మొహాన్ని కప్పుకొన్నాడు వణుకుతూ. టి. యస్. కి అతడిని చూస్తే జాలేసింది. "ఇవన్నీ మీకు చెప్పి మిమ్మల్ని బాధ పెట్టాలన్నది మా వుద్దేశ్యం కాదు" అన్నాడు. "మాకు కావల్సింది ఉద్యోగం. అంతే"

పార్థసారథి తేరుకోవటానికి అయిదు నిముషాలు పట్టింది. "చెప్పండి మీ కాండేట్ ఎవరు -?" అని అడిగాడు. టి. యస్, నవ్వి" ఆకాండేట్‌ని తరువాత ద్వేషంతో మీరు బాధ పెడ్తే ... సారీ చెప్పను. నాలుగు పోస్టులకీ మెరిట్ కాండేట్లని తీసుకోండి - నా కాండేట్ నల్గుర్లోనూ ఒకరవుతారని నాకు నమ్మకం వుంది" అని సీట్లోంచి లేచి "నా వుంగరం" అన్నాడు.

పార్థసారథి యిచ్చాడు.

"వెళ్లొస్తాను" అంటూ టి. యస్. చెయ్యి ముందుకు సాచి "మనం శత్రువులం కాముగా - " అన్నాడు.

"కాము"

"గుడ్"

o o o o

"హా ... ఆ ఆ ఆ చ్" అంటూ తుమ్మింది రాధ. తరువాత నవ్వి "వీరనారిలా చెరువులో దూకకపోయినా బావుండేది బామ్మా" అన్నది.


"రెండు మిరియాలడిగి తెస్తానుండు పక్కింటో"

"పిచ్చి బామ్మా. బియ్యం అడిగేం - బొగ్గులడిగేం - ఉప్పులడిగేం - డబ్బులడిగేం. ఇప్పుడు మిరియాలడిగితే - వీళ్ళు నెససిటీస్ నుంచి లగ్జరీస్‌కి వెళ్లారనుకోరూ" అని మళ్లీ నవ్వి, "అస్టీ బయోటిక్స్" అన్నది.

"ఏమిటీ—"

"చాలా ఖరీదైన పదంలే బామ్మా - నీకు అర్థం కాదు."

"ఏం అర్థమో ఏమో. నిన్ను ఓ అయ్యచేతిలో పెడ్తే నాకింకేం అఖ్ఖర్లేదు.



"పెడుతూగాక్లే బామ్మా శేఖరం రానీ."

బామ్మ చప్పున వంగి, "శేఖరం ఎవరే? ఎక్కణ్ణుంచి వస్తాడు?" అన్నది. రాధ కుట్టి పన్ను తున్నదాన్లా అంతే రహస్యమైన కంఠంతో 'వస్తాడు బామ్మా. ఇంకో నవ లోంచి ఎగిరొసాడు. నా పేరు జయంతి అని మార్చుకొంటాను.'

'జయంతెవరే'—అని అడగబోతూంటే పోస్ట్‌మాన్ కవరు తెచ్చి ఇచ్చాడు. ఇంటిగలాయన ఇచ్చిన నోటీసేమో అనుకొంటూ వణుకుతూన్న చేతుల్తో విప్పింది: సగం చ వి "బామ్మా" అని ఒక్క కేక పెట్టింది. బిడియంతో భయంతో ముడ దీసుకున్న పక్షి ఒక్కసారి ఎగిరినట్టూ - స్వేచ్ఛగా...ఆకాశంలోకి...

దిస్ అగ్రిమెంట్ ఎంట ఇన్టు విత్ ది ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా—
"ప్రెసిడెంట్...ప్రె...సి...డెంట్..."

"నీకెందులో కావా మ్మా ఉద్యోగం?

ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఆఫీసులో స్వామీ"

"ఎక్కడొచ్చిందే ఉద్యోగం - ?"

"స్టేషన్లో బామ్మా"

"ఏ స్టేషనే - రైల్వే స్టేషనా" అమాయకంగా అడిగింది బామ్మ.

"ఇంకా నయం. షై స్టేషన్ అన్నావ్ కాదు. బామ్మా స్టేషనంటే హో ఆ ఆచ్చ, రేడియో స్టేషను - ఇప్పుడెళ్ళు. బామ్మా పక్కింటికి వెళ్ళి మిరియాలడుగు - దాంతో పాటు పాలుకూడా."

"రేడియో స్టేషనా - అమ్మో చాలా దూరం కదే ఇక్కడికి."

"పది కిలోమీటర్లేగా. కడుపు పట్టుకొని వేలవేల మైళ్ళు ప్రయాణం చేస్తున్నాడు మనిషి. అయినా పర్లేదు బామ్మా. నా డియరెస్టు ఫ్రెండు జయ అందులోనేగా పనిచేసేది—"

ㅇ ㅇ ㅇ ㅇ

"గుడ్ మార్నింగ్ డాక్టర్. నా పేరు జయ. పూర్తిపేరు జయ విజయ. వీళ్ళిద్దరూ నా ఫ్రెండ్స్. అంతకన్నా వీళ్ళిద్దరి పరిచయం అనవసరం. పోతే నా సమస్య సస్పెక్టెడ్ ప్రెగ్నెన్సీ. నాలుగోనెల కడుపని అనుమానం. ముందది అవునో కాదో పరీక్షచేసి తేల్చాలి. ఆతరువాత దానికి- అంటే నా వుద్దేశ్యం ఆ కడుపుకి - కారణం వీళ్లిద్దర్లో ఎవరో తేల్చి చెప్తే- నా అబార్షన్ కయ్యే ఖర్చులు భరించే వాణ్ణి వుండి పొమ్మని - రెండోవాణ్ణి పంపించెయ్యొచ్చు."

తను వింటున్నది కలో నిజమో తెలీక అచేతనంగా వుండి పోయాడు డాక్టరు. నిముషం తర్వాత తేరుకొని ఆమె తాలూకు బాయ్ ఫ్రెండ్స్ వైపు చూశాడు. ఎందుకొచ్చిన పీడరా భగవంతుడా అన్నట్టు. ఆర్నెల్ల క్రితం చేసిన పనికి ఇప్పుడు పశ్చాత్తాపం పడుతున్నట్టు వున్నారు ఇద్దరు కుర్రవాళ్లు.

"వీళ్ల సంగతి తరవాత చెప్తాను. రేపు రమ్మనండి. ముందు మిమ్మల్ని పరీక్ష చెయ్యాలి" - అని డాక్టర్ అనగానే బ్రతుకు జీవుడా అంటూ వాళ్లు వెళ్లిపోయారు. విజయ డాక్టర్‌తోపాటు లోపలికి వెళ్లింది. అయిదు నిమిషాల తర్వాత ఇద్దరూ బైటకొస్తుంటే డాక్టర్ అన్నాడు - "కంగ్రాచ్యులేషన్స్. మీ అనుమానం నిరాధారం."

విజయ నవ్వి - "థాంక్స్" అంది. "పాపం వాళ్లిద్దరూ భయంతో చస్తూ వుంటారు. వెళ్లి చెప్తాను. బై ది బై మీ ఫీజు" అన్నది.

"కొంచెంసేపు వుండి వెళ్లండి. హాస్పిటల్ టైమ్ కూడా అయిపోయింది. పేషెంట్లు ఎవరూ రారు."

ఆమె పెదవుల మీద నవ్వు మాయమైంది క్షణంసేపు. క్షణంసేపే. మళ్లీ అంతలోనే స్వభావ సిద్ధంగా వచ్చి వచ్చి మొహానికి చేరుకుంది. "ఎందుకు డాక్టర్" అన్నది.

డాక్టర్ ముందుకు ఉత్సాహంగా వంగి, "కబుర్లు చెప్పుకుందాం" అన్నాడు.

"దేని గురించి?–"

ఈ ప్రశ్న అతనూహించలేదు. కొంచెం దెబ్బ తిని, "అబ్బాయీ, అమ్మాయీ దేనిగురించి కబుర్లు చెప్పుకుంటారు– ఏదైనా సరే–" అన్నాడు.

ఇద్దరు పిల్లలు – స్కూలుకి వెళ్తున్నవాళ్ళున్న డాక్టరు, 'అబ్బాయి' ఎలా అవుతాడో ఆమెకి అర్థం కాలేదు. అయినా ఆమె దానిగురించి ఆలోచించటానికి ప్రయత్నించలేదు కూడా. ఆలోచించటానికి ఏమీలేదు. ఏ మగవాడి చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం మగజాతి చరిత్ర సమస్తం పరస్త్రీ వ్యామోహ పరాయణత్వం. ఆమె ఆలోచిస్తూంటే డాక్టర్ "చెప్పండి ఏమైనా కబుర్లు – ఎక్కడ పనిచేస్తున్నారు మీరు?" అంటూ కాలు ముందుకు సాచి ఆమె కాలుని తాకేడు. ఆమె చప్పున కాలు వెనక్కి తీసుకోలేదు. సూటిగా 'నీ విషయం గమనించేనులే' అన్నట్టు చూసింది. దాంతో కొంచం బెదిరేడు. ఆమె మొహం మీద అదేనవ్వు. పిల్లలు చేసే అల్లరిని చూసి తల్లి నవ్వినట్టు. అతడిని కవ్వించటం ఆమె ఉద్దేశ్యం కాదు. మొగవాణ్ణి తనచుట్టూ తిప్పుకునే శీలంటే ఆమెకి అసహ్యంకూడా. అతడి పురుషత్వాన్ని అంచనా వేయటానికి ప్రయత్నం చేస్తూంది. అంతే. తనకి శీలంమీద నమ్మకంలేదని అతడికి తెలుసు. అతడి ఎదురుగానే తన ఇద్దరి స్నేహితుల్ని చూసేడు. చిత్రమేమిటంటే అతడు మూడోవాడు అవటానికి సిద్ధపడుతున్నాడు. ఇక్కడ ప్రేమ – అభిమానం – స్నేహం ఏమీలేవు. కేవల అనుభవంకోసం. అంతే. మరివే అనుభవం బజార్లో ఇరవైకి దొరుకుతుందిగా. మళ్ళీ దానికి ఇష్టపడడు అతడు. ఒక చదువుకున్న అమ్మాయి – పనిచేస్తున్నది అయితేనే – అతడి 'ఈగో' సంతృప్తి చెందుతుంది. అతడి చదువు – అందం – డబ్బు – ఇవన్నీ చూసి, అయిదు నిముషాల్లో అతడిపట్ల ఓ అమ్మాయి ఆకర్షితురాలయిందీ అంటే అతడికో ఆనందం.

"మీరు నా మాట విననట్టుంది."

ఆమె ఉలిక్కిపడి, "లేదు లేదు. ఏదో ఆలోచిస్తున్నాను" అని, "నేను రేడియో స్టేషన్‌లో పనిచేస్తున్నాను" అని జవాబు ఇచ్చింది. ఆతర్వాత నిశ్శబ్దం. ఆమె మళ్లీ ఆలోచనల్లోకి జారిపోతూంటే "ఏవైనా కబుర్లు చెప్పండి" అన్నాడు.

"రేడియో స్టేషన్ గురించి చెప్పనా —"

"చెప్పండి"

"చుట్టూ చిన్న అందమైన గార్డెన్ – మధ్యలో బిల్డింగు దాదాపు సగం ఎయిర్ కండిషన్ చేయబడింది మీ రేడియో స్టేషను అయుతే పైకి కనపడేటంత అందమైన వాతావరణం లోపలికి వెళ్తే ఉండదు. కులతత్వం – గ్రూపిజం – రాజకీయం అన్నీ అక్కడే నివాస మేర్పర్చుకున్నాయా అన్నట్టు వుంటాయి. అయితే అక్కడ మంచి మనుషులు లేరని కాదు. నిజాయితీగా మంచి ప్రోగ్రాంల తయారు చెయ్యాలనుకునేవాళ్లు – పని మీద ఆసక్తి వున్న వాళ్లూ కొంత మంది వున్నారు. దురదృష్టవశాత్తూ వాళ్లు "కీ పొజిషన్" లలో నుంచి తోసి వేయబడ్డారు. మా స్టేషన్ డైరెక్టర్ పార్థసారథి నిజంగా స్టేషన్‌కే అంకితమైన వ్యక్తి. ఆయన ఎంతో శ్రమతో ఈ స్టేషన్‌కి ఓ విలువ సంపాదించాలని ప్రయత్నిస్తూంటే, ఆయన క్రింద వున్న వ్యక్తులు అంతే శ్రమ తీసుకుని దాన్ని పాడు చెయ్యాలని ప్రయత్నిస్తూ వుంటారు. మా కార్యాలయంలో మీ రెప్పుడైనా ప్రవేశిస్తే మా మొహాలు జాగ్రత్తగా పరిశీలించి చూడండి. ప్రతివాడి మొహంలోనూ నిరాసక్తత, నిర్లిప్తత – పని పట్ల నిర్లక్ష్యం కనబడ్తాయి. మారుతున్న మంత్రుల ఉపన్యాసాలు వ్రాసీ వ్రాసీ – గ్రామస్తుల కార్యక్రమం రోజుకొకటి కొత్తగా ఆలోచించీ ఆలోచించీ – ఆత్మవంచన చేసుకొనే మావాళ్ళంతా జీవచ్ఛవాల్లా తయారయ్యారు. నిర్ణీతమైన సమయంకన్నా ఎక్కువ కాలం కొత్త విషయాలని శోధించటంలో ఉపయోగించడం వల్ల మావాళ్ళ మెదడులు సారం కోల్పోయిన భూముల్లా తయారయ్యేయి. ఏ క్షణం ఏ తప్పు జరుగుతుందో – పై నుంచి ఎవరికి మెమో వస్తుందో అన్న భయంతో వాళ్ళలో క్రియేటివిటీ తగ్గిపోయింది. మా వ్యవహారాల్లో లంచగొండితనం చాలా గొప్పగా – పైకి లంచం అని తెలియకుండా – సాగుతుంది. ఒక గొప్ప వ్యక్తి చేత రికార్డింగ్ చేయించి, అతడికి తొందరగా చెక్కు అందజెయ్యాలని ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ తొందర పడ్తాడు. చెక్కులు వ్రాసే క్లర్కు తన బావమరిది "పశువులు గడ్డి తినుట" అనే విషయం మీద వ్రాసిన వ్యాసం పది నిముషాల టాక్‌గా ఇమ్మంటాడు. లేకపోతే రాజమండ్రినుంచి వచ్చిన తన బంధువుల పేర్లు ఆ రోజు జనరంజనితో రావాలంటాడు. ఎవర్నీ కాదనటానికి వీల్లేదు. ప్రోగ్రామ్ రికార్డింగ్ జరుగుతూ వుండగా అసిస్టెంట్ డైరెక్టర్‌గారి తాలూకు అని వో పదిమంది పిల్లలతోసహా పట్టుచీరెలు గరగరలాడించుకొంటూ ఎ. సీ. రూమ్‌లోకి వస్తారు. తీసుకొచ్చినవాడు ప్రొఫెసర్ రామన్‌లా అంతా వివరిస్తూ వుంటాడు. ప్రోగ్రాం ఇచ్చేవాళ్ళు మాత్రం ఇదేమీ పట్టనట్టూ ఏకాగ్రతతో తమ పని చేసుకొంటూ పోవాలి. రమ్మంటే ఎక్కణ్ణుంచి వస్తుంది క్వాలిటీ? ప్రోగ్రాంలు తయారుచేసేవాళ్ళు ఇన్ని బాధల్తో వుంటే – వీటిని బ్రాడ్‌కాస్ట్ చేసే ఇంజనీర్లు ఇంకో రకం ఈగోతో బాధపడుతూ వుంటారు. ఆల్ ఇండియా రేడియో తమ భుజాలమీదే వుందని ఇంజనీరింగ్ స్టాఫ్ అనుకొంటూ వుంటారు. స్టేషన్ డైరెక్టర్‌కీ, ఇంజనీర్ ఇన్‌చార్జ్‌కీ ఎవరు గొప్ప అన్న విషయమై అంతర్యుద్ధం జరుగుతూనే వుంటుంది. వీళ్లందరి కన్న గొప్ప వాళ్ళు డ్యూటీఆఫీసర్లు. అసలు రేడియో నుంచి ఏం ప్రసారమవుతుందీ అన్న విషయమే పట్టించుకోరు. కొంత మందికయితే అసలు తెలుగే రాదు. ఒకసారి ఒక తెలుగు కేంద్రం నుంచి ఒక ప్రోగ్రాం వచ్చింది. నిజానికి అది తిరుచ్చి నుంచి రిలే అవుతున్నది. రాత్రి పదయింది. ఆ ప్రోగ్రాం అయిపోయి, మద్రాసు కేంద్రం లైన్లోకి వచ్చింది. శ్రోతలు కోరిన అరవ పాటలు ప్రసారం అవసాగేయి. ఇంత జరుగుతున్నా డ్యూటీ ఆఫీసరు ట్రాన్స్‌మిషన్ ఆపుచెయ్యకుండా వుండిపోయాడు. ఇంతకన్నా ఘోరమైన సంగతి ఇంకొకటి, ఉర్దూ తెలియని డ్యూటీ ఆఫీసర్ వున్నప్పుడు జరిగింది. టేప్ ఒక వైపు ఉర్దూలో బ్రాడ్ కాస్ట్ అవవలసిన మాటరు ఉంది. రెండో వైపు వల్గారిటీ వున్న ఇంకేదో పెర్సనల్ రికార్డింగ్ ఉర్దూలో వుంది. అది ఎలా దాంట్లోకొచ్చిందో తెలీదు. డ్యూటీ ఆఫీసర్ పొరపాటున అది పెట్టాడు. పూర్తిగా అది బ్రాడ్ కాస్ట్ అయింది"–

డాక్టరు ఇబ్బందిగా మొహం పెట్టాడు. నిజానికి అతడు ఆమెతో మాట్లాడదలచుకొన్నది ఇది కాదు. చాలా సులభంగా ఆమెని సినిమాకీ, ఆ తర్వాత డిన్నర్‌కీ ఆహ్వానించవచ్చు అనుకున్నాడు. ఆమె ఈ "డ్రై" సబ్జెక్టు గురించి మాట్లాడడం అతనికి కొంచెం చిరాగ్గా వుంది. తనని ఏడిపించటానికే ఆమె అదంతా మాట్లాడిందని అతడికి తెలీదు. "హెరాల్డ్ రాబిన్స్ ఏవైనా చదివారా!" అని అడిగాడు మాట మార్చడం కోసం.

ఆమెకి నవ్వొచ్చింది. ప్రతీ పురుషుడి గొడవా అదే. అయితే ఎన్నుకొనేదార్లు వేరు. గమ్యం చేరుకోవటానికి. కొంతమంది స్లో. కొంత మందివేగం. చదివేను–ఏం అంది.

"బావుంటాయి కదూ"

"ఏముంది అందులో–?"

"సెక్స్" అని అతడు అదోలా నవ్వి కాలు కొద్దిగా ముందుకు జరిపి– "విజయా– ఐ లవ్యూ" అన్నాడు. ఆమె అతడి వైపు తలెత్తి చూసింది. ఆమెక్కూడా నవ్వొచ్చింది. లవ్....ల...వ్. ఆపదం అతడు వాడకపోయివుంటే ఆమె అతణ్ణి కనికరించి వుండేదేమో. ఆమెని బాగా చిరాకు పెట్టే పదం అదొక్కటే.

"నిజంగా మీరు నను ప్రేమిస్తున్నారా డాక్టర్‌గారూ? కేవలం మీ అనుభవాల జాబితాలో ఓ సంఖ్య చేర్చుకోవటానికి తప్ప-! మన పరిచయమై ఇంకా పాతిక నిమిషాలైనా కాలేదు. ఇంతలోనే 'ప్రేమ' అనేది ఉద్భవించిందంటే ఇదేదో చాలా చౌక అయినదై వుండాలి. మీకు నిజంగా నేనే కావల్సివుంటే-దానికి ప్రేమ అనే ఆత్మవంచన దేనికి-?"

"మీరు చాలా బాగా మాట్లాడారు-నాకళ్ళు ఇప్పుడు తెరుచుకున్నాయి. మిమ్మల్ని మామూలుగా ఊహించినందుకు క్షమించండి. మనం నిజమైన స్నేహితుల్లాగా వుందాం. సాయంత్రం సినిమాకి వెళ్దాం."

"కానీ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్లో రాత్రి తొమ్మిది దాటితే రానివ్వరే-"

"మా ఇంట్లో వుండి పొద్దున్న వెళ్దురుగాని దాని కేముంది"

"మీ ఆవిడ?"

"పుట్టింటికి వెళ్ళింది.

"రాత్రి ఇద్దరమే ఒక ఇంట్లో వుంటే...." ఆమె నవ్వింది". అందులోనూ నాకు మొగవాళ్ళంటే మరీ ఇష్టం."

ఆమె నవ్వుతో ధైర్యం తెచ్చుకొని "అంతకన్నా కావల్సింది ఏముంది" అని హుషారుగా అన్నాడు. ఆమె అతడివైపు జాలిగా, సాలోచనగా చూసి "ఈ సాయంత్రపు స్నేహం రాత్రి సెక్స్‌తో మిళితమై రేప్పొద్దున్నకల్లా ప్రేమగా మారుతుంది కదూ.' అంటూ ఆమె లేచింది. "మూడు విభిన్న పదార్ధాల్ని కలగా పులగం చెయ్యటం నా కిష్టంలేదు డాక్టర్‌గారూ. దేనికైనా ఫీలింగ్ అనేది ఉండాలనేది నా ఉద్దేశ్యం. ఆ ఫీలింగ్ మిమ్మల్ని చూస్తే కనీసం మీ భార్యకైనా కలుగుతుందని నేననుకోను." అని బైటకు వెళ్ళబోయి ఆగి, "మీ ఫీజు" అంది.

"ముప్పై రూపాయలు' హీనమైన కంఠంతో అన్నాడు. ఆమె పర్సులోంచి డబ్బు తీసి అతడి టేబిల్ మీద పెట్టి "దయచేసి ఇంకెవరితోనూ 'నిజమైన' స్నేహం గురించి మాట్లాడకండి" అని సాగిపోయింది.

పాలిపోయిన మొహంతో డాక్టరు ఆ డబ్బువైపు చూస్తూ కూర్చొన్నాడు.

ఆమె రోడ్డుమీద నడుస్తున్నదన్నమాటేగానీ మనసంతా చికాగ్గావుంది. స్నేహం, ప్రేమ అన్న పదాలు ఆమెని బాగా చిరాకు పెడ్తున్నాయి ఈ మధ్య. కాంట్రడిక్షన్ ఎక్కువైంది. గత పది సంవత్సరాలుగా లేదది. (ఆమె వయసు ఇరవై ఎనిమిది) ఆరోజుల్లో ఇది లేదు. మొట్టమొదటి స్నేహితుడు చాలా క్యాజువల్‌గా జీవితంలోనుంచి తప్పుకొన్నాక, ఫ్రస్ట్రేషన్ ఎక్కువైంది. అయితే కథల్లోలాగా-సినిమాల్లోలాగా ఆమె మొదటిసారి "మోసం" చెయ్యబడలేదు. చాలా మామూలుగానే, ఆమె అంగీకారంతోనే అది జరిగి ది. త్రిల్లుకోసం-చదివినదంతా నిజంగా వుంటుందా అన్నది • తెలుసుకోవటం కోసం అది జరగటానికి ఒప్పుకొంది. ఒకసారి జరిగాక చాలా క్యాజువల్‌గా మారింది.


ఆలోచనలతోనే ఆమె ఆఫీసు చేరుకుంది. తన పెర్సనల్ లాకర్ తెరిచి అందులో రిజిస్టర్ లాంటిది తీసింది. అక్షరక్రమంలో అందులో పేర్లున్నాయి. 'ఏ' కింద పద్నాలుగు, 'బి' లో పదహారు,.. ఆమె లెక్కపెట్టింది మొత్తం మూడువందలా ఎనభై ఆరు. మొట్టమొదటి అనుభవపు రోజు చూసింది. తొమ్మిది సంవత్సరాలా రెండు నెలలు... ఇంకో ఎనిమిది నెలల్లో నలభై ఒక్కమంది మొగవాళ్ళతో పరిచయం అవుతే అప్పుడు సగానికిని పదిరోజుల కొకొత్త పరిచయం అవుతుంది.

చాలా పెద్ద ఆవరేజి

ఆమెకి నవ్వొచ్చింది. పాటిన్‌లో పుట్టవలసింది తను....

పుస్తకం లాకర్‌లో పెట్టి తలుపు మూస్తుంటే సమ్మంవగ్గిర అలికిడి అయింది. తలతిప్పి చూస్తే రాధ. విప్పారిన మొహంతో "రావే రాధా. ఈ మధ్య నల్లపూసవైపోయావ్" అన్నది.

**కవితకి కార్టూన్ :**



చినిగిన స్వప్నపు సంచిలో
చితికిన బాష్పం నిలవదు

—తిలక్.

రాధ పెదవులమధ్య చిరునవ్వు అదిమిపెట్టి, నీకో థ్రిల్లింగ్ న్యూస్ చెప్పనా-" అంది.

"నువ్‌కూడా థ్రిల్ గురించే మాట్లాడుతున్నావా-చెప్పు"

"నాకూ ఇక్కడే ఉద్యోగం వచ్చింది-"

"హాయ్" అని జయ చిన్నగా కేకపెట్టి "అసలు ఇంటర్వ్యూ ఎప్పుడు జరిగింది. నీకెవరు ఇన్‌ఫ్లుయన్సు జేసేరు-నాకు తెలియకుండా ఇదంతా ఎలా జరిగింది." అని ప్రశ్నల వర్షం కురిపించింది.

రాధ జరిగిందంతా చెప్పింది.

"పద-పద-పద-ముందు కాంటిన్‌ని పరిచయం చేస్తాను. అక్కడ టిఫిన్ తింటే మరి జన్మలో టిఫిన్ తినబుద్ధి వెయ్యదు. తర్వాత మనవాళ్ళందర్నీ పరిచయం చేస్తాను. అందరూ వాళ్ళవాళ్ళ ఫీల్డుల్లో చాలా గొప్పవాళ్ళు-కానీ వాతావరణం వాళ్ళని మన్నుతిన్న పాముల్లా చేసింది."

ఇద్దరూ కాంటిన్ చేరుకొన్నారు. కాఫీ తాగుతూంటే ఓ వ్యక్తి ఎదురుగా రావటం చూసి, విజయ రాధవైపు తిరిగి, "పరిచయాలు ఇక్కణ్ణుంచే మొదలుపెడ్తాను-" అని తిరిగి-"నా స్నేహితురాలు రాధ. ఈరోజే జాయినయింది" అంది.

"హౌ ఆర్యూ" అంటూ చేయి సాచేడు.

జయ అన్నది "వంటికి పూలపూల షర్టు-మొహంమీదెప్పుడూ నవ్వు-చేతిలో స్కూటరు. ఇతడి పేరు కృష్ణ-తాండవకృష్ణ."

రాధ బెదిరిపోయి, రెండుచేతులూ జోడించింది.

"మా మేనకోడలు సుమిత్ర మీకు తెలుసాండీ" రాధని అడిగేడు కృష్ణ నవ్వుతూ. రాధ మాట్లాడలేదు. జయ ఇద్దరివైపూ ఆశ్చర్యంగా చూసింది. అతడు వెళ్ళిపోయాక "నీకు తెల్సా ఈ అబ్బాయి" అని అడిగింది-జయ.

"తెల్సు."


"ఎలా?"

"ఓ రోడ్‌సైడ్ రోమియో."

o o o o

రాధ జాయినయి అప్పటికి నాల్గు నెలలయింది. ఆమె చదివింది వుమెన్స్ కాలేజీలో, సాధారణంగా బిడియస్తురాలవటంచేత ఆమెకి నలుగుర్లో

కవితకి కార్టూన్ :




వలపెరుంగక బ్రతికి క కి మురిపే కంటే
వలచి విఫలమొంది విలపి ప మేలురా !

— బసవరాజు అప్పారావు.

కలిసిమెలిసి తిరగటం అలవాటు కాలే . ఇప్పుడు ఇంతమంది మొగవాళ్ళ మధ్య పనిచెయ్యటం కొంచెం కష్టంగా వుంది ఆమెకి. అయితే చాలాకాలం నుంచీ అనుభవిస్తున్న బీదరికపు కష్టా , కొద్దికొద్దిగా డబ్బువల్ల పరిష్కారం అవుతూ రావటంతో ఆమె కొత్త ఉ హాన్ని పుంజుకొంటూంది.

ఆమెకి రేడియో సెషన్ నచ్చి .

దేశం మొత్తంమీద పంక్చు లిటీకి అగ్రతాంబూలం ఇచ్చేది ఆ కార్యాలయం ఒకటే. జనం ఆం వాచీలుకూడా దాని ప్రసారాలబట్టే మార్చుకొంటారు. రేడియోలో అంత ఒక పద్ధతి ప్రకారం జరుగుతుంది. ప్రతిరోజూ పదింటికి ప్రోగ్రామ్ గ్జిక్యూటివ్ లందరూ ఒక గంటసేపు మీటింగ్ జరిపి, ఆ క్రితంరోజు జరి న ప్రసారాల విషయమై చర్చించు కొంటారు. వాటిని ఇంకా ఎలా బాగు ర్చాలా అని ఆలోచిస్తారు. లావుగా బొద్దుగా వుండే టేప్స్ లైబ్రేరియన్ కల్పనాచక్రవర్తి, తెలుగు స్క్రిప్ట్ రైటర్ అశోక్, అనౌన్సర్ రాఘవా మెకి నచ్చారు.

జనరంజనిలాటివి ప్రసారంచే కమర్షియల్ బ్రాడ్‌కాస్టింగ్ సెక్షన్ ఆఫీసూ-పాటకి పాటకి మధ్య టింగ్ ంగ్‌మని కొట్టటం, అక్క వ్యక్తులూ, ఆమెకి గమ్మత్తుగా కనిపించసాగారు.

వీటన్నిటిమధ్యా ఆమెని కలవ రుస్తున్నది కృష్ణ. ఆమె ఎక్కడుంటే అక్కడికి ఏదో ఒక పని కల్పిం కొని వచ్చేవాడు. పలకరించేవాడు. అతడిని కాదనటానికి ఆమె సంస్కా ఆడ్డువచ్చేది. అతడేమీ అందవిహీనుడు కాదు. మంచి జీతంకూడా వస్తు న్నది. అయితే అతడికి స్త్రీపట్ల అంత గౌరవం లేదు. ప్రతిదాన్నీ తేలిగ్గా తీస కొంటాడు. జీతం అంతా మొదటి పది రోజుల్లోనే ఖర్చు పెట్టేసి అందరి దగ్గి అప్పులు చేస్తూ వుంటా . చాలా మంది అతడి స్నేహంకోసం పాకులా టం ఆమె గమనించింది.

చిత్రమేమీ లేదు. ఎప్పుడూ హుషారుగా మాట్లాడటం తన్ను దారాళ ా ఖర్చుపెట్టటం దానికి కారణాలనుకొంటూ వుండేది. అయితే ఎప్పుడూ గ రంగా వుండే అసిస్టెంట్ న్యూస్ ఎడిటర్ సుషమా పాటిల్ కూడా అత కో స్నేహాన్ని కోరటం ఆమెకి ఆశ్చర్యంగా వుండేది. అయితే రాధ చేరినతరా త అతడికి మిగతా విషయాలన్నిటి మీదా శ్రద్ధ తగ్గింది. ఈ విషయాన్ని జయ కూడా గమనించింది.

"ఏమిటి నీ మీద కృష్ణ అంత శ్రద్ధ చూపిస్తున్నాడు" అన్నది జయ.

"నాకేం తెలుసు - ?"

"అంటే - శ్రద్ధ చూపిస్తున్నాడనే తెలీదా - ఎందుకు చూపిస్తున్నాడో తెలీదా !"

రాధ మొహం ఎర్రగ్గా కంది పోయింది. "నా కేమీ తెలీదు. అసలిలాటివి యిష్టం లేదు కూడా" అన్నది.

"పదహారేళ్ళ అమ్మాయిలా మాట్లాడక. ఇరవై రెండేళ్ళ వయసులో నువ్విలా మాట్లాడితే అది గిల్టీకాన్షన్‌నెస్ అవుతుంది."

"నేను మానసికంగా ఎదగలేదేమో. అందుకు నేను సిగ్గుపడుతున్నాను. కానీ ఏం చెయ్యను. సమస్య మనిషిని నొక్కి పెడుతుంది కదా." అంది రాధ. కొన్ని నెలల క్రితపు తన జీవితాన్ని తల్చుకొని ఆమె కంట గిర్రున నీళ్ళు తిరిగేయి. అది గమనించి జయ విచలితురాలై "ఐయామ్ సారీ" అంది. అయినా రాధ ఆ మూడ్‌లోనే వుండటం గమనించి, మాట మారుస్తూ ఆమెని మామూలుగా చేయటానికి "నీకూ నాకూ తేడా ఏంటో తెల్సా" అని అడిగింది.

"ఏమిటి ?"

"చెప్పు"

"నాకు తెలీదు"

"నిన్ను మొదటి రాత్రి గదిలోకి పంపిస్తూ మీ బామ్మ "ఒసే రాధా-అబ్బాయి ఏం చేసినా బెదిరిపోకు" అంటుంది. అదే నాకు బామ్ముంటూ వుంటే రాత్రి గదిలోకి పంపిస్తూ "ఒసే జయా - అబ్బాయిని బెదరకొట్టెయ్యకే" అంటుంది. అంతే తేడా."

రాధ ఫక్కున నవ్వింది.

"హమ్మయ్య. నవ్వేవు కదా"

అంతలో మెసెంజర్ వచ్చి ఒక కవర్ యిచ్చాడు - జయని కో ఆర్డినేటర్ కింద అసిస్టెంటుగా వేస్తున్నట్టు.

"కంగ్రాట్స్" అంది రాధ. కో - ఆర్డినేషన్‌లో అంత ఎక్కువ పని వుండదు. జయలాటి వాళ్ళకి మరీ మంచిది.

"ఈ సెక్షన్‌లో నేనొక రహస్యాన్ని ఛేదించదల్చుకొన్నాను"

"ఏమిటి" అడిగింది రాధ.

"ఈ సెక్షన్ ఛీఫ్ విజయ ప్రకాష్ తెల్సుగా"

"కథలూ అవీ రాస్తారు ఆయనేగా"

"ఆయనే. ఈ సెక్షన్‌లోనే సరళా శంకర్ అనే నలభై ఏళ్ళ రచయిత్రి వుంది. ఆమె నవలలు వుంఖాను పుంఖాలుగా యీ మధ్య వెలువడుతున్నాయి. చూసేవుగా. జనాలు అనుకోవట ఏమిటంటే సదరు ప్రకాష్ గారు ఈమె సేవలకు ముగ్ధుడై తన రచనల్ని ఆమె పేరుతో పంపుతున్నాడని. ఆ విషయం కనుక్కోవాలి."

"వాళ్ళ విషయం మన కెందుకు పోనిద్దూ"

అంతలో ఎవరో కనబడటంతో జయ అటు వెళ్ళింది. రాధ కూడా సీటు కట్టేసి బస్ స్టాఫ్ వైపు నడిచింది,

సాయంత్రం అయిదున్నర కావొస్తుంది. ఏప్రిల్ నెల కావటంతో అందులో పగటి ఎండ తాలూకు శ్రమని సాయంత్రపు గాలులు చల్లారుస్తున్నాయి.

"నమస్తే"

ఆమె ఉలిక్కిపడి తలెత్తి చూస్తే తాండవ కృష్ణ. ఆమె కళ్ళల్లో బెదురు స్పష్టంగా కనిపించింది. తడబాటుతో "నమస్తే" అంది.

"ఇంటికేనా"

"ఊఁ"

"అప్పుడే ఇంటికెళ్లి ఏం చేస్తారు - రండి కొంచెం కాఫీ తాగుదాం"

ఆమె తల వంచుకొని మరింత వడివడిగా నడుస్తూ "సారీ" అంది. అతడు వదిలి పెట్టలేదు. వెనుకే వస్తూ "చూడండి మీరు అనవసరంగా నన్ను చూసి భయపడుతున్నారు. కేవలం మీతో మాట్లాడటం కోసమే నేనిలా రమ్మంటున్నాను" అన్నాడు.

ఆమెనో రకమైన ఉద్విగ్నత ఆవరించింది. ఏమనుకుంటున్నారు వీళ్ళంతా తనని చూసి? ఏ సొంత అభిప్రాయాలు లేనిదాన్లాగా, ఎటు తిప్పితే అటు తిరిగే మర బొమ్మలా కనబడుతోందా తను? చెప్పెయ్యాలి తన ఫీలింగ్స్ అన్నీ! ఏం? తన మనసులో భావాలు స్పష్టంగా చెప్పగలిగే శక్తి తనకు లేదా -

ఆమె తలెత్తి "ఏం చెప్పదల్చుకున్నారు మీరు - మాట్లాడండి" అన్నది.

ఆమె అంత చప్పున అలా అడగడంతో అతడు కొంచెం తడబడ్డాడు. ఏం మాట్లాడాలో తెలియలేదు. ఆ మౌనంతో ఆమెకి మరింత ధైర్యం వచ్చింది. "చెప్పరేం" అంది

"ఇలా నిలదీసి 'మాట్లాడండి' అంటే నేనేం మాట్లాడను? ఒకటి మాత్రం నిజం. మీరంటే నాకెంతో యిష్టం."

"ఎందుకు"

"మీరు చాలా తక్కువ మాట్లాడతారు కాబట్టి - మీ పనేదో మీరు చూసుకుంటారు కాబట్టి - ఎప్పుడూ ఒక్క జడే వేసుకుంటారు కాబట్టి - ఎప్పుడూ హాఫ్‌వాయిల్ చీరెలే కట్టుకొంటారు కాబట్టి - ఇలా చెప్పుకుంటూ పోతే చాలా వుంది రాధ గారూ. అన్నీ కలుపుతే ఒకే పదం - 'లైక్'. ఐ లైక్ యూ. అందుకే మీతో మాట్లాడాలనీ, స్నేహం పెంచుకోవాలనీ అనుకొంటూ వుంటాను."

"నేనలా అనుకోను" అంది రాధ. "నాకు మాట్లాడటం - మనసులో భావాలు వెలిబుచ్చటం సరిగ్గా రాదు. ఏదైనా తప్పుగా మాట్లాడితే క్షమించండి. ఒక కామన్ అభిరుచి వున్న విషయాలు మాట్లాడుకోవటానికీ, పరస్పర అభిప్రాయాలు తెలుసుకోవటానికీ స్నేహం అవసరమే. కానీ ఆ స్నేహం స్వజాతి అయితే బావుంటుందని నా వుద్దేశ్యం. ఒంటి జెడా, హాఫ్‌వాయిలూ, నచ్చటం - ... ఉహూ - నా కెలా చెప్పాలో తెలియటం లేదు. మానసికంగా పవిత్రంగా వుండడం నాకు యిష్టం. ఒకబ్బాయితో, స్నేహం చేస్తేనే పవిత్రత పోతుందా అని మీరనొచ్చు. కానీ నేను చిన్న తనం నుంచీ అదే వాతావరణంలో పెరిగాను కృష్ణ గారూ. నన్ను క్షమించండి. స్నేహం అనేది చాలా మామూలు పదం - ప్రేమ అనేది చాలా గొప్పపదం. అయితే ఆ స్నేహమూ - ఆ ప్రేమా అంతా నా ఒకే ఒక స్నేహితుడు - నాథ రతోనే చేయదల్చుకొన్నాను. నా ఉద్దేశ్యంలో ప్రేమ పెళ్లితోనే ప్రారంభం అవుతుందని, అంతకు ముందు దంకా ఆకర్షణ మాత్రమే, స్నేహం పేరిట ఆ ఆకర్షణలో పడటం నా కిష్టం లేదు."

కళా విహీనమైన మొహంతో "మిమ్మల్ని చేసుకోబోయే వాడు చాలా అదృష్టవంతుడు" అన్నాడు.


"నన్ను చేసుకోవటం వల్ల ఆర్థికంగానూ, ఇంకే విధంగానూ సుఖపడని వాళ్లే కనీసం యీ విషయంలోనైనా అదృష్టవంతుడని కానివ్వండి."

"నేను వెళ్ళొస్తాను"

"మంచిది కృష్ణగారూ, నన్ను క్షమించండి."

ఆమె ముందుకు సాగిపోయింది. కృష్ణ వెనుదిరిగాడు.

కవితకి కార్టూన్




ఓ భోగందానా ! నీవు
సంఘానికి వేస్టు పేపరు బొక్కటువా ? —— పతా...

వాళ్లకి వంద గజాల దూరంలో ఒక వ్యక్తి కారులో కూర్చొని వున్నాడనీ - ఎత్తి వున్న - కూలింగ్ గ్లాసెస్ వెనుక నుంచి బైనాక్యులర్స్‌తో తననే గమనిస్తున్నాడనీ కృష్ణకి తెలీదు.

కృష్ణ స్కూటర్ వెనుకే ఆ కారూ కదిలింది.

సాయంత్రం ఆరున్నర కావొస్తూంది.

అతడి మనసు చికాకుగా వుంది. ఇంటికి వెళ్ళబుద్ధి కాలేదు. స్కూటర్ బార్‌వైపు పోనిచ్చాడు. అతడికి తాగుడు పెద్దగా అలవాటు లేదు. కానీ ఆ సాయంత్రం అతడికెందుకో బాగా తాగాలనిపించింది. అతడి కున్న వ్యసనం ఒక్కటే. స్త్రీ! స్వతహాగా అందగాడు. ఒంటరి వాడు. డబ్బు ధారాళంగా ఖర్చు చేస్తాడు. అటువంటివాడికి స్త్రీ అంటే తేలిక అభిప్రాయం వుండటంలో ఆశ్చర్యం లేదు. అతడి చుట్టూఅటువంటి స్త్రీలు చేరడం దురదృష్టం.

చిప్స్‌తో పాటు ఒక పెగ్ విస్కీకి ఆర్డరిచ్చి అతడు కుర్చీవెనక్కి వాలి కూర్చున్నాడు. ఒకమ్మాయి అతడితో ఆ విధంగా మాట్లాడటం మొదటిసారి. బ్రెయిన్‌వాష్ జరిగినట్టుంది. ఆమె మాటల్లో ఎక్కడో లాజిక్ కనబడుతూంది. అయితే అంతకన్నా ఎక్కువగా ఏదో తెలియని కసి పెరిగిపోతోంది.

అంతలో వెయిటర్ వచ్చాడు. గ్లాసూ చిప్సూ పెట్టి వెళ్లిపోయాడు. సోడా పోసుకొని, నోటి దగ్గిర పెట్టుకోబోతూంటే ఒక వ్యక్తి అతడి దగ్గరికి వచ్చాడు.

"మీ కభ్యంతరం లేక పోతే నేనిక్కడ కూర్చోవచ్చా"

"ష్యూర్" అన్నాడు కృష్ణ.

"నా పేరు రాముడు - పరశురాముడు"

o o o o

అర గంటలో ఇద్దరూ ఆత్మీయులయ్యారు. తాండవకృష్ణ పరశురాముడ్ని అన్ని విధాలా తన గురువుగా వప్పేసుకున్నాడు. అంతే కాదు అన్ని రంగాల్లో అన్ని తెలివి తేటలున్న వాడు ఈ సామాన్యమైన కారు

గావటం, అదీ తన టేబిల్‌లోనే కూర్చోవటం తన అదృష్టంగా భావించేడు. అప్పటికి మూడో పెగ్ తాగుతూ వుండబట్టి, మరింత ఆత్మీయతతో తన పెర్సనల్ అనుభవాలూ, ప్రస్తుతం అనుభవిస్తున్న బాధా అంతా వివరంగా చెప్పేశాడు.

"పేమ పెళ్లితోనే ఆవిడకి మొదలవుతుందట గురూ గారూ, అంత వరకూ ఆవిడగారు అసలు మగవాడి వైపు కన్నెత్తి కూడా చూడరట. నేను చాలా మంచిమనసుతో స్నేహం చేద్దామనుకొంటే, ఆ స్నేహం కూడా భర్తతోనే చేస్తుందట. దీని కన్నా చెప్పుతో కొట్టినా బాధపడి వుండే వాణ్ణి కాను. నవ్వుతూనే ఘోరంగా దెబ్బ తీసింది."

"ఆవిడ అన్నదాన్లో తప్పే కనపడలేదే –" అన్నాడు పరశురాముడు. నిజానికి అనటంలో అతడి వుద్దేశ్యం, కృష్ణని మరింత కవ్వించటమే. డిఫెన్స్ ఆడుతున్నకొద్దీ అవతలి వ్యక్తి అఫెన్సివ్ అయి పోతాడు.

"తప్పో తప్పున్నరా - అసలామె వుద్దేశ్యం ఏమిటి? ఒరే వెధవా - నీ కసలు స్నేహం అంటే తెలీదు. ప్రేమంటే అంత కన్నా తెలీదు – నీదంతా సెక్స్‌మయం అని, అంతేగా."

పరశురాముడు మాట్లాడలేదు. ఒక క్షణం ఏదో ఆలోచిస్తున్నట్టు కళ్ళు మూసుకొనే జేబులోంచి చుట్టతీసి వెలిగించాడు. తరువాత యిపుడు వేల్తో గెడ్డం రాసుకొంటూ కృష్ణతో అన్నాడు.

"అనుభవిస్తే అటువంటి అమ్మాయినే అనుభవించాలి. లేకపోతే వెధవ జీవితం ఎందుకూ - "

"కరెక్టుగా చెప్పారు గురూ గారూ."

"అంతా సిన్సియర్‌గా ప్రేమించే అమ్మాయి నిజంగా ప్రేమించటం మొదలు పెడ్తే ఆ ప్రేమ ఉప్పెనలా పొంగి వస్తుంది. అలాంటి వాళ్ళు శారీరకంగా యిచ్చే ఆనందం మామూలు సంగీతం పూవులివ్వలేవు." అన్నాడు పరశురాముడు సాలోచనగా – "అలాంటి అనుభవం ఒకటి చాలు జీవితం మొత్తానికి - "

ఎగ్జైట్‌మెంట్‌తో కృష్ణ కుర్చీలో సగం లేచి. "సరిగ్గా నేనూ అదే అనుకుంటున్నాను గురూ గారూ. అబ్బ! నిజంగా అలాంటి అమ్మాయి ప్రేమని ఆస్వాదించటం కంటే మొగవాడికి ఏం కావాలి?" అన్నాడు.

పరశురాముడు మాట్లాడలేదు. మళ్ళీ చుట్ట పీలుస్తూ కళ్లు మూసుకొన్నాడు. కృష్ణకి మాత్రం ఒక ముసలివాడు తన స్థాయికి దిగి ఆలోచించటం భలే థ్రిల్లింగ్‌గా వుంది. పరశురాముడు చుట్ట నుసి జాగ్రత్తగా అష్ట్రేలోవేస్తూ" ఆ అమ్మాయి మాటలు బట్టి ప్రేమ పేరుతో ఆమెని కన్విన్స్ చేయటం కష్టమని తోస్తూంది. నువ్వో రెండు సంవత్సరాలు కష్టపడ్డా ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోకుండా ముట్టుకోలేవు, అవునన్నట్టూ తనని నువ్వెందుకు పెళ్లి చేసుకోకూడదూ?"

"అలా పెళ్ళి చేసుకొనేటట్టయితే ఈ గొడవలన్నీదేనికి స్వామీ:"

"పెళ్ళి అనేది అంత ఘోరమైన – భయంకరమైన విషయమా – ".

"కాదా -"

"ఏం కాదు. ఒక పెద్ద బోర్డూ _ పెయింటూ "రిజిస్టర్ ఆఫీసు" అని వ్రాయటానికి ఒక బ్రెష్షూ, మనుష్యులు ఒకరిద్దరూ వుంటే చాలు".

○ ○ ○ ○

"అది బామ్మగారూ విషయం. నాకా ఎవరూ లేరు. రాధ గారికి మీరు తప్ప ఎవరూ లేరు. ఆకాశమంత పందిరి వేసి చేసుకోగల స్తోమత ఇద్దరికీ లేదు. నాకు రాధ గారంటే ఇష్టం. మీ అమ్మాయిని మీరు కనుక్కోండి - మీరే కనుక్కోండి. ఈ కాలం ప్రేమల మీద నాకు నమ్మకం లేదు. మీరు సరేనంటే ఏర్పాట్లు చేసుకొందాం. చేసుకుందాం అని ఎందుకంటున్నా నంటే, మనకి మాత్రం ఎవరున్నారు. చెప్పండి? మనం మనం చేసుకోవల్సిందేగా. నన్ను చూసేరు గారు. వివరాలన్నీ చెప్పాను. ఇక మీ యిష్టం."

బామ్మ ఆనందంతో తబ్బిబ్బవుతూ "అదేమిటి నాయనా – అసలు మేమే మా గురించి యింత చెప్పుకోవాలి. అటువంటిది నువ్వు అడుగుతున్నా వంటే నాకు అసలు నోట మాటే రావటం లేదు. ఇంకో అర గంటలో అది వస్తుంది నాయనా. రాగానే అడుగుతాను. అయినా అడగటానికేముందిలే. నీ లాంటి అబ్బాయిని ఎవరైనా కళ్ళ కద్దుకొని చేసుకొంటారు."

– కృష్ణ వెళ్లిపోయిన అరగంటకి రాధ వచ్చింది. ఆ రాత్రి బామ్మ విషయాన్ని కదిపింది.

"అబ్బాయి చాలా బావున్నాడే. నమ్రతగా వున్నాడు. ఎంతో వినయంగా మాట్లాడాడు. అతడు చేసుకుంటానని రావటం మన అదృష్టం".

రాధకి మధ్యాహ్నం టేపుల మధ్య అతడు పెట్టి యిచ్చిన వుత్తరం జ్ఞాపకం వచ్చింది.

"రాధ గారూ –

మనిషిని అనుభవం ప్రభావితం చేస్తుందని నేను ఎక్కడో చదివాను. ఆ రోజు మీరన్న మాటలు యింకా నా చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. నిజమే. నిజమైన స్నేహం నిజమైన ప్రేమ – ఇవి లేకుండా కేవలం ఎండమావుల చుట్టూ తిరగటం అవివేకం. ఈ ఆలోచన కలిగేక నాకు నా జీవితం మీద విరక్తి పుట్టింది. నా కొత్త జీవితానికి మీరు సాయం చేయరూ– కృష్ణ"

"ఏమే, నేను చెప్పేది అసలు వింటున్నావా" అన్నమాటలకి ఉలిక్కిపడి తేరుకొని, నవ్వి - సర్లే బామ్మా. నీ మాట నేనెప్పుడు కాదనన్నాను" అంది రాధ.

## 6

రేడియో స్టేషన్‌లో పని చేసే వాళ్ళే కాక, కాంట్రాక్టు ఆర్టిస్టులు అని కొంత మంది వుంటారు వీళ్ళజీవితం దిన దిన గండంలా వుంటుంది.

ఏ క్షణానపడితే ఆ క్షణాన కారణం చెప్పకుండా వీళ్ళని తీసెయొచ్చు. రేడియో స్టేషను పుట్టిన గత ముప్పయేళ్లుగా వీళ్ళకు జీతాలే గానీ, డి. య్యే. డి. పి. లు లేవు. అంతే కాదు ఈ కాంట్రాక్టు ఆర్టిస్టులు ఎంత సేపు పని చేసినా ఓవర్‌టైం రాదు. 1961 లో శ్రీమతి ఇందిరా గాంధీ స్వయంగా కల్పించుకొని కొన్ని సంస్కరణలు చేసినా యింకా పరిస్థితి పూర్తిగా బాగుపడలేదు. ఒక న్యూస్ రీడర్ జీవితాంతం న్యూస్ రీడర్ గానే వుంటాడు. ఇంక్రిమెంట్లు (కొంత కాలానికి అవీ ఆగిపోతాయి) తప్ప యింకేమీ వుండవు. సంవత్సరానికి యాభై, అరవై లక్షలు ఖర్చు పెట్టే ఒక కేంద్రం అందులో పని చేస్తున్న ఇరవై మంది ఉద్యోగస్తులకి మంచి జీతం యివ్వటానికి తటపటా యిస్తూంది. అయిదు కోట్ల రూపాయల లాభాలు కమర్షియల్ బ్రాడ్‌కాస్ట్ ద్వారా వస్తున్నా స్టాఫ్‌కి బోనస్ లేదు. ఇంత పెద్దసంస్థలో ఇన్ని రేడియో కేంద్రాలు నిర్విరామంగా పని చేస్తున్నా అన్ని రేడియో స్టేషన్లలోనూ కలిపి, మొత్తం మీద మూడు వేల మంది మాత్రమే ఆర్టిస్టులున్నారంటే ఎంత శ్రమతో వాళ్ల పనిచేస్తున్నారో అర్థ మవుతుంది. వీళ్ళకు ఫామిలీ పెన్షన్ లేదు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ లేవు.

ఆల్ ఇండియా రేడియోకి హాలిడే లేదు. పండుగ రోజుల్లో మరింత ఎక్కువ పని చెయ్యాలి. ప్రొద్దున అని లేదు, రాత్రని లేదు. వాన లేదు - తుఫాను అని లేదు. పని. పని. పని. గుర్తింపు లేని పని.

"ఆగస్టు 1973 లో ఆల్ ఇండియా స్టాఫ్ ఆర్టిస్టుల యూనియన్ ఆనివర్సరీ సెలబ్రేషన్స్ జరిగినయ్. తమ కోర్కెలని మానేజ్‌మెంట్‌కి విన్నవించారు. ఫలితం దక్కలేదు.. సంవత్సరాలు గడుస్తున్నాయి. యూనియన్ సహనం నశించింది. నేషనల్ ఎగ్జిక్యూటివ్ రంగంలోకి వచ్చింది.

నిరాశా దినంగా, 24 మే న స్ట్రయిక్ చేస్తున్నట్టు నోటీసు పంపేరు

పరిస్థితిని అదుపులో వుంచవలసిన బాధ్యత పార్థసారధి మీద పడింది

అంతకు పదిహేను రోజుల ముందే యింకో సంఘటన జరిగింది.

ఉదయం 8.20 రీజనల్ న్యూస్ రావాలి. దీని గురించి అంతకు ఒక గంట ముందే అంటే 7.30 కి ముగ్గురు ఎడిటర్లు టెలిగ్రామ్‌లు టెలిప్రింటర్లు, టెలిఫోను కాల్సు – అన్నింట్లోనూ వచ్చిన వార్తల్ని సమీకరించి ఫైనలైజేషన్ కోసం అసిస్టెంటు న్యూస్ ఎడిటర్‌కి పంపుతారు. ఆ తర్వాత న్యూస్ రీడర్ దాన్ని చదువుతాడు. ప్రసారం అయ్యే ప్రతి విషయాన్నీ, చివరికి "ఆకాశవాణి...." అన్నది కూడా కాగితం మీద వ్రాసుకొనే చదవాలి. (చాలా మంది యిది చెయ్యరు).

రేడియో స్టేషన్ .. తెల్లవారు జామున 4.30 కి – ఇంజనీర్లు రావటంతో మేల్కొంటుంది. సుమారు ఇరవై మంది వచ్చి పని ప్రారంభిస్తారు. మొదట గడియారాలన్నీ కరెక్ట్ టైమ్ చూపిస్తున్నాయా లేదా అన్న విషయం చెక్ చేస్తారు. తరువాత కేబుల్సు, ఊరిబైట వున్న రిసీవింగు సెంటర్ – షార్ట్‌వేవ్, మీడియమ్ వేవ్ పరీక్ష చేయబడ్తాయి. ఇద్దరు డ్యూటీ ఆఫీసర్లు పనిలోకి వస్తారు. ప్రతి రోజూ అయిదున్నరకి అసిస్టెంట్ స్టేషన్ డైరెక్టర్ తన ఇంటి నుంచి (అలారం పెట్టుకుని లేచి) రేడియో స్టేషన్‌కి ఫోన్ చేసి, అంతా సవ్యంగా ప్రారంభం అవుతుందా లేదా, డ్యూటీ ఆఫీసర్లు వచ్చారా లేదా అన్న విషయం కనుక్కుంటూ వుంటాడు. అలా రాక పోతే వెంటనే స్టేషన్ డైరెక్టరే వెళ్ళి కార్యక్రమాన్ని మొదలు పెట్టిన సంఘటనలు కూడా లేక పోలేదు. (తెలుగులో కూడా యిలా ఒక సారి జరిగింది.)

స్టూడియో కంట్రోల్ రూం నిజంగా ఒక సాలెగూడులా వుంటుంది. రకరకాల ప్రోగ్రాంలు, మైక్రోఫోన్లు యిక్కడ కంట్రోల్ చేయబడ్తాయి. ఇక్కడ నుంచే టెలిఫోన్ లైన్ల ద్వారా ఎన్నో మైళ్ళ దూరాన వున్న ట్రాన్స్‌మిటర్స్‌కు సరఫరా చేయబడ్తాయి. కంట్రోల్ రూం ఇంజనీర్ దాదాపు ప్రతి రోజూ అష్టావధానం చేస్తూ వుంటాడు. ఒక చిన్న స్విచ్ పొరపాటున నొక్కినా, ఒక స్విచ్ పొరపాటున తిప్పినా, ఒక టేప్ ఆలస్యంగా ప్రారంభించినా అయోమయం తప్పదు.

నాటకం రికార్డ్ చేయటానికి కావలసినంత శ్రద్ధ తీసుకొనే ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్‌లు చాలా తక్కువ. తెలుగు డ్రామా ప్రెడ్యూసర్ రాఘవరావ్ అటువంటి కోవకు చెందిన వాడే. సినిమా వాళ్ళతో తిరగటం, తాగుడు లాంటి అన్ని వ్యసనాలూ వున్న ఆ వ్యక్తి కేవలం ప్రోగ్రాంకి ఒక రోజు ముందు, కావల్సిన "జనాన్ని" పోగుచేసి అయిందనిపిస్తాడు. నాటకపు ఆడిషన్‌లో ఎన్నికకాకుండా, సంవత్సరాల తరబడి ఛాన్సు రాక ఎదురుచూసే నటులు అనేక మంది.

అయితే రాఘవరావు నిర్వహిస్తున్న పని కూడా తక్కువదేమీ కాదు. సంవత్సరానికి పన్నెండు వందల స్క్రిప్టులు చదివి ఎన్నిక చేయాలి. స్క్రిప్టులలోంచి వ్యాపార సంబంధమైన వస్తువుల్ని తొలిగించాలి (చాలా మంది రేడియో రచయితలకి హార్లిక్స్, సర్ఫు లాటి పేర్లు వాడకూడదని తెలీదు).

ఆ రోజు ఆ కేంద్రం నుంచి ఒక నాటకం ప్రసారం కావాల్సివుంది. పేరున్న రచయితే అవటం వల్ల స్క్రిప్టు విషయంలో ప్రెడ్యూసర్ కొంచం అజాగ్రత్తగా వున్నాడు. అందులో వెనుకబడిన జాతి అని వాడవలసిన చోట "నీచ జాతి" అన్న పదం పడింది. అలాగే ప్రసారమయి లక్షలాది శ్రోతలకి చేరుకొంది. ఇది జరిగిన పది రోజులకి అసెంబ్లీలో యీ విషయం చర్చకొచ్చింది. అలా ఇది మా రేడియో కేంద్రానికి సంబంధించినదైనా సరే – అసెంబ్లీలో క్షమాపణ చెప్పుకోవలసిందే అన్నారు.


స్టేషన్ ముఖ్య అధికారిగా క్షమాపణ చెప్పుకొమ్మని యూనియన్ మినిస్ట్రీనుంచి డైరెక్టర్ జనరల్‌ద్వారా పార్థసారథికి ఉత్తర్వు వచ్చింది. అతనికిది రెండోదెబ్బ.

వచ్చినప్పుడు అన్నివైపులనుంచీ కష్టాలు పంచుకొస్తాయంటారు. అతడి విషయంలో అలాగే జరిగింది.

పార్థసారథి పని ఇరకాటంలో పడింది. ఒకవైపు స్ట్రైకు, ఇంకో వైపు అసెంబ్లీలో క్షమాపణ చెప్పుకోవటం.

కష్టాల్లోనే మొగవాడు ఒంటరితనం ఫీలవుతాడు.

**కవితకి కార్టూన్:**



నాకు అందినది నాది!
నాకు అందనిది మనది!! —— కాశీ జే.

"...ఎలావుంది మీసెక్షను" అని అడిగాడు నడుస్తూ పార్థసారథి జయకి అతడి వేగాన్ని అందుకోవటం కష్టంగా వుంది. తొందర తొందరగా నడుస్తూ "బానేవుంది సార్" అన్నది.

మెయిన్ బిల్డింగ్ పక్కనే అశోకవృక్షాలు, దూరంగా నాటకరూమ్ పక్కనే ఎక్చేంజి-దాటి లోపలికివస్తే రికార్డింగ్ రూమ్స్-డ్యూటీ ఆఫీసర్ రూమ్-పక్కనే అసిస్టెంట్ సేషన్ డైరెక్టర్ రూము.

పార్థసారథి మౌనంగా తన గదివైపు నడుస్తున్నాడు. అతడితోపాటే వెళ్తున్న జయ కొద్దిగా తటపటాయింపుతో 'సర్' అన్నది. అతడు ఆగి ఏమిటన్నట్టు చూసేడు. ఆమె అతగనా వద్దా అన్నట్టు సంశయిస్తూ, ఇంగ్లీషులో "ఈమధ్య మీరు అదోలా వుంటున్నారు" అన్నది.

ఇంకేదో ప్రశ్న ఆశించిన సారథి-అకస్మాత్తుగా తన విషయం-అదీ తనకింద పనిచేసే ఉద్యోగినుంచి వచ్చేసరికి తెల్లబోయేడు. అంతలోనే ఆ ప్రశ్న అర్థమయి, అందులో వాస్తవం ఉండటంచేత. అదీగాక ఆ ప్రశ్న ఒక స్త్రీ అడగటంచేత, ఎన్నాళ్ళనుంచో మనసు ఫీలవుతున్న 'వాక్యూమ్' స్పందించి-మళ్ళీ తన పొజిషన్ గుర్తుకొచ్చి మామూలుగా అయిపోయి, 'ఏమీ లేదే-' అన్నాడు. క్షణంలో వెయ్యోవవంతు సేపు అతడి మొహంలో కదలాడిన భావాల్ని గుర్తించలేని చిన్నపిల్ల కాదు ఆమె. అయినా మరి దాన్నిగురించి రెట్టించలేదు. అయితే సారథే అదోలాటి గిల్టీ ఫీలయ్యాడు. అతడి ముప్పైఏడేళ్ళ జీవితంలో 'ఏం అదోలా వున్నావ్' అని ఎవరూ అడిగిన పాపాన పోలేదు. అతడి కెందుకో తన రూమ్‌లోకి వెంటనే వెళ్ళిపోయి, మామూలుగా పని ప్రారంభించ బుద్ధికాలేదు. తన రూమ్ దాటి ముందుకు సాగేడు. అక్కడనుంచి కిందికి మళ్ళీ మెట్లున్నాయి. అవి స్టేషన్ వెనుకవైపుకి వెళ్తాయి. యువవాణి ప్రెక్స్, టాక్స్ పక్కనే పెద్ద వాటర్ టాంక్-వాటిని దాటితే టేప్స్ లైబ్రరీ. వాటిని చూడగానే

"ఏమిటి టేప్స్‌లో చాలా తేడా వస్తూందట. ఏ. డీ. సుబ్రమణ్యం చెప్పాడు" అన్నాడు. కాజువల్ స్టాఫ్‌కూడా టేప్స్ ఇంటికి తీసుకుపోవచ్చు. మరి తేడా రాకేం చేస్తుంది. అందులో లైబ్రేరియన్ సుషమా చక్రవర్తికి రికార్డ్స్ చూసుకోవటంకన్నా తనమొహం అద్దంలో చూసుకోవటమే ఎక్కువ ఇష్టమాయె.

"టేప్స్ సంగతి పర్లేదుసార్. ఆఫీసులో అందరూ అనుకోవటం మన వాన్‌లూ, వెహికల్స్ ఖర్చు, చేయవలసినదానికంటే అయిదురెట్లు ఎక్కువ అవుతూందని."

పార్థసారథి మాట్లాడలేదు. వెహికల్ మెయిన్‌టైనర్ మొన్నే కొత్త ఇల్లు కట్టటం పూర్తి చేసేడని అతడికి తెలుసు.

"మనకి ఎన్ని వాన్లున్నాయి?"

"ఏడు"

"మరెందుకు ప్రెక్స్‌లు ఎప్పు హా ఎక్కడికి వెళ్లాలన్నా వాహనంలేదని గోల పెడుతూ వుంటారు?"

ఆమె నవ్వింది. "డ్రైవర్స్‌కి ాకెట్‌మనీ కావల్సివచ్చినప్పుడల్లా మన వెహికిల్స్ రిపేర్‌కి వెళ్తూవుంటాయి గార్" అంది. ఈ మాటతో అతడికి కూడా నవ్వొచ్చింది.

"ఆలస్యమయితే ఎలా? మీరు టాక్సీల్లో వెళ్తున్నారా?"

"అవును" అంది.

ఒక నిర్ణీత సమయం దాటితే, స్టాఫ్‌ని వ్యాన్లలోనే ఇళ్ళదగ్గర దింపు తారు. తెల్లవారుఝామున ఎక్కి ుచుకోవటంకూడా. "అడ్మినిస్ట్రేషన్ ప్రెక్స్‌ని నేనోసారి కలుసుకొమ్మనా ,నని చెప్పు" అన్నారు. ఆమె తలూపింది. ఎక్స్ఛేంజి పక్కనుంచి మలు తిరుగుతూంటే అతడి దృష్టి ఓల్డ్ బిల్డింగ్‌మీద పడింది.

"ఏముంది అక్కడ"

"పాత రికార్డులు. విరిగిపోయి ఫర్నిచరు"

అటువైపు నడుస్తూ "తాళం ేసుందేం?" అని అడిగాడు.

"ఏదైనా వెతుకుతున్నారేమి" అంది జయ.

అతడు తలుపు కొద్దిగా తోసి లోపలికి చూసి చప్పున మొహం తిప్పేసి తలుపు దగ్గిరికి లాగి "పద వెళ్దాం" అన్నాడు. ఆమె అతడివైపు చూసింది. అతడి మొహం రక్తం లేనట్టు ఇంకిపోయింది.

తెరచిన తలుపు ఇచ్చిన వెలు ర్లో-ఆ మసక చీకట్లో-గుట్టలుగా పడి వున్న పాత రికార్డులమధ్య-తెలుగు న్యూస్‌రీడర్ రామారావు కౌగిట్లో లైబ్రేరియన్ సుషమా చక్రవర్తిని ఆమె స్పష్టంగా చూసింది.

o o o c

"కుడికాలు ముందు పెట్టు" అన్నాడు కృష్ణ నవ్వి "ఇదే గుడి అనుకో"

రాధ తలెత్తి చూసింది. జేగురురంగు గోడలు. పన్నెండు అడుగుల ఎత్తుగా "రిజిష్టర్ ఆఫీసు" అన్న బోర్డు-దూరంగా స్టూల్‌మీద జోగుతున్న ప్యూను-ఆమె నిజంగానే కుడికాలు ముందుపెట్టి లోపలికి ప్రవేశించింది.

రిటైరవటానికి సిద్ధంగావున్న ముసలాయన పెద్ద రిజిస్టర్ ముందేసుకొని కూర్చొనివున్నాడు. ప్రక్కనే రెండు దండలున్నాయి. వీళ్ళని చూడగానే నవ్వి, కుర్చీలోంచి లేచి, "వెల్‌కమ్" అన్నాడు. కృష్ణకూడా నవ్వి "గుడ్ ఈవెనింగ్ సర్" అన్నాడు. రాధ బెదురుగా చుట్టూ చూసింది. గవర్నమెంట్ ఆఫీస్ అంటే గుట్టలు గుట్టలుగా ఫైళ్ళూ కాగితాలూ పడి వుంటాయి అనుకొంది-ఇంత నీట్‌గా వుంటుంది అనుకోలేదు.

కృష్ణ మోచేత్తో పొడవటంతో ఉలిక్కిపడి చూసింది. రిజిస్టర్‌వైపు చూపించి పెన్ ఇచ్చేడు. ఆమె చెయ్యి సన్నగా వణికింది. నెమ్మదిగా సంతకం పెట్టింది.

"శుభం. ఇద్దరూ కలిసున్నంతకాలం సుఖంగా, ఆనందంగా వుండండి" అన్నాడు రిజిస్ట్రారు. "థాంక్యూ" అంటూ కృష్ణ, రిజిస్ట్రారు ఇచ్చిన దండని రాధ మెడలో వేసేడు. రాధ కూడా కొద్ది సిగ్గుతో తలవంచుకొని, అతడి మెడలో వేసింది. ఫ్లాష్ వెలిగింది.

"కంగ్రాచ్యులేషన్స్. ఆఫీసులో పనిచేస్తున్న అమ్మాయిలోకూడా ఇంత బిడియం, సిగ్గూ వున్నాయంటే నిజంగా నువ్వు అదృష్టవంతుడివి" అన్నాడు రిజిస్ట్రారు. రాధ మొహం సిగ్గుతో మరింత ఎర్రగా కందిపోయింది.

"వెళ్దామా" అన్నాడు కృష్ణ రాధ తలూపింది. అతడు షేక్‌హాండ్ ఇస్తూ, "మళ్ళీ కలుద్దాం సార్" అన్నాడు. రిజిస్ట్రారు బిగ్గరగా నవ్వి, "జైలర్‌కీ, పెళ్ళిళ్ళ రిజిస్ట్రార్‌కీ 'మళ్ళీ కలుద్దాం' అని అనకూడదోయ్" అన్నాడు. రాధకికూడా నవ్వొచ్చింది. చిరునవ్వుతో చేతులు జోడించి, వెనుదిరిగింది.

ఇద్దరూ బైటకొచ్చాక - "మన వాళ్ళందరికీ చెప్పి సస్పెన్సు బ్రేక్ చేద్దామా" అన్నాడు కృష్ణ. అది సస్పెన్స్. నిజంగా స్టాఫ్ లలో కూడా ఊహించలేదు - ఇద్దరూ పెళ్ళి చేసుకుంటారని. అంత అకస్మాత్తుగా, అనుకోకుండా కృష్ణ బలవంతం మీద జరిగిపోయింది. "ముందు బామ్మ దగ్గిరకి వెళ్ళాలి" అంది రాధ.

టాక్సీ రాధ ఇంటి వైపు నడిచింది.

బామ్మని చూడగానే రాధకి ఎందుకో ఏడుపు ఆగలేదు. "ఇదేమిటే - శుభమా అని పెళ్ళి చేసుకొని -" అంటూ దగ్గిరకి తీసుకొంది బామ్మ.

"నువ్వు లేకుండానే పెళ్ళి చేసుకున్నాను బామ్మ"

"ఆకాశమంత పందిరెయ్యటానికి అడ పెళ్ళి వాళ్ళం - మన దగ్గిర ఉన్నదేది? మన సమస్య అర్థం చేసుకొన్నాడు కాబట్టే అబ్బాయి యిలా జరిపించాడు".

కృష్ణ యిబ్బందిగా చూసి, "మనం వెళ్దామా" అన్నాడు.

"బామ్మని కూడా తీసుకెళ్దామండీ -" అంది.

"వ్హాట్" అని అరిచేడు కృష్ణ .... ఇంకా నయం"

"ఎక్కడికి నాయనా"

"హనీమూన్‌కి బామ్మ గారూ"

"అవన్నీ నా కెందుకు బాబూ. నాకీ టిక్కెట్టు కొని పెట్టావు చాలు". అంది. రాధ ఏమిటన్నట్టు చూసింది. "కాశీ వేళ్తున్నానే రాధా. అబ్బాయి దయవల్ల."

రాధ విస్మయంతో కృష్ణ వైపు చూసింది. అతడు నవ్వి "అంత మాటనకండి బామ్మ గారూ. నాకు మాత్రం ఎవరున్నారు మీరు తప్ప -" అన్నాడు నమ్రతగా.

అయిదు నిమిషాల తర్వాత టాక్సీ రాక్ ప్యాలెస్ వైపు వెళ్తూంటే కృష్ణ అనుకున్నాడు తనలో తనే " .... థాంక్స్ పరశురాముడు గారూ అంతా మీరు చెప్పినట్టే జరుగుతూంది".

## 7

ఆ రోజు మధ్యాహ్నం అసెంబ్లీలో పార్థసారథి రేడియో తరపున క్షమాపణ చెప్పుకున్నాడు. అతడి మూడ్ పాడయింది. నిజానికి తప్పు అతడిది కాదు. కానీ ఒక సంస్థలో అత్యున్నత పదవిని చేరుకొన్నాక, ఆ సంస్థ తనది అన్న భావన కల్గుతుంది. దాని బాగోగుల్ని వున్నత అధికారులు తమ పెర్సనల్ విషయంగానే తీసుకొంటారు. ఈ విషయం అలా కష్టపడి పైకొచ్చిన వాళ్ళకు తెలుసుంది. అందుకే సారథికి ఆ రోజు మధ్యాహ్నం జరిగిన అవమానం తక్కువదేమీ కాదు. చరిత్రలో మొట్టమొదటిసారిగా ఒక రాష్ట్ర ప్రభుత్వానికి రేడియో డైరెక్టర్ క్షమాపణ చెప్పుకోవటం .... అట్నుంచి అటే ఇంటికి వెళ్ళిపోదామా అనుకొన్నాడు. కానీ బాగోదని కార్యాలయానికి వచ్చేడు. అప్పుడు రెండయింది.

సోషల్ రెస్పాన్సిబిలిటీకీ చట్టానికి తేడా తెలియనంత మూర్ఖుడు కాడు పార్థసారధి. కానీ యీ విషయాన్ని అంత తేలిగ్గా తీసుకోలేకపోయాడు. తన కుర్చీలో ఒంటరిగా నుదుటికి చెయ్యి ఆన్చుకొని శూన్యంలోకి చూస్తూ చాలా సేపు కూర్చొండి పోయాడు. ఎవరైనా కొద్దిగా కదిలిస్తే దుఃఖం కట్టలు తెంచుకొని వచ్చేలా వుంది అతడి పరిస్థితి. అందులో ఆశ్చర్యమేమీ లేదు. చాలా రిజర్వ్‌డ్‌గా గంభీరంగా వుండే వాళ్లు లోపల చాలా సున్నితంగా వుంటారు.

నాలుగున్నరకి యిక అతడు సీట్లో కూర్చోలేక కార్లో యింటికి వెళ్ళిపోయాడు.

o o o o

"ఈమధ్య మీరు అదోలా వుంటున్నారు ఎందుకు" అని అడిగినప్పట్నించి జయ అదోలాటి గిల్టీ కాన్షస్‌నెస్ తనే అనుభవించసాగింది. ప్రొద్దున్న పదకొండింటికి ఇది జరిగింది. ఆ మధ్యాహ్నమే పార్థసారథి అసెంబ్లీ వెళ్ళాడు. ఆమెకి అతడు వెళ్ళటం తెలుసు. వాడిపోయిన మొహంతో అతడు తిరిగి రావటం ఆమె చూసింది. తిరిగి నాలుగున్నరకి అతడు ఇంటికి వెళ్ళిపోవటం కూడా ఆమె గమనించింది.



ఆ తర్వాత ఆమె మామూలుగానే అయిదింటికి ఇంటికొచ్చేసింది. ఒక రూమ్‌లో వుంటుంది ఆమె. అటాచ్‌డ్ బాత్-ఇంకో చిన్నరూమ్ ప్రక్కన. మొత్తం రెండువందల రూపాయల అద్దె. ఆమె జీతం ఆమెకి సరిగ్గా సరిపోతుంది. పైన ఆధారపడి ఎవ్వరూ లేరు.

ఆరింటికల్లా ఆమె వంట పూర్తయింది. తర్వాత వంటరిగా ఏం చెయ్యాలో తోచక దినపత్రిక తిరగేయసాగింది.

అప్పుడొచ్చింది పొద్దున తాలూకు సంఘటన జ్ఞాపకం. మసకచీకటి-పాతరికార్డుల దొంతర్లు-రామారావు-... ఆ తర్వాత ఆమె ఆలోచన-సారథి మీదకు వెళ్ళింది. తను కొంచెం కుశలం అడగగానే అతడి మొహంలో కనబడిన వంటరితనం-చిన్నపిల్లకు తాయిలంవైపు జాలిగా చూసినట్టు అనుభూతి-

చూస్తూవుండగానే ఆమె ఆలోచనల్లో పార్థసారథి బలంగా చోటు చేసుకున్నాడు. ఎంతోకూడా కాలేదు. మహాఅయితే పదినిముషాలు-కాకపోతే పదిహేను. అంతే ఆమెలో ఆక్షణమే వెళ్ళి అతడిని ఓదార్చాలన్నంత కోర్కె ఎంత బలంగా కలిగిందంటే-వెంటనే మొహానికి పౌడర్ అద్దుకొని, తలుపు తాళం వేసి, క్రిందికి దిగింది. ఆలోచిస్తే ఇదంతా చాలా అవాస్తవికంగా కనబడవచ్చుగానీ-అక్కడ 'ఆలోచన' లేదు. కేవలం ఫీలింగే-అది ఒక్కసారి కలిగేక-అది పిచ్చితనం - తొందరపాటు ఏ పదమైతేనేం-అది ఉక్కిరిబిక్కిరిచేసి, అనుకున్న పనిని చేసేసేలా చేస్తుంది. అయితే అతడి ఇంటి తలుపు తట్టి, అతడు వచ్చి తలుపు తీసేక, అతడి మొహంలో ఒక్కసారిగా కనబడిన ఆశ్చర్యం చూసేక ఆమెలో అప్పటివరకూవున్న ఉద్విగ్నత చప్పున చల్లారిపోయింది. ఆమెకి పురుషుడు కొత్త కాదు. అయితే ఒక పురుషుడికోసం ఇలా 'ఫీ[...]పటం' కొత్తకొత్తలో తడబాటు ఎప్పుడూ వుంటుంది. అది నాలుకని త[...]బడేటట్టూ చేస్తుంది. ఏం మాట్లాడుతున్నదో తెలియకుండానే - శరత్‌బాబు నవల్లోలా "మీ జీవితంలో చీకటిని నా యీ అర్పణ ఏమాత్రం పారదోలగలిగినా-నాకా అవకాశం యివ్వండి సారధిబాబూ" అంది. ఇదే వాక్యాన్ని యిం[...]పరైనా ఆమెతో అని వుంటే విరగబడి నవ్వి వుండేదేమో. కానీ ఆమె మాత్రం అలానే అన్నది.

పార్థసారధికి ఒక్క క్షణం ఏమీ అర్థం కాలేదు. అతడికి వెంటనే వచ్చిన ఆలోచన ఆమెకి మతిభ్రమించిందేమో అని. అసలే ఆ రోజు అతడు మానసికంగా బాగా కృంగిపోయి వున్నాడు. దాంతో ఆమె ఏం చెప్తోందో అర్థం కాక ఒక అడుగు వెనక్కి వేసేడు. అతడు అడుగు వెనక్కి వేయటాన్ని ఆమె యింకోలా అర్థం చేసుకొంది. అతడిని నెమ్మదిగా పెనవేసుకొని - ఏదో అనబోతూన్న అతడి పెదవుల్ని ముద్దుపెట్టుకొంది. అతడి జీవితంలో ఒక అమ్మాయి ఆ రీతిలో ముద్దుపెట్టుకోవడం అదే మొదటి సారి.

○ ○ ○ ○

"నేను నిన్ను యిప్పుడు ముద్దుపెట్టుకోబోతున్నాను. నీ జీవితంలో మొదటి ముద్దు! మే పదిహేను తారీకు సాయంత్రం ఆరున్నరకి [...] పాలెస్ హోటల్‌లో - శోభనం గదిలా ఏర్పాటు చేయబడ్డ రూంలో - రాధ అనబడే అమ్మాయి తన జీవితపు మొదటి ముద్దును రుచి చూడబోతోంది అందరు చూడకండహో - " అరిచేడు కృష్ణ.

ఏమిటీ అల్లరి అన్నట్టు చూసింది రాధ.

ఇప్పుడు నీ హెచ్చరింపులూ - అర్థం చేసుకోవటాలూ యిక వెల్లనమ్మాయ్, నీ మీద అన్ని హక్కులూ సంపాదించుకోన్నాను"

అతడు హక్కుని వుప్పుకొంటున్నట్టు ఆమె కళ్ళు మూసుకొంది. ఒకటి .... రెండు ... మూడు సెకన్లు - ఆమె పెదవుల మీద వూపిరి వెచ్చగా తగిలింది. కొద్ది కొద్దిగా దగ్గిరవుతూన్న వూపిరి — [...] - అతడు ఆమె మొహాన్ని చూస్తున్నాడు. ముగ్ధంగా అమాయికంగా వున్న మొహం అరవిచ్చిన మందారంలా - నిర్మలంగా - కోమలంగా.

తన పెదవుల దగ్గిరగా అతడి వూపిరి స్పర్శని ఆమె కళ్ళు మూసుకొనే గమనించింది. తను అనాలోచితంగా వూపిరి బిగపట్టింది అన్న విషయం ఆమెకి తెలియలేదు. కళ్లుతెరుద్దామా అనుకొంది. కానీ భయం. అతడి చేతుల మధ్య నుంచి విడిపించుకొందామా అనుకొంది. కానీ యిష్టం. ఆమెకి చాలా చిత్రంగా వుంది యీ అనుభూతి. అతడు పూర్తిగా వచ్చేసినా బాగుణ్ను. అసలు రాక పోయినా బాగుణ్ను. ఈ ఎక్స్‌పెక్టేషన్ ఆమని పూర్తిగా వివశురాల్ని చేస్తూంది. మరీ మూడంగుళాల దూరం నుంచి తగిలే వేడి వూపిరి ఆమె రక్తాన్ని వడివడిగా ప్రవహింపచేస్తూంది. ఆమె మెదడులో చేపల కదలికల మల్లే ఆలోచన్లు. జీవితంలో ఒకే ఒక సారి వచ్చే యీ అనుభవాన్ని యింత అపురూపంగా అనుభవించ వచ్చుననే విషయం ఎంత మందికి తెలుసు? భయంతో, బిడియంతో, తప్పుపట్ల ఘర్షణతో ఎంత మంది తెలిసీ, తెలియని వయసులో యింత మంచి అనుభూతిని పోగొట్టుకుంటున్నారు! ఇతడు తన భర్త - తన చుట్టూ కోటలా అతడి చేతులు అతడి కౌగిలిలో ఒక విధమైన రక్షణ - అన్నిటి కన్నా మించి ఒక పరిపూర్ణత - పెర్ఫెక్షన్! తన ఇరవై రెండేళ్ళ జీవితాన్ని దోసిలిలో పెట్టి అర్పిస్తున్నాననే సంతృప్తి.

వీపుమీద అతడి చెయ్యి కొద్దిగా కదలటంతో ఆమె తాదాత్మ్యం నుంచి తేరుకొని, కళ్ళు విప్పబోతూంటే, అప్పుడు వచ్చి అతడి పెదవి ఆమె మొహాన్ని స్పృశించింది. చాలా చోట్ల వరుసగా, ఆర్తిగా ఆమె ఉక్కిరి బిక్కిరి అవుతూంది. తనలోంచి సత్తువనంతా ఎవరో తోడేస్తున్న భావన. అలా వెళ్ళి వెళ్ళి అతడి పెదవులు ఆమె కళ్ళనీ, ముక్కునీ, చెవుల్నీ పలకరించి, చెక్కిళ్ళతో స్నేహం చేసుకొని, కొంచెం క్రింది కొచ్చి ఆమె పెదవుల్ని వత్తేసరికి - పూర్తిగా మైకం కమ్మేసినట్టయి ఆమె గాదాపు స్పృహ కోల్పోయింది.

"రాధా రాధా" అన్నాడు అతడు కంగారుగా.

ఆమె నెమ్మదిగా కళ్లు విప్పింది. వెంటనే తేరుకొని "చాలా కంగారు పెట్టేనా" అంది చిరునవ్వుతో.

"ఇప్పుడే ఇంత కంగారుపడ్తే రాత్రంతా ఎలా" అన్నాడు అల్లరిని కళ్ళవెనక దాచుకొని. అయితే ఆమె కది అర్థం కాలేదు. "ఇంకా యేమిటి?" అన్నది తెల్లమొహం వేసి.

ఈసారి తెల్లబోవటం అతడి వ తయింది కానీ అంతలోనే మళ్ళీ అల్లరి చోటు చేసుకుంది. "నువ్వు బి య్యేస్సీ నా ?" అని అడిగాడు.

"బి. య్యే."

"వయసు"

"ఇరవై రెండు"

"ఇంకా ముందు ముందు సంగ తెలీదు"

"ఉహూ"

"హతోస్మి" అనుకోలేదతడు. మాయకమైన ఆమె కళ్ళలోకి ఒక క్షణం చూసి, ఏదో అనబోయి, మళ్ళీ మాటలు యిటువంటప్పుడు అనవసరం అనుకున్నాడు.

o o o o

వాళ్ళ మధ్య మాటలు లేవు. సారధి ఆలోచించటానికి సమయం యివ్వటం లేదామె. తన అశక్తత గ ంచిన అనుమానం అతడి మెదడులో ఎక్కడో నిక్షిప్తమై వుండొచ్చుగాక! కానీ జయ చేతివేళ్ల అతని శరీరం మీద-ఒక సముద్రం మధ్యలో ఉక్కిరి బిక్కిరి అయిపోతూంటే ఏదో ఆధారం దొరికిన అనుభూతి — దాంతో వచ్చిన కాన్ఫిడెన్సు — అతడు కళ్ల విప్పి చూసేడు. స్త్రీలో గొప్ప సంతృప్తిని పొందుతున్న అనుభూతి — తనలో పెంచుతున్న నమ్మకం. వేలవేల సంవత్సరాల ఒంటరితనం కట్టలు తెంచుకొని వెల్లువలా ప్రవహిస్తూంది. అతడు సారధిలాలేడు. రోమన్ స్సామ్రాజ్యాన్ని గెలిచిన చక్రవర్తిలా వున్నాడు. స్త్రీ ప్రేమి సే యింత గొప్ప సంతృప్తినిస్తుంది అని అతడికి తెలీదు. ఆమె అతడిని ప్రేమిస్తూందా అన్న విషయం కూడా అతడికి నమ్మకంగా తెలీదు. ప్రేమ ఎక్కడ మొదలవుతూంది? స్నేహంతోనా — కళ్లతోనా — శరీర సంబంధంతోనా — అతడి విషయంలో చివరిదే నిజమయ్యేటట్టు వుంది. సంతృప్తితో అతడికి నిద్రపట్టలేదు. పక్కనే అలసిపోయి నిద్రపోతూన్న జయనే చూస్తూ కూర్చున్నాడు - ఎవరీమె? ఈమె అభిరుచులేమిటి? ఇష్టాయిష్టాలేమిటి? తనని ప్రేమిస్తూందా — ఇవన్నీ అతడు ప్రశ్నించుకోలేదు. అతడు ఆలోచిస్తున్నది దగ్గర తనం గురించి. ఈ దగ్గర తనం పెళ్ళివల్ల రాదు. స్నేహం వల్లరాదు. ఎంత మంది భార్యాభర్తలు పెళ్ళయి కూడా — కొన్ని సంవత్సరాలకి మానసికంగా దూరమయిపోతున్నారు — ఇది కేవలం ఎడ్జెస్ట్‌మెంట్— శారీరకంగా ఎడ్జెస్టు కాలేకపోవటంవల్ల నే - పోనీ స్నేహం అనుకుంటే - అన్నా—చెల్లెళ్ళ స్నేహం అన్న ఆత్మవ చన నీ పక్కనపెడితే, నిర్మలమైన స్నేహం - ఆత్మీయతగా మారాలంటే సెక్స్ అవసరమేనేమో చాలా ఘోరమైన థియరీగా కనబడ్తుంది, కానీ యిది నిజం - అని అతడు అనుకున్నాడు.

నిజానికి ఆమెకీ తనకీ మధ్య ఒక రాత్రి స్నేహం తప్ప యింకేమీ లేదు. కానీ గడిపిన ప్రతీ అనుభూతి ఎంత సజీవంగా అతడి కళ్ళ ముందు కదలాడుతూంది. అలా కదలాడీ కదలాడీ - ఆమె మీద యిష్టాన్ని పెంచుతూంది. రేపు ఆఫీసుకి వెళ్ళినా కూడా కళ్ళ ఆమే. ఆమె, ఆమె. రాత్రి ఎప్పుడవుతూందా అన్న ఆలోచన. ఇంత కన్నా ఏముంది ప్రేమంటే - చాలా మంది యిది కామం అనుకోవచ్చు- కానీ ఒకరి గురించి (శారీరకంగా అయితేనేం) ఎప్పుడూ తల్చుకుంటూ వుండటం కన్నా కావల్సిందేముంది. ఉట్టి స్నేహంలో యిది సాధ్యమా? ఈ గ్రంథ తగ్గిపోవచ్చు. కానీ యీ లోపులో యిష్టం పెరుగుతుందిగా - ఆమె కళ్ళు తెరిచి, తనవైపే చూస్తూన్న సారథిని చూసి, కిటికీలోంచి వెలుతురు పడటం గమనించి, విస్మయంతో "మీరు రాత్రంతా నిద్రపోలేదా" అంది.

జవాబుగా చాలా సేపు మౌనంగా వుండి అతనన్నాడు "జయా - ఐ లవ్‌యూ" అని.

o o o o

కిటికీలోంచి పక్కమీదకు పడిన లేకిరణం బద్ధకంగా వళ్ళు విరుచుకొని నాజూగ్గా తెల్లటిగోడవైపు విశ్లేషించి వేళ—రాత్రంతా నిద్ర లేకపోవటంవల్ల వచ్చిన ఎరుపో—అర్ధరాత్రి కాగారుపెట్టిన ఎరుపో-సూర్యుడు ఇంకా పైకి రాక ఆకాశం ఎరుపు-నలిగిపోవటంలో సంతృప్తి పొందిన మల్లెచెండు-

"రాధా నేనొక విషయం అడుగుతాను-జవాబు చెప్పు-డూ యూ లవ్ మి?"

ఆమె కనురెప్ప తడబాటు- కదిలిన పెదవి-పెగలని మాట అంటె కన్నా ఏమాట బాగా జవాబు చెప్పగలదు.

"సరే—అయితే-ఇంకో ప్రశ్న. నన్నెప్పట్నుంచి ప్రేమిస్తున్నావు? ఒకప్పుడు నా స్నేహాన్నికూడా ఒప్పుకోలేదు నువ్వు. అటువంటిది కేవలం ఒక రిజిస్టర్‌లో రెండు సంతకాలు పెట్టినందువల్లే ప్రేమ ఉద్భవిస్తుందా- లేకపోతే ఈ దగ్గరితనం తోనా?"

"అవన్నీ కాదండీ—నిన్న సాయంత్రం రిజిస్ట్రార్ దగ్గర్నుంచి ఇంటి కొచ్చాక బామ్మ ఇచ్చిన సూత్రం మీరు కట్టేరు చూడండి....మూడు ముళ్ళు! దాంతోనే ఆ పరిపూర్ణత్వం వస్తుందిట. నేనెక్కడో చదివేను. మొదటి ముడితో స్త్రీ పురుషుడిని వప్పుకుంటుందట. రెండో ముడితో ప్రేమను ఆశిస్తుందట. మూడో ముడితో అర్పిత మవుతుందట."

"ఒకవేళ నేను మూడో ముడి వెయ్యకుండా రెండు ముళ్ళే వేసేననుకో. నీకెలా తెలుస్తుంది?" నవ్వేడు కృష్ణ.

రాధ చేతిని అతడి నోటిమీద వుంచి "ప్లీజ్ అలా మాట్లాడకండీ" అంది.

"అయితే మాట్లాడనులే. ఆఖరుగా ఒక్క ప్రశ్నకి సమాధానం చెప్పు. అసలు ప్రేమంటే ఏమిటి?"

ఆమె నవ్వి, కొద్దిగా పక్కకి వంగి, బాల్ పాయింట్ పెన్‌తో ఒక కాగితంమీద రెండు వాక్యాలు వ్రాసి, బాత్‌రూమ్‌లోకి వెళ్ళి తలుపు వేసుకొంది. అతడు కాగితంవైపు చూసేడు. అందులో ఇలావుంది-

మనసు దోసిలిపట్టి-మనుగడే హారతి

ఈపాటిదానికి-భాష్యాలు దేనికి?"

మనసు ముంగిలిలోన రంగవల్లులు తీర్చి

ఇప్పుడా అడిగేది ప్రేమంటే ఏమని?"

తనలో తనే నవ్వుకొని, అదే కాగితం వెనుకవైపు పెన్‌తో అతడు వ్రాసేడు.

"నా స్నేహాన్ని తిరస్కరించావు నువ్వు. ప్రేమ ముందు స్నేహంతో ప్రారంభం కావాలి అని నా అభిప్రాయం. తరువాత ఆ స్నేహంలో దేహాలు దగ్గరవ్వాలి. అదీ థ్రిల్లు. ఆ థ్రిల్ ఇంకా ఏమైనా మిగిలుంటే అప్పుడు పెళ్ళవ్వాలి. నా థియరీకి పెద్ద దెబ్బ కొట్టేసేవ్ రాధా నువ్వు. నీ దృష్టిలో ప్రేమ అనేది స్నేహంవల్లా స్పర్శవల్లా ఉద్భవించదన్నావ్ కాబట్టి-హాయిగా ఇంకెవర్నైనా ప్రేమించటం మొదలుపెట్టు. నీ మెళ్లో మూడు ముళ్ల వేయలేదు. ఫ్రెండ్-విప్పి చూసుకో. రెండే ముళ్ల వేసేను. బైదిబై రిజిస్ట్రార్ ఆఫీసుకి వెళ్ళి సంతకాలకోసం వెతక్కు. అది పాతపుస్తకాల షాపులో కొన్న లెడ్జెరు—చివరగా—

....థాంక్స్ ఫర్ ది ఎక్స్‌పీరియన్స్-కృష్ణ"

రాధ బాత్‌రూమ్‌నుంచి వచ్చేసరికి ఈ కాగితం రెపరెపలాడుతూంది. కృష్ణ లేడు.

o o o o

చుట్టూ సముద్రపు హోరు, మధ్యలో ఎలిఫెంటా గుహల్లో నిశ్శబ్దం- ఈ ప్రళయకాల ఝుంఝూమారుతంలో స్మశాన స్తబ్దత-ఆమెకేం చెయ్యాలో తోచలేదు. దుఃఖంకూడా రాలేదు. అంతకన్నా భయంకరమైన షాక్ ఇది. చేతిలో కాగితంవైపు ఆలోచనారహితంగా చూస్తూ కూర్చొంది.

నిజంగా ప్రేమ స్నేహంతోనే ప్రారంభం అవుతుందా? మనసు దోసిలిపట్టి అర్పించటం అనేది కేవలం పుస్తకాల్లోనేనా? ఏమీ తెలియని తను ఒక్కరాత్రిలో ఏమీ లేనిదానిలాగా అయిపోయింది. ఇప్పుడేం చెయ్యాలి? ఆమె ఆలోచన మొట్టమొదట బామ్మమీదకు వెళ్ళింది. బామ్మకి విషయం తెలిస్తే గుండాగి చచ్చిపోదూ. జయ వింటే-? తేలిగ్గా తీసిపారేస్తుందా-? ఆ ఏముంది-తలారా స్నానం చేసెయ్యి అంటుందా? నిజంగా దానికి అంత కన్నా ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వనవసరంలేదా?

ఇంత వ్యథలో కూడా ఆమెకి కృష్ణ మీద కోపం రాలేదు. తన అజాగ్రత్తని తనే నిందించుకొంటూంది.

ఆమె చుట్టూచూసింది

రేడియోలోంచి వాల్యూమ్ తక్కువగా సంగీతం వినబడూనే వుంది. బాత్‌రూమ్ లోంచి ఒక్కోటి చుక్కా శబ్దం చేసుకొంటూపడుతూంది. దిండుపక్క వాడిన మల్లెచెండు అచేతనంగా పడివుంది. పైన ఫాన్ మెల్లగా తిరుగుతూంది. కింద కార్పెట్ మీద విసిరేసినట్టు అక్కడో జోడుయిక్కడో జోడు పడివున్నాయి, పక్క కూడా నలిగిపోయింది. దిండు కింద ఏదో కనబడితే తీసి చూసింది. సిగరెట్ పాకెట్టు, కృష్ణది.

అప్పుడొచ్చింది ఆమెకి ఏడుపు.

అలాగే పక్కమీద మోకాళ్ళ మధ్య తల వుంచుకొని చాలా సేపు వెక్కివెక్కి ఏడ్చింది. దాదాపు పదవతూండగా తలుపు చప్పుడయింది. వెయిటరు వచ్చి "కాఫీ కావాలమ్మా" అని అడిగేడు. అతడికి మొహం కనబడకుండా జాగ్రత్తపడి "వద్దు" అంది. అతడు వెళ్ళిపోయిన అర గంటకి లేచింది, సూట్‌కేస్ సర్దుకొని, కౌంటర్‌కి ఫోన్ చేసింది. ఆ నిర్ణయం తీసుకున్నాక ఆమె మామూలుగా అయిపోయింది దుఃఖం కూడా లేదు. పెళ్ళి కాకముందు రాధ లాగే వుంది. కౌంటర్‌లో రిసెప్షనిస్టు బిల్ ఏమీ పే చెయ్యనక్కర్లేదని చెప్పారు.

పదకొండింటికి ఆమె హోటల్ నుంచి ఇంటి కొచ్చేసింది. తాళం తీసి లోపలికి వెళ్ళింది. బొమ్మ లేని ఇల్లు బోసిగా వుంది. ఆమె వంట ఏమీ చెయ్యలేదు. ఎప్పుడు చీకటిపడుతుందా అని చూస్తూంది. చీకటి పడితే గానీ చెరువు నిర్మానుష్యం అవదు.

ఆ రోజు ఆదివారం ఎవరైనా గానీ వస్తుందేమో అని భయపడింది కానీ అదృష్టవశాత్తూ రాలేదు!

ఆరవుతూండగా ఆమె లేచి ఇల్లు తాళంవేసింది. తాళం చెవి పక్కింట్లో యిచ్చి, ఇంటి గలాయనకి యిమ్మంది.

"ఇల్లు ఖాళీ చేస్తునారా" అడిగింది పక్కింటావిడ.

"అవును"

"సామాన్లేవి ?"

"తీసుకెళ్ళటం లేదు" అని మరి ప్రశ్నించ వీల్లేకుండా సాగి పోయింది రాధ.

చీకట్లు ముసురుకుంటున్నాయి. చెరువు దగ్గిర ఎవరూ లేరు. ఆమె మనసు నిర్మలంగా వుంది. ఒక్క విచారం బొమ్మ గురించే. ప్రతిక్షణం ఈ విషయం ఆమెకి చెప్పటంకన్నా చచ్చిపోయి చెప్పకుండా వుండటం మేలు. ఇట్నుంచి కాకుండా అటు వైపు నుంచి లోతు ఎక్కువ అని భావించింది. పెద్ద పెద్ద ర్వాళ్ళ మధ్య నిర్మలంగా వుంది నీరు.

దూరంగా వూరి తాలూకు దీపాలు మినుక్కు మినుకుమని మెరుగు తున్నాయి. ఎక్కడో కుక్క బిగ్గరగా ఏడుస్తూంది.

ఆమె రాయి మీదకి ఎక్కింది. తనకు యింత అన్యాయం చేసిన దేవుణ్ణి ఆఖరి క్షణాల్లో ప్రార్థించదల్చుకోలేదు. కళ్ళు గట్టిగా మూసుకొంది. మరు జన్మ అంటూ వుంటే మళ్ళీ మనిషిగా మాత్రం పుట్టకూడదు అని కోరుకొంది. స్నేహం – ప్రేమ - ఆప్యాయత - పెళ్ళి, యిదేమీ లేని ఏ జంతువుగానో పుట్టటం మేలని భావించింది.

కాళ్ళ కింద నుంచి మట్టి కొద్దికొద్దిగా జారుతూండగా, గుండెల్నిండా వూపిరి తీసుకొని ఆమె రాయి మీదనుంచి దూకబోతూంటే వినిపించింది ఓ గొంతు - "గుడ్ ఈవ్నింగ్ రాధమ్మతల్లీ - మళ్ళీ ఎవర్ని ప్రేమించ బోతున్నావ్ ?"

తల తిప్పి చూస్తే టి. యస్

## 8

నాలుగు రోజులు గడిచినయ్.

రాధ ఆఫీసుకి రావటంలేదు. పైకి మామూలుగా కనిపిస్తున్నా లోగానీ కృష్ణకి కంగారుగానే వుంది. ఆమెని హోటల్‌లో వదిలేసినతర్వాత ఓ గంటో రెండుగంటలో ఏడ్చి, మామూలుగా ఇంటికొచ్చేస్తుంది. ఒకటిరెండు రోజుల్లో

*With best compliments from*

# BELDE

**141, Rashtrapathi Road,**

**SECUNDERABAD-500003.**

Gram BELAIR Phones : 76516/70241

*Distributors for :*

Rallifans, Wolf Portable Electric Tools, Homa & Premier range of omestic appliances, Gulmarg Air Coolers and Dynamic Intercom systems & 'Teasar' Steam Irons.

సీరుకొని ఆఫీసుకి వస్తుంది అని అనుకున్నాడు. అలాకాకపోతే తనునేసిన పనిని గురించి నలుగురిలోనూ నిలదీస్తుంది అని అనుకొన్నాడు. అలాగేగాని అయితే తనకేం తెలీదని ఎలా తప్పించుకోవాలో ఆలోచించి పెట్టుకొన్నాడు.

ఇంకో పదిరోజులు గడిచినయ్.

అతడికి కంగారు మరింత ఎక్కువైంది. తనగురించి పోలీసులకి చీటీ ఏదైనా పెట్టి ఆత్మహత్య చేసుకుందేమో అన్న అనుమానం మనసులో పుట్టి క్షణాలమీద మహావృక్షమైంది. ఆ సాయంత్రం క్యాజువల్ గా అటు వెళ్తూ తొంగిచూసేడు. రాధ ఇల్లు తాళం వేసివుంది. అతడికేమీ అర్థంకాలేదు. ఆఫీసు పనిమీద వచ్చినట్టు పక్కింట్లో వాకబు చేసేడు.

పక్కింటావిడ అన్నది "రాధఅమ్మ కాశీ వెళ్ళింది బాబూ. రాధ పెళ్ళయి హనీమూన్‌కి వెళ్ళింది-పదిరోజులక్రితమే. భార్యాభర్తలిద్దరూ పది రోజుల క్రితమే టాక్సీ ఎక్కుతూంటే చూసేను."

"ఆ భర్తని నేనే" అని మనసులో నవ్వుకొన్నాడు కృష్ణ. ఆమె తనని గుర్తుపట్టకపోవటం ఆనందంగా వుంది.

ఆమె ఇంకా అన్నది. "మళ్ళీ నిన్న వచ్చారు బాబూ భార్యాభర్తలు. ఈరోజు పొద్దున్నే వెళ్ళారు-ఎక్కడకబ్బా-ఆ కాష్-కాష్-"

రక్తం ఇంకిపోయిన మొహంతో "కాశ్మీర్-" అన్నాడు.

"ఆఁ అదే. కాశ్మీర్-"

మెదడులో స్క్రూడ్రైవర్ పెట్టి తిప్పుతున్నట్టు వుంది కృష్ణకి. "ఆ అబ్బాయి ఎలా వున్నాడండీ-" అని అడిగేడు హీనమైన కంఠంతో.

అప్పటి వరకూ బాగానే మాట్లాడుతున్నావిడల్లా ఒక్కసారిగా "గయ్" మంది. "ఇరుగు పొరుగు అబ్బాయిన్ని చూస్తూవుండటంమేనా నా పని" అని.

కృష్ణ మొహం వేలాడేసుకొని అక్కణ్ణుంచి వచ్చేసేడు.

రాధ మళ్ళీ పెళ్లి చేసుకొందా — ఇంత తొందరగా యింకో అబ్బాయి ఎక్కడ దొరికేడు? అతడికెందుకో రాధ ఇంకెవర్నో చేసుకుంది అంటే ఆనందం అనిపించలేదు. అసలు అది అతడి వూహ కందని విషయం. ఆమె గోలుగోలున ఏడుస్తుంది అనుకున్నాడు: తన కాళ్ళా వేళ్ళా పడుతుందను కొన్నాడు. ఇవన్నీ కాక పోతే నలుగురిలో నిలదీస్తుంది అనుకొన్నాడు. అంతేకానీ తను కట్టిన మంగళసూత్రం విప్పేసి (తను రెండే ముళ్ళువేసి వుండొచ్చుగాక) పది రోజులు తిరిగేసరికల్లా యింకొకర్ని చేసుకుంటుందను కోలేదు. అసలు రాధ చెయ్యగలిగే పనేనా అది?

అలా ఆమె చెయ్యదని తనని తాను నమ్మించుకొని, మళ్ళీ మామూలు దిన చర్యలో మునిగిపోయాడు. కానీ పనిలో ఏకాగ్రత తక్కువైంది. రెండు రోజుల్లోనే అది ఋజువైంది.

రేడియో స్టేషన్‌లో భ్రమరాంబ గారు ఒక ప్రొడ్యూసర్. ఆమె అంటే అందరికీ హడలు. ఆమె క్రమశిక్షణకు మారు పేరు అని ప్రతీతి. దాదాపు పదిహేను సంవత్సరాల నుంచీ ఆమె పనిచేస్తూంది. శ్రోతల్లో కూడా ఆమె పాల్గొన్న నాటకాలంటే అభిమానం వుంది. "కావ్యశాకుంతలం" అనే గేయ నాటకాన్ని ఆమె రూపొందించింది. అది ప్రసారమవగానే ఆంధ్రదేశపు నలుమూలల్నుంచీ అభినందనల పరంపర మొదలైంది. దాదాపు ఏ నాటకానికీ రానంత మంచిపేరు దానికి వచ్చింది. ఇది జరిగిన మూడు నెలలకి అగస్టు పదిహేను మిలటరీ కవాతుల్ని (రిహార్సిల్స్) కవర్ చేయ వల్సి వచ్చింది రేడియో స్టేషన్ తరపున కృష్ణ వెళ్లాడు.

ఆగస్టు పదహారో తారీఖు మధ్యాహ్నం మూడింటికి రెండోసారి కావ్య శాకుంతల పునఃప్రసారం చేయబడ్తుందని ఆ వారం రేడియోలో అనౌన్స్ చేయబడింది. ఆదివారం పొద్దున్న న్యూస్ అవగానే శ్రోతలకి మళ్ళీ రెండో సారి ఆ విషయం గుర్తుచేయబడింది. అసలే మంచి నాటకం అవటంచేత, గేయనాటిక కావటంవల్లా, అందులోనూ భ్రమరాంబగారి ఆధ్వర్యంలో రూపొందించబడింది అని తెలియటం వల్లా, చాలామంది శ్రోతలు దానిగురించి వేచి చూడసాగేరు.

భ్రమరాంబగారు ఆ నాటకాన్ని తన జీవితంలో ఒక గొప్ప కళా ఖండంగా భావించారు. నిజంగా అది అంత గొప్ప నాటకమే కూడా. ఆరోజు ఆమె తనింటికి నలుగురైదుగురు స్నేహితుల్ని టీకి ఆహ్వానించింది. వాళ్ళందరూ పెద్దపెద్ద పదవులలో వున్నవాళ్లు. అసలు రేడియో వినటానికి తీరిక లేనివాళ్లు. కనీసం ఈవిధంగానైనా తన వర్క్ వాళ్ళకి చూపిద్దామని ఆమె వుద్దేశ్యం. వాళ్ళు ఆమె అభిప్రాయాన్ని ఆమోదించారు.

సరిగ్గా మూడయింది.

అందరూ ఆసీనులై టీ సేవిస్తున్నారు. సరిగ్గా మూడుగంటలా ఐదు సెకన్లకి-"ఆకాశవాణి...." కృష్ణ కంఠం-మెటాలిక్ వాయిస్ ఖంగున వినిపించింది. "హైదరాబాద్-విజయవాడ-కడప-విశాఖపట్నం - నిజామాబాద్ కేంద్రాల్నుంచి ఒకేసారి ప్రసారం-కావ్యనాటకం-రచన-నిర్వహణ-శ్రీమతి భ్రమరాంబ...". కళ్యాణిలో వీణానాదపు ఆలాపన మొదలైంది.

నిజమైన రచయితకీ, కళాకారుడికి తన రచన రేడియోలో వినటం, స్టేజిమీద చూడటం చాలా గొప్ప అనుభూతి. అది అనుభవిస్తేగానీ తెలీదు. ఒకసారికాదు-ఎన్నిసార్లయినా ఆ అనుభూతి కొత్తగానే వుంటుంది. పరిసరాలు మర్చిపోయి భ్రమరాంబ నాటకం వినటంలో లీనమైపోయింది. దుష్యంతుడు శకుంతలన్ని వర్ణిస్తున్నాడు-

"అది తనువా సుధకై అమరుల పనికై
ఆ సుమశరుడెత్తిన ధనువా" అని.

"ఆహా" అన్నారెవరో. అంతా ముగ్ధులై వింటున్నారు.

శకుంతల అంటున్నది - "భ్రమర మది నా చెవిజేరి రొదజేయు చున్నది — మదినెవరో అపరిచితుని చూపు - లెఫ్ట్ - రైట్ - బాయెసే... ధామ్" అని ఒక భయంకరమైన గొంతు మధ్యలో కోమలమైన శకుంతల గొంతును నొక్కిపెట్టి మిలటరీ కవాతు ప్రారంభించింది. ఆ తరువాత దుష్యంతుడు "చెలీ — సౌఖ్యమేగా" అన్నాడు మిలిట్రీవాడు "ఆగే .... ఛల్ ... తేజ్ సే అన్నాడు. ఆ తరువాత సంభాషణ యిలా జరిగింది. "ప్రభూ ఆశీనులు కండు. మా గృహమున ఉచితాసనములు లేవు - లెఫ్ట్ లెఫ్ట్ లెఫ్ట్ - దైనే - .... ముడ్ - ఏక్ ... ఏక్ ... దో - మీ చెలికి నోట మాట రాకున్నట్టున్నది - లేక పలికిన నవరత్నములు రాలునని భయమా - సావ్‌ధాన్ - విష్ ... తామ్ .... ఖదమ్ తాల్ -" ఆ తర్వాత ఢోలు శబ్దం వినిపించసాగింది. దాని మీద జాతీయ గీతం మొదలైంది.

అందరూ తల తిప్పి భ్రమరాంబ వైపు చూసేరు. అప్పటికే ఆమె మొహం రోషంతోనూ ఎర్రగా కందిపోయింది. చప్పున కుర్చీలోంచి లేచి నిలబడింది.

1979 నాటికి - దేశంలో మొత్తం ఒక కోటి అరవై లక్షల రేడియోలున్నాయని అంచనా. అందులో దాదాపు ఎనిమిది లక్షలరేడియోలు ఆంధ్రదేశంలో వున్నాయి. ఆ సమయానికి యాభై శాతం ట్యూన్ చేయబడి వుంటాయి అనుకుంటే నాలుగు లక్షలు. రేడియోకి నలుగురు శ్రోతలు సగటున వింటున్నారూ అనుకొంటే దాదాపు 32 లక్షల మంది శ్రోతలు ఈ శకుంతలా దుష్యంతుల మిల్ట్రీ కవాతు ప్రదర్శనల్ని విన్నారు. డ్యూటీ రూంలో కూర్చొని నవల చదువుకొంటున్న ఆఫీసరు ఈ ప్రపంచంలోకి వచ్చి, చప్పున ఆఫ్ చేసి శ్రోతలు పొందుతున్న ఆనందానికి అంతరాయం కలిగించకపోతే యింకా వినేవారే.

మరుసటి రోజు భ్రమరాంబ గారు కృష్ణని ఎలా తలవాచేట్టు చివాట్లు పెట్టిందంటే, మెమో యివ్వవలసిన పార్థసారధే వచ్చి ఆమెని చల్లబరచ వలసి వచ్చింది. అసలే బి. పి. పేషెంటు ఏమో -, ఆ ఆవేశంలో అరుస్తూ అరుస్తూ అలాగే కుర్చీలో విరుచుకుపడిపోయింది. తన ప్రోగ్రాంలని ఎంత ప్రాణప్రదంగా ఆమె చూసుకుంటుందో అందరికి తెలుసు. అటువంటిది ఆమె టేప్ మీద కృష్ణ మిల్ట్రీ కవాతు రిహార్సిల్ రికార్డ్ చేసేడు. అది ఒక తప్పు ఏదైనా టేపు రెండో సారి ప్రసారం చేయాలీ అంటే దాన్ని పూర్తిగా విని ఒ. కే. చేసుకోవాలి. అలా చేయకపోవటం రెండో తప్పు.

భ్రమరాంబ గారికి ఎదురు చెప్పే ధైర్యం ఎవరికీలేదు. అంత సీనియర్ ఆవిడ. కృష్ణ చేతులు నులుముకుంటూ నిలబడి అందరూ తమతమ సీట్లకి చేరుకొన్నాక నెమ్మదిగా అక్కడనుంచి కదిలేడు. కదిలి వెళ్ళబోతూ తలతిప్పి చూసి ఉలిక్కిపడ్డాడు.

ఆఫీసు కెప్పుడొచ్చిందో తెలీదుకానీ, ఒక బల్లదగ్గిర రాధ నిండి వాళ్ళంవుంది. రాధ జరిగినదంతా చూస్తూనేవున్నట్టుంది. ఆమెను అంత అకస్మాత్తుగా

అక్కడ వూహించలేదతడ . అయితే అందుకుకాదు అతడు వులిక్కిపడింది. ఆమె మెళ్లో మంగళసూత్ర ం పైటమీదుగా స్పష్టంగా కనిపిస్తూంది. అందుకు.

o o o o

కాలగర్భంలో మరి రెండునెలలు గడిచినయ్.

రాధలో ఏ మా ్పు లేదు. మామూలుగా ఆఫీసుకి వస్తుంది. సాయంత్రం వెళ్ళిపోతుం . కృష్ణని పలుకరించదు. కనీసం తలెత్తికూడా చూడదు. అయితే అతన చే తిరస్కారం, ద్వేషం అటువంటిదేమీ లేదు. ఒక అపరిచితుడితో ప్రవ ర్తించినట్లే ప్రవర్తిస్తుంది.

అదే అతడిని బాధ పెడుతూంది.

ఆమె తిట్టినా-కసిగ ం ద్వేషంతో తొలిగిపోయినా బావుండేది. ఈ నిర్లిప్తతని భరించలేకపో న్నాడు. పోనీ అంతా మర్చిపోదామా అనుకొంటే ఆమె మంగళసూత్రం కొ ొచ్చినట్టు కనబడుతూంది. పెళ్ళితాలూకు పార్టీ కూడా ఇచ్చింది. భర్త స గతే తెలియటంలేదు.

ఆమె మామూలు ' వుంటున్నకొద్దీ అతనికి ఆ 'ఆమె' జ్ఞాపకం వస్తూంది. ఆరోజు రా త్రి తనలో ఐక్యం అయిపోయిన ఆమె, ఆమేనా ఈమే ఈమెలో ఆమె ందా? పాత చనువుని పురస్కరించుకొని అది తెలుసుకొందామని నెమ్మ ా-చనువుగా- పలుకరించబోయేడు. ఆమె నవ్వుతూనే జవాబు ఇవ్వకుం ' తప్పుకొంది అక్కణ్ణుంచి.

అయితే ఆమె ోపల ఎంత మధనపడుతుందో ఒక్క జయకే తెలుసు. జరిగినదంతా వి ఆమె ఆశ్చర్యపోయింది. దిగ్భ్రాంతితో అసలు నోట మాటే రాలేదు. ఆవేశంతో పెదాలు అదురుతూ వుంటే - "కాలర్ పట్టుకొని నలుగురిలోను నిలదీద్దామా" అంది. రాధ విషాదంగా నవ్వి "నాకేమీ తెలీదంటాడు. ంనం ఏం చెయ్యగలం." అని తోసిపుచ్చింది. అదీ నిజమే అనిపించింది జయ కి.

రాధ మాట మా స్తూ "నీ సంగతేమైంది?" అని అడిగింది. జయ పార్థసారథి ఇంటికి వెళ్ళి సంగతి రాధకి చెప్పింది. ఆమె ప్రవర్తన రాధకి ఎప్పుడూ ప్రశ్నార్థకమే.

"ఏమవుతుంది-" అన్నది జయ. "ఆ క్షణంనుంచీ ఆయన ప్రేమలో పడ్డారు."

రాధ ఆమెవైపు తలెత్తి చూసింది. పార్థసారథిలాటి వ్యక్తి ప్రేమ సంపాదించగల్గటం ఎంత ందికి సాధ్యమవుతుంది?

జయ చెబుతూనే వు ి. "ఆ రోజునుంచీ ఆయనల్లో చాలా మార్పొచ్చింది. నన్నొదిలేసి అసలు వు లే నంటున్నాడు" నవ్వింది. "పెళ్ళి చేసుకొంటారట."

రాధ నవ్వలేదు. చాలా స్పుటంగా, నెమ్మదిగా అంది. చేసుకోరాదూ." అని.

జయ విస్మయం చూసి, "స్పృహలో వుండే మాట్లాడుతున్నావా? ఒకరోజా - అదీ ఒక ర త్రి పరిచయంతో అతణ్ణి చేసుకోమంటావా?"

"అంటే చాలా జులు - చాలా రాత్రులు పరిచయం అవుతేగానీ చేసుకోకూడదా" అని, చప్పున జయ మొహంవైపు చూసింది. ఆమెని బాధ పెట్టానేమో అని. అం తే జయ దాన్ని పట్టించుకోకుండా తన సహజ ధోరణిలో "నాకి ప్రేమ మీద నమ్మకంలేదు" అంది.

చాలారోజుల తర ్త రాధ మనస్ఫూర్తిగా నవ్వింది. "భలే చిత్రమైన మన పత్వాలు మనవి. ప్రేమకి ముఖ్యం పెళ్ళి అని నేనూ—అసలు ప్రేమ అనేదే లేదని నువ్వూ - ఒక స్పర్శ కారణంగా నిన్ను ప్రేమిస్తూన్న సారథి గారూ, పెళ్ళికి ముందే స్పరా, స్నేహమూ కావాలనుకొనే కృష్ణా.... మొత్తం ప్రపంచం అంతా మన లుగురిలోనే కనబడుతుంది నాకు. అయితే చిక్కేమి టంటే - ఒక్క స్పర్శ సం పెళ్ళిపేరిట కృష్ణ నన్ను మోసం చేసేడు. ఒక్క స్పర్శతో పెళ్ళి చే సకుంటానని సారథిగారు అంటున్నారు. అనుకుంటే నైతిక విలువలకి అంత ఖువుంటుంది. లేకపోతే అసలుండదు."

"నా కనుమానం స్తూ వుంటుంది."

"ఏమని?"

"ప్రేమప్రసక్తి లేకుండా కృష్ణణ్ణి ప్రేమించిన రాధ చెడ్డదా - పెళ్ళి ప్రసక్తి లేకుండా కర్ణుణ్ణి కన్న కుంతి చెడ్డదా - "

రాధ చప్పున తల తిప్పి స్నేహితురాలి వంక చూస్తూ "నేన నిన్నేమీ బాధ పెట్టలేదు కదా" అంది. జయ నవ్వి "వెధవ మనస దేశపోయింది - అంత తొందరగా బాధ పడదులే" అంది.

ఇద్దరూ రేడియో స్టేషన్ చేరుకొన్నారు.

మనిషి మెదడులో నరాల్లా వైర్లు రహస్యాల్ని దాచుకున్న కంపార్ట్‌మెంట్లు, ఒకదానికి ఒకదానికి సంబంధం లేకుండా పొరలు....స్టూడియో రికార్డింగ్ రూమ్ మనిషి అనుభవపు పుస్తకం

జయ మధ్యకుర్చీలో కూర్చొంది. సరిగ్గా టైమ్ అవగానే వాణి... కేంద్రం. శ్రోతలు కోరిన పాటలు - మొదట...." అ ఓపెన్ చేసి చెప్పింది. లైవ్ ఛానెల్ ఆఫ్ చేసి, రికార్డ్ ఆన్ చే నెమ్మదిగా మ్యూజిక్ ప్రారంభం అయింది. కొంచం అవగానే, అ తగ్గించి, లైవ్ ఛానెల్ ఆన్ చేసి, "కుడి ఎడమైతే పొరపాటు లేదో పోలేదోయ్" అని లైవ్ ఛానెల్ ఆఫ్ చేసి, రికార్డు లెవల్ సరి రాధవైపు తిరిగి, "ఊ: చెప్పు కబుర్లు" అంది.

అప్పటివరకూ ఆమె చేస్తున్నదంతా చూస్తున్న రాధ అంది నుంచీ చూస్తున్నా ఇంత తేలికగా మీరు మిషన్లని ఆపరేట్ చేయ ఎప్పుడూ చిత్రంగానే వుంటుంది సుమా."

జయ నవ్వింది "అలవాటైతే నీకూ మామూలుగానే నేనైతే చేరిన కొత్తలో 'ఆకాశవాణి' అనేది కూడా వ్రాసుకొనేదా

మొదటి పాట అవగానే రెండో పాట - సీతారామ కల్ ప్రారంభమయింది.

రాధ అడిగింది "ఏమిటి ఈ రోజు అన్నీ ఘంటసాలవే అని. ఆల్ ఇండియా రేడియోలో ఒక రూలు వుంది. ఒక సినిమా గాయకుడిని గానీ ఒకే రోజు సాధారణంగా ఒకటి కన్నా ఎకు కూడదని. అయితే ఒకే గాయకుడు ప్రస్తుతం రాజ్యమేలుతున్న ఆ రూలుకి ప్రాముఖ్యత యివ్వటం కష్టం. అలాగే సి. బి. సి. సినిమా తాలూకు ప్రకటన తర్వాత ఆ సినిమాలో పాట వెం కూడా రూలు. దీన్ని పట్టించుకోరు.

"దీంట్లో ఏమైనా అర్థం వుందా?" అన్న మాటలకి రాధ "ఏమిటి" అంది.

పాట వింటూ జయ - "రాజవీధులు గుండా స్వయం వస్తూన్న రాముణ్ణి రాజ మందిరం మీద నుంచి చూసిన సీత చూపుతోనే మోహించి, సిగ్గుతో లోపలికి పరుగెత్తిందట. రావణుడు విల్లువిత్తి ఆమెని పెళ్ళాడి వుంటే ఏమయి వుండేదో వ్యభిచారం మన రోజుల్లోనే కాదు. ఆ రోజుల్లో కూడా వుండేదన నవ్వింది.

ఇలాటి వాదనని కలలో కూడా వూహించని రాధ వి అంతలో జయ మన సత్వం తెలిసిన దవ్వటం వల్ల మాటమార్చ తలతిప్పి అద్దాల్లోంచి పక్క రూమ్‌లోకి చూస్తూ, అక్కడ ప్రవ వుండటం చూసి, "ఏమిటి రోజు ఈమె నటుల్ని చంపుతూంది"

"ఆమె అనుకున్న ఎఫెక్టు వచ్చేవరకు వదలదు" అని వైపు తిరిగి, "క్రితం కన్నా మన ప్రోగ్రామ్‌ల స్టాండర్డ్ పెరిగే అడిగింది.


"అంటే"

"ఒక అయిదారు సంవత్సరాల క్రితం కన్నా యిప్పటి మిగతా ప్రోగ్రాంలూ తీసుకుంటే అప్పటికన్నా ఎంతో మెరుగ్గా ఆలోచించి చూడు. అప్పుడు ఆ కాలంలో అంతా ముసలి వాళ్ల ఎగ్జిక్యూటివ్‌లుగా వుండేవారు. ఒక సర్కిల్ వుండేది. ఆ ఆ నటులు - ఆ స్నేహితులూ అంతే. ఇప్పుడలా కాదు. యువకులు ప్రెక్స్ అయ్యాక చాలా మార్పు వచ్చింది. చాలా మం

"అలా ఎందుకనుకోవాలి? దూరదర్శన్ వచ్చాక - దాంతో రేడియో బాగుపడింది అనుకోవచ్చుగా - "

"దూరదర్శనా - అది ఈ జన్మలో బాగుపడుతుందని నేను అక్కడ ఎవరికీ దానిమీద ఇంటరెస్టు లేదు. సగంమందికి పనిక

కవితకి కార్టూన్ :




క్రాస్వర్డు పజిల్సులాగున
నీ కన్నులను సాల్వు చేసే మహాభాగ్యం
ఏ మానవునిదో కదా !

— సతాభి.

విషయాలమీదే ఆసక్తి ఎక్కువ. మి తా సగంమందీ పని చేద్దామన్నా వాళ్లు చెయ్యనివ్వరు. నువ్వు గమనించావ్ లేదో – పేరున్నవాళ్ళ రచన్లు ఏవీ అందులో కనిపించవు. కారణం తెలుసా – ? ఒకప్పటి రేడియోలా ఇప్పుడు అది క్లోజ్డ్ సర్క్యూట్. వాళ్ళ చుట్టూ తిరిగేవాళ్ళకే అది ప్రాముఖ్యత ఇస్తుంది."

రాధ ఏదో అనబోతూంటే – ళ్లకింద ఏదో చిన్న చప్పుడు వినిపించింది. ఆమె తల వంచి చూస్తే రెండు వైర్లు కలిసే చోట చిన్న మంట కనిపించింది. ఆమె పర్యవసానాల ఆలోచించకుండా వైర్లు పట్టుకుని లాగింది. రెండువందల ఇరవై వోల్ట కరెంట్ షాక్ కొట్టి ఆమె కెవ్వున అరిచి పడిపోయింది.

○ ○ ○ ○

"రెండువందలా ఇరవై వోల్టు కాదు. అంతకన్నా ఎక్కువే అయి వుంటుంది" అన్నాడు టి. యస్. నవ్వి. "రేడియో స్టేషన్‌లో ప్రవహించేది అంత తక్కువ కరెంటు అయివుండదు. అంత కరెంటు మొగవాడికి కొట్టిం దనుకో – ఏమవుతుంది?"

ఆ ప్రశ్న ఎందుకు అడుగుత న్నాడో అర్థం కాక "ఏమవుతుంది" అని తనూ అడిగింది.

"ఫెనిస్తో బ్లాస్టోసిస్." అన్నాడు. "ఓవర్ లోడ్" అన్న నవలలో చదివేను. షాక్....ఎర్త్ అయి, సుఖానికి పనికిరాడు అందులో ఒకడు. పేరు సరిగ్గా జ్ఞాపకం లేదనుకో. అంతేనేం? జబ్బు పేరు చెప్పేది నేనే కదా. డాక్టర్ వేషంఎలాగూ నేనే వేయబోతున్నాను-రోగి మాత్రం కృష్ణ"

"ఏమిటీ" అని అడిగింది అర్థం కాక రాధ.

"ఆ షాక్ కృష్ణకే తగిలిందనుకో-మరి పనికిరాకుండా పోతాడు కుర్ర వేషాలకి. ఇప్పుడు నాల్గోనెలకదా నీకు."

రాధ కెవ్వున అరిచింది.

"అనుకో అమ్మా. ఏం పర్లేదు. అతడు చూస్తూవుండగా వేటకు నటించు చాలు. అతడు పనిచేసేచోట వైరు వేలాడదీయటం, మరీ ప్రాణా పాయం లేకుండా చూడటం నాకు వదిలిపెట్టు. అతడు స్పృహలో కొచ్చే సరికి మా నర్సింగ్ హోమ్‌లో వుంటాడు. అఆఇఈ సంఘం అమ్మాయి లిద్దరు నర్స్ వేషాల్లో వుంటారు. నేనెలాగూ డాక్టర్ని. ఏం రిజిస్ట్రార్ ఆఫీసు అతడు సృష్టించగాలేనిది ఆమాత్రం నర్సింగ్‌హోమ్ మనం తయారు చేయలేమా ! ఒకవేపు నీకు నాల్గోనెల. ఇంకోవైపు తనెలాగూ ఇక తండ్రి కాలేడు. కాబట్టి వచ్చినట్టు నిన్ను స్వీకరిస్తాడు. ఎలావుంది ప్లాను" ఏం? నేను చెప్పినట్టు చేస్తావా?"

రాధ తటపటాయించి తలూపింది.

............

సాయంత్రం ఆరయింది. రేడియో స్టేషన్ దాదాపు నిర్మానుష్యంగా వుంది. స్టూడియోలో పనివున్నవాళ్ళు మాత్రం వున్నారు. 'కావ్యశాకుంతలం' గొడవ జరిగిన తర్వాత కృష్ణ జాగ్రత్తగా పనిచేస్తున్నాడు. అయినా మనిషి డల్‌గానే వుంటున్నాడు.

ఆ రోజు తాలూకు డ్రామాలో ఎఫెక్ట్ చూసుకొని మిగతా కేంద్రాలకి పంపాలి. రికార్డ్ రూమ్‌లోకి వెళ్ళి తలుపు దగ్గిరగా వేసి, రికార్డర్ మీద టేప్, ఎఫెక్ట్స్ టేప్ పెట్టుకున్నాడు. నాటకం వింటూ, మధ్యలో పిడి ఎఫెక్ట్ కావల్సివచ్చి రీవైండ్ స్విచ్ నొక్కేడు. టేప్ వెనక్కి తిరగలేదు. రెండుమూడుసార్లు పరీక్షించి చూసేడు. ప్రయోజనం లేకపోయింది. పక్కకి తిరిగి చూసేడు. అద్దానికి అటువైపు గదిలో రాధ ఏదో వింటూంది. అతడు చూడగానే తలతిప్పి తనపని చూసుకోసాగింది. అతడి రక్తం వడివడిగా ప్రవహించసాగింది. ఎవరూలేని సమయంలో యింకా ఆమె ఒక్కతే వున్నది. వెళ్ళి మాట్లాడదామనుకున్నాడు. కానీ ఏం మాట్లాడతాడు ? .... తలవిదిలించి అతడు మళ్ళీ తన పని వైపు దృష్టి సారించేడు.

రివైండ్ ఎందుకు పని చెయ్యటం లేదా అని వైర్లు పరీక్ష చేసేడు. రెండు వైర్లు తెగిపోయి వున్నాయి. వాటిని ముట్టుకోకుండా కుర్చీలోంచి లేచేడు. ఇంజనీర్‌తో చెప్పటం కోసం డోర్ నాబ్ మీద చెయ్యి వేసేడు.

అప్పుడు తగిలింది షాక్.

ఒక క్షణం పాటూ అతడి కళ్ళు బైర్లుకమ్మి నట్టయింది, ఒక వ్యక్తి అతణ్ణి ఆసరాగా పట్టుకోవటం, చిన్న కర్చీఫ్‌తో కృష్ణ మెడ కింద వేసిన చెయ్యితో ముక్కు దగ్గిర పెట్టటం జరిగి పోయినయ్. రాధ పక్క గది లోంచి వచ్చింది. ఇద్దరూ చెరో వైపూ పట్టుకొని, నిద్రలో నడుస్తున్నట్టూ నడుస్తున్న కృష్ణని వెనుకవైపు నుంచి బైటికి తీసుకొచ్చారు.

అప్పుడు దాదాపు ఏడు కావొస్తూంది.

○ ○ ○ ○

"నేనెక్కడున్నాను ?" కళ్ళు విప్పి అడిగేడు కృష్ణ.

"అ ఆ నర్సింగ్‌హోమ్‌లో" వాష్ బేసిన్ దగ్గిర నర్సు వెనక్కి తిరగ కుండా జవాబు చెప్పింది.

"ఏమైంది నాకు — "

"డాక్టర్‌గారొచ్చి చెబ్తారు." అని ఆమె వాష్ బేసిన్ దగ్గిర పని పూర్తి చేసి వెనుదిరిగింది. ఆమె మెడదగ్గిర రెండు బటన్స్ ఊడి వున్నాయి. అతడు అది చూస్తున్నాడని గమనించి, ఆమె చప్పున అటు తిరిగి సర్దుకోకుండా, ఇటే వుండి తీరిగ్గా సర్దుకొంటూ, "కొంచం సేపు పడుకో – డాక్టర్‌గారు వస్తారు. పాలు తాగుతావా" అని అడిగింది.

ఈ ఏకవచన సంబోధనకి విస్తుబోయేడు. అసలు తనకేమయిందో అతడికి అర్థం కాలేదు. "నేను ఇంటికి పోతాను" చప్పున లేవబోతే, నర్సు అతడి తలమీద చేయివేసి, "పడుకో బాబు. నా బంగారు తండ్రివి కదూ" అంది.

కృష్ణ తల తిరిగిపోయింది. నిశ్చయంగా ఈవిడకన్నా మతి పోయి వుండాలి. లేకపోతే తనకన్నా పోయివుండాలి.

"నా వయ సెంతనుకుంటున్నారు మీరు" అని అడిగాడు.

ఆమె జాలిగా అతడివైపు చూసి, "వయసుతో ఏం పని బాబూ. నా ఆఖరి అబ్బాయిలాటి వాడివి. మరీ ఎగ్జైట్ అవకు. అసలే నరాలు దెబ్బతిని వున్నాయి—" అంది.

"నరాలు దెబ్బతిని వున్నాయా" అయోమయంగా అడిగాడు.

"అందుకేగా బాబూ. ఇంత చనువు తీసుకొని మాట్లాడుతున్నాను" అంటూ దగ్గరకొచ్చి "పాలు తాగింటావా" అంది.

"సీ...మీకు పెళ్ళయిందా.

"లేదే" అంది.

పక్కగదిలో టి. యస్— వ్వీ నవ్వీ ఎర్రపడ్డ మొహాన్ని మామూలుగా మార్చుకోవటానికి ప్రయత్నిస్తూ, రాధతో. "నేను వెళ్తాను లోపలికి. లేకపోతే మా రత్నం నీ మొగుణ్ణి ఇంకా ఆట పట్టిస్తుంది" అన్నాడు. రాధ తలూపింది.

"గుడ్‌మార్నింగ్ డాక్టర్" అంది నర్సు, లోపలికి వస్తున్న డాక్టర్‌ని చూసి. టి. యస్ తలూపి, "హౌ ఆర్యూ మై బోయ్" అన్నాడు కృష్ణతో.

"ముందిది చెప్పండి. అసలేమయింది నాకు?" అసహనంగా అడిగేడు.

"చెప్తాను బాబూ తొందరపడకు".

"నాకు తొందరగానే వుంది చెప్పండి". రెట్టించాడు.

డాక్టర్ నర్స్ వైపు తిరిగి తలూపేడు. నర్సు బైటకి వెళ్ళిపోయింది.

"తనున్నా పర్లేదనుకో. కానీ ఆడవాళ్ళ నోట్లో నువ్వు గింజ నానదని నా వుద్దేశ్యం. ఇప్పుడు యీ విషయం తనకి తెలిసి, బైటకి పాకిందంటే రేపు సమాజంలో నీ గౌరవం ఏం కాను? అయినా ఆవిడకి తెలుసని నా అనుమానం".

తల దిండు మీద కృష్ణ చేతి వేళ్ళు బిగుసుకున్నాయి." అసలేమయింది నాకు – అది చెప్తారా –" అని దాదాపు అరిచాడు.

"పెనిస్తో ప్లాస్టోపిన్" అన్నాడు తాపీగా టి. యస్.

"అంటే —"

"డాక్టర్నైవుండీ యీ విషయం చెప్పటానికి నాకు నోరు రావటం లేదు. అయినా చెప్పక తప్పటం లేదు. బలమైన షాక్ అవయవయాల గుండా ఎర్త్ అవటం వల్ల నీ నరాలుకొన్ని చచ్చుపడి పోయాయి బాబూ. ఇక నుంచీ అమ్మాయిలందరూ నీ చెల్లెళ్ళు, కొంచం పెద్ద వాళ్ళందరూ నీ అమ్మలు". అని బైటకి వెళ్ళిపోయేడు.

నర్సు లోపలికొచ్చి "బాబూ - కొంచెం బ్రెడ్ తింటావా నాయనా" అంది కన్నతల్లిలా. కృష్ణ మాట్లాడలేదు. అప్పటికే అతడు తల దిండులో మొహందాచుకొన్నారు. ఆలోచిస్తున్నాడో ... ఏడుస్తున్నాడో తెలీదు.

బైట రాధ టి. యస్.ని అడిగింది. "ఏమిటి దీని వల్ల లాభం? ఒకటి, రెండు రోజుల్లో అతడికి నిజం తెలిసిపోతుందిగా".

టి. యస్. తల అడ్డంగా వూపుతూ "తెలీదు. మానసికంగా నా మాటలు అతడి మీద తాత్కాలికంగానైనా ప్రభావం చూపిస్తాయి. ఆ మాత్రం టైమ్ చాలు మనకి అతడి మార్చటానికి —".

రాధ కన్విన్స్ అవనట్టు అతడి వైపు చూసింది.

"నాటకంలో యిక నీవే రంగ ప్రవేశం. వెళ్ళు లోపలికి నీ పోర్షన్ తెలుసుగా ... తనకి షాక్ కొట్టగానే కేవలం మానవతా వాదంతో నువ్వు యిక్కడికి తెచ్చావు. ఇప్పుడు ఇక అతడి విషయం అతడు చూసుకోగలడు కాబట్టి నువ్వు వెళ్ళిపోతున్నావు. అది నువ్వు అతనికి చెప్తూంటగా కడుపులో తిప్పింది. వేషమ్మ. ఏమైనా నీలో మార్పులేదు. వెళ్తాను కృష్ణగారూ మీ ఆరోగ్యం తొందరగా బాగుపడాలి అని నేను కోరుకొంటున్నాను అన్నావు. మొహంలో ఏఫీలింగూ లేదు గానీ కళ్ళల్లో చిప్పిల్లే నీళ్ళని అతడు చూసేటట్టు దాచుకొన్నావు. మొహం తిప్పుకొని లేచి గుమ్మం దాటబోతూంటే వెనుక నుంచి "రాధా నన్ను క్షమించు" అంటాడు కృష్ణ. అని తీరాలి. నూటికి తొంభై తొమ్మిది వంతులు అని తీరాలి. దాంతో కధ సుఖాంతం. వెళ్ళు రాధమ్మ తల్లీ. నీ పాత్రని జాగ్రత్తగా పోషించు".

రాధ తలూపి లేచింది.



ఆ సమయానికి కృష్ణ వెల్లకిల్లాపడుకొని పైకప్పుకేసి చూస్తూ ఆలోచిస్తున్నాడు. ఆతడి మనసంతా క్షుబ్ధంగా, నిర్లిప్తంగా వుంది. భవిష్యత్తు అంధకారంగా గోచరిస్తూంది. గుమ్మం దగ్గర అలికిడి అయితే తలతిప్పి చూసేడు. రాధ.

అతడు చప్పున మోచేతి మీద లేచేడు. ఆమె గుమ్మం దగ్గర ఆగింది. ఒక క్షణం ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి.

ఆమె ఏదో చెప్పబోతూంటే కడుపులో తిప్పింది.

o o o o

ఇది జరిగిన అరగంటకి — టి. ఎన్. ఒక స్టూలు మీద నిరాగాలుగా రెండు చేతుల మధ్య తల పెట్టుకొని వున్నాడు. రాధ గుమ్మానికి అనుకొని నిలబడి వుంది.

"నా జీవితంలో మొదటిసారి ఓడిపోవటం తల్లీ యిది. అతనికి అంత ఓపిక ఎలా వచ్చిందో తెలియటంలేదు. పక్క ఉదుటున పక్క మీద నుంచి లేచి వెళ్ళిపోయాడు. నేనేదో అనబోతున్నా వినిపించుకోలేదు —"

రాధ కళ్ళలో నీళ్లు తిరిగేయి. 'నా జీవితాన్ని యిక భగవంతుడే బాగుపర్చాలి" అనుకొంది.

## 4

"నువ్వు నిజంగా ఫూల్‌వి. ఇడియెట్‌వి. నీకసలు మతి లేదు" అంది జయ.

రాధ మాట్లాడలేదు.

"అడకంత కష్టపడి కృష్ణని పంతో పడేస్తే చివర్లో నువ్వెళ్ళి అంతా నాటకం అని చెప్తావా."

దీనికీ రాధ మాట్లాడలేదు. జయ మళ్ళీ అంది "ఆ టి. ఎన్. మంచివాడు కాబట్టి సరిపోయింది. అతడి కష్టాన్నంతా బూడిదలో పోసినందుకు ఇంకెవరన్నా అయితే మండిపడేవాడు."

"నాకెందుకో అలా నాటకం ఆడటం ఇష్టం లేకపోయిందే జయా. అలా నాటకమాడి అతణ్ణి వప్పించి ఏం సుఖపడగలను? కొంతకాలానికి అతడికి నిజం తెలుస్తుంది. అప్పుడు ఇక మా సంసారంలో సుఖం ఉంటుందంటావా? అప్పటికి అతడు మా వివాహం విషయం అందరికీ చెప్తాడు. కాబట్టి ఇక వదిలిపెట్టటానికి వీల్లేదనుకో. టి. ఎన్ చెప్పిందికూడా అదే. కానీ అతడి భార్యగా సమాజంలో స్థానం కల్పించుకోవటం కాదు నాక్కావల్సింది. నాకూ వ్యక్తిత్వం, మనసు ఉన్నాయి. మనస్ఫూర్తిగా అతడు ఇష్టపడి, ప్రేమించటం కావాలి. అంతేకానీ అతణ్ణి ఇరకున పెట్టేసి, ఆ ఇబ్బందిలో అతణ్ణి వప్పించటం కాదు... అందుకే అంతా చెప్పేసేను. నా ఫ్రాంక్‌నెస్ అర్థం చేసుకోలేక అతడు వెళ్ళిపోయాడు. ప్లీపోనీ—"

చాలాసేపు గాఢమైన నిశ్శబ్దం వాళ్ళిద్దరి మధ్యా నాట్యం చేసింది.

ఆ మూడ్‌లోంచి బైటకి రావటంకోసం రాధ అంది, "నా సంగతి సరే. నీ సంగతేమిటి — పార్థసారథి రోజు అంతగా అడుగుతూంటే ఎందుకు తాత్సారం చేస్తున్నావ్ నువ్వు?"

జయ మాట్లాడలేదు. ఒకసారి తలెత్తి చూసి, ఏదో అనబోయి మళ్ళీ వూరుకొంది.

"చెప్పు" రెట్టించింది రాధ.

"ఇక తాత్సారం ప్రసక్తిలేదు రాధా. అంతా ఫైనల్‌గా సెటిల్ చేసేసేను."

"ఏమిటీ? చేసుకుంటున్నారా పెళ్ళి"

"లేదు"

రాధ విస్మయంగా "ఏం" అంది. జయ మౌనం వహించింది. రాధ కొద్ది ఆవేశంతో, "నీ సంగతి అంతా తెలిసేకే కదా ఆయన వప్పుకొంటున్నది. అయినా నువ్వెందుకు కాదంటున్నావో నాకర్థం కావటంలేదు. అర్థంలేని సెంటిమెంట్లతో జీవితాన్ని పాడుచేసుకోకు జయా, పెళ్ళనేది ఒక వరం. అది కాళ్ళముందుకు వచ్చి పడుతూంటే కాదనటం అవివేకం."

"ఇందులో సెంటిమెంటేమీ లేదే రాధ. అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తే అర్థం కానిదంటూ కూడా ఏమీలేదు. అతడిని ఎలా పెళ్ళి చేసుకోను? ఇంత అనుభవంతో కొత్త పెళ్ళికూతుర్లాగా అతడి జీవితంలో ఎలా అడుగు పెట్టను? నన్ను అర్థం చేసుకోవటానికి ప్రయత్నించు. అన్నీ తెలిసిన నేను ఏమీ తెలియని ఆతడికి అన్నీ నేర్పనా - రెండు పెదవుల మధ్యా సున్నితంగా, అద్భుతంగా ముద్దుపెట్టుకోగల కుర్రవాడు నాకు తెలుసు. కౌగలించుకొన్న మొదటి క్షణంలోనే మిషన్‌కన్నా వేగంగా వివస్త్రని చేయగల అబ్బాయి నాకు పరిచయం. ఇవన్నీ నేను ఒకే వ్యక్తిలో చూసుకోగలనంటావా? కేవలం ప్రేమ పేరు చెప్పి - పవిత్రతని గౌరవించవలసిన కారణంగా - భర్తనే సర్వస్వంగా భావించగల్గటం నాకు సాధ్యపడుతుందా? పుస్తకాల్లో చదవటానికి - వ్యక్తుల్తో చర్చించటానికి ఈ ప్రేమలూ, పవిత్రతలూ బావుంటాయే రాధా. కానీ, జీవితం కొనసాగించటం మొదలుపెడితే అందులో ఎన్నో కావాలి. ప్రేమా స్నేహమూ పరస్పరం పెనవెసుకొని ఇద్దరిమధ్య సాగాలంటే సెక్సే ముఖ్యమని నేనో కొత్త థియరీ ప్రవేశపెడితే అందరూ నన్ను వెలివేస్తారు. కానీ అది నిజం. ఎన్నో సంసారాలు నిస్తేజంగా నడవటానికీ - ఎంతోమంది వ్యక్తులు మానసిక వ్యభిచారం చెయ్యటానికి కారణం కేవలం ఇంట్లో పార్ట్‌నర్ దగ్గిర్నుంచి చేయూత సరిగ్గా దొరక్కపోవటమే. అయితే ప్రపంచంలో ఇంతమంది తమతమ సంసారాల్ని ఇంత పవిత్రంగా - ఆనందంగా ఎలా గడుపుతున్నారని నువ్వు అడగొచ్చు. ఎయిర్ కండిషన్డ్ రూమ్ ఎలా వుంటుందో తెలియనివాడికి వట్టివేళ్ళ తడికే ఎంతో హాయినిస్తుంది. అన్నీ తెలిసినవాడికి ఏదీ సుఖమివ్వదు. ఇప్పుడు నా స్థితి అదే— ఏం చెయ్యను? ఆయన్ని చేసుకోనా? ఎంతో మనస్ఫూర్తిగా ఆయన నన్ను ప్రేమించటం మొదలు పెడితే, దగ్గిరగా వచ్చి లాలనగా చెయ్యి వేసే - ఆ చెయ్యి ఎన్నో పాత స్నేహితుల చేతుల్ని గుర్తుకుతెస్తే - ఓ భార్యగా, గృహిణిగా - అది ఆయనకి ద్రోహం చెయ్యటం కాదా. ఇంత కన్నా భయంకరమైన, నీచమైన పని యింకొకటి వుంటుందా .... ఆలోచించు" అని వెళ్ళి పోయింది.

రాధ అటే చూస్తూ నిలబడింది. "ఎంత నిర్లక్ష్యంగా మాట్లాడిందీ" అనుకొంది.

ఆమెకు తెలీదు - ఈ నిర్ణయం తీసుకోవటానికి ముందు జయ ఎన్ని నిద్రలేని రాత్రులు గడిపిందో ....

## 10

మాడిజం సంస్థ కార్యాలయంలో ఆ రోజు సమావేశం జరుగుతూంది. పరశురాముడు ఉపన్యాసం యిస్తున్నాడు.

"కామ్రేడ్స్, ప్రజల్లో మన సిద్ధాంతాల పట్ల అభిమానం ఎంతగా పెరిగిపోతూందో, ఇటీవల మన సభ్యత్వం కోసం వచ్చిన అప్లికేషన్లే చెబుతున్నాయి. ఆఫీసు పని వేళలు ఒకప్పుడు పదింటికి వుండేవి తరువాత ఏడింటికి అయ్యాయి. మళ్ళీ పదిన్నరకయ్యాయి. అసలు తెల్లవారు జామున నాలిగింటి నుంచీ రాత్రి ఎనిమిదింటి వరకూ పెట్టి గురు, శుక్ర, శని ఆదివారాలు శలవులుగా పరిగణించాలని నేను చేసిన సూచనని ప్రభుత్వోద్యోగుల్లో నూటికి తొంభై మంది ఆమోదించారు. ఎప్పుడూ పని చెయ్యని వాళ్ళకి నాల్గు రోజులు శలవులు దొరికితే బైట పన్లున్నా ప్రొడక్టివ్‌గా చేసుకొంటారు".

సభలో కరతాళ ధ్వనులు.

"క్రితం సంవత్సరం చెరుకు ధర సరిగా రాక రైతులు పంటని కాల్చేసిన విషయం మీకు బాగా తెలుసు. దాంతో పంచదార ధర పదిహేను రూపాయలకి పెరిగింది. ఇప్పుడు - ఈ సంవత్సరం మళ్ళీ చెరుకు బాగా పండింది. దీంతో వర్తకులు పంచదార ధర పడిపోతుందేమోనని భయపడుతున్నారు. అలా పడిపోకుండా వుండటానికి, వచ్చే సంవత్సరం ధర ఇరవై అవటానికీ, ప్రభుత్వం ఈ వేసవి కాలంలో "ప్రభుత్వ చెరుకురసాల షాపులు" ప్రతీ కూడలిలోనూ పెట్టి చెరుకు ఖర్చు అయిపోవటానికి శాయశక్తులా ప్రయత్నిస్తూంది. దీనికి వ్యతిరేకంగా మాడిజం సంస్థ సభ్యులు ప్రచారం చెయ్యాలి."

"కొన్ని నెలల క్రితం ప్రధానమంత్రి వచ్చినప్పుడు ఫిరంగి ద్వారా పూలు విసిరింది మాడిజం సంస్థఅని తెలిసి చాలామంది హర్షించారు. ఇని

తెలివితేటలు వున్నవాళ్ళు మన సభ్యులుగా వున్నారని తెలిసి, వచ్చే సంవత్సరం మనం రాజకీయాల్లో నిలబడితే ఓటు వేస్తామని ప్రజలు పరోక్షంగా నాకు తెలిపారు... ఇక అసలు విషయానికి వస్తాను" నవ్వేడు పరశురాముడు. నిజానికి ఆరోజు జరిగిందేమిటో అతనక్కడికే తెలుసు.

ఆతడు చెప్పటం ప్రారంభించేడు మళ్ళీ.

"మన మాడిజం సంస్థకి కొంత అడ్వర్టయిజ్‌మెంట్ చెయ్యాలి అని నా ఉద్దేశ్యం. మన ఆశయాలేమిటో మీకు తెలుసు. మన గురువు తుగ్లక్. తుగ్లక్ నడిచిన దార్లో నడిచినా మన దేశం ఇంతకన్నా బాగుంటుందని నా వుద్దేశ్యం. ఓరి పిచ్చి ప్రజల్లారా, మీ తరపున పిచ్చివాళ్ళం మేం నిలబడుతున్నాం అని చెబితే - కులాల పేర్లు చెప్పగానే ముగ్ధులై ఎలా ఓట్లు వేస్తున్నారో అలానే మనకూ వేస్తారు. వచ్చే ఎన్నికలకి ప్రచారం మనం ఇప్పట్నుంచే మొదలుపెట్టాలి. దీని ప్రారంభోత్సవం కొత్త తరహాగా జరుగుతుంది.

"అందరూ పిచ్చివాళ్ళు కలిసిన సంస్థ - మాడిజం! మీ ఓటు మాకే."

అన్న నినాదంతో మన ప్రచారం ప్రారంభం అవుతుంది. మన సంస్థ ఆశయాలూ, అధికారంలోకి వస్తే మనం చేయబోయే సంస్కరణలూ మనం ప్రజలకి చెప్పాలి. అయితే ప్రచార సాధనాలు ఉపయోగించుకోవటానికి మన దగ్గిర డబ్బులేదు. ఫ్రీగానే చెయ్యాలి ఏం చేసినా. అన్నిటికన్నా మంచి ప్రచారసాధనం ఏది?"

"సినిమా స్లయిడ్స్" అన్నారెవరో.

"కాదు"

"ఆల్ ఇండియా రేడియో"

"కరెక్టు. రేడియో! ... రేడియోనే మనం మన ప్రచారసాధనంగా "ఫ్రీ" గా వాడుకుందాం".

ఆ హాలులో సూదిపడితే వినపడేటంత నిశ్శబ్దం ఆవరించింది. ముందుగా తేరుకొన్న యువకుడు లేచి "మీకేమైన మతిపోయిందా? పిచ్చివాళ్ల రాజ్యం గురించి రేడియోలో చెప్తారా? అన్నాడు. ఇంకెవరో "రేడియో మన తాతగారి ఇంట్లో వాకులు కాదు. అవాకులు చవాకులు పేలటానికి" అన్నారు. అందరూ నవ్వేరు. పరశురాముడు కూడా నవ్వేడు.


నవ్వి అన్నాడు. "నేను నా మోటారు సైకిలు మీద రేడియో స్టేషన్ వెళ్ళి, సైకిలు స్టాండులో పెట్టి, తిన్నగా లోపలికి నడిచి, ఓ రికార్డింగ్ రూములోకి ప్రవేశించి లైవ్ మైక్ ఆన్ చేసి, "హల్లో - ఆకాశవాణి శ్రోతల్లారా! నేను మాడిజం సంస్థ అధినేతని పరశురాముణ్ణి మాట్లాడుతున్నాను"అన్నాననుకోండి. కొన్ని లక్షల మంది శ్రోతలకి అది చేరకుండా ఎవరాపగలరు? అన్ని రేడియోల్లోనూ అది వినిపిస్తుంది కదా".

మళ్ళీ నిశ్శబ్దం. అందరూ ఆలోచనల్లోపడ్డారు. కొంచం సేపటికి ఒకరు లేచి అన్నారు "అది మాట్లాడకుండా వుంటే మిమ్మల్ని పట్టుకొంటారు, తరువాత జైల్లో పెడ్తారు. మహా మాట్లాడగల్గితే రెండు వాక్యాలు మాట్లాడగలరేమో అంతే.

పరశురాముడు నవ్వి "కనీసం అంత వరకూ బ్రాడ్‌కాస్టు చెయ్యటానికి వీలవుతుంది. అవి వప్పుకున్నారు కదా. ఇక మిగతా విషయాలు ఆలోచిద్దాం" అంటూ చేతిలోవున్న బ్లూ ప్రింటు విప్పేడు. తరువాత వివరించటం మొదలుపెట్టాడు.

"ఇది రేడియో స్టేషను ప్లాను. ఇది లోపలికి వెళ్లటానికి దారి. ఇక్కడ ఎప్పుడూ ముగ్గురు సెంట్రీలు వుంటారు. సాధారణంగా వీళ్ళు ఎవరినీ ఆపరు. ఇది దాటి లోపలికివెళ్తే - కుడివైపు డ్యూటీ ఆఫీసర్ రూమ్. దీన్ని దాటితే కారిడార్. చెరో వైపూ రికార్డింగ్ రూమ్స్, మనకి కావల్సినవి అంతే ...

... జులై ఆరో తారీకు దివారం రాత్రి ఒక స్పెషల్ ప్రోగ్రాంని రేడియో వాళ్ళు ప్రసారం చేస్తున్నారు. జనంలో బాగా పాపులారిటీ వున్న ఒక నటుడు తన కిష్టమైన పాటల్ని ఒక గంట సేపు వినిపిస్తాడు. ఈ నటుడంటే జనానికి క్రేజ్. ఈ ప్రోగ్రాం గురించి అప్పుడే రేడియో వాళ్ళు అడ్వర్టయిజ్‌మెంట్ మొదలుపెట్టారు కూడా. తెలుగు దేశంలో ఆ గంట




దాదాపు అన్ని రేడియోలూ ఆన్ చేసే వుంటాయి. మనం మన ప్రచారకోసం ఆ గంటా వుపయోగించుకోబోతున్నాం ...

... ఆ నటుడు తన స్పీచ్‌ని పది నిమిషాల పాటు యిస్తాడు రికార్డులు పది పదిహేను వినిపిస్తారు. అవి నలభై నిమిషాలు. ఇంకో ఏడు నిముషాలు అడ్వర్టయిజ్‌మెంట్‌లు మొత్తం యాభై ఏడు నిముషాలు. ముందు నటుడి వ్యాఖ్య రికార్డు చేయబడ్తుంది. మధ్యలో అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇన్‌సర్టు చెయ్యబడ్తాయి. "నేను నా పదహారో ఏట రంగ స్థలం ప్రవేశించాను, నా నలభై ఏళ్ళ నట జీవితంలో ఎన్నో ఒడుదుడుకుల్ని చవిచూసేను. ఇప్పుడు నా మొట్ట మొదటి చిత్రంలో ఘంటసాల వెంకటేశ్వరావు గారు పాడిన పాటని వినిపిస్తాను, టింగ్ టింగ్ మీ పైరుకు గ్రోమోర్ ఎరువునే వాడండి". ఇలా సాగుతుంది ఆ ప్రోగ్రాం. దీనికి బదులుగా మనం మార్చబోయే టేపులో ఇలా వుంటుంది. "మనుష్యుల్ని పాలించవలసిన అధికారుల్లో రోజురోజుకి స్వార్థం పెరిగిపోతూంది. దీన్ని తగ్గించాలంటే వచ్చే ఎన్నికల్లో మీరు మాడిజంకే ఓటు వెయ్యండి. మిమ్మల్ని పాలిస్తున్న అధికారులు కన్నా పిచ్చి వాళ్ళను ఎన్నుకోవటం నయం. టింగ్ టింగ్ .... మీ ఓటు మాడిజం గుర్తుకే వెయ్యండి - " ఇలా సాగుతుంది. ఈ గంట సేపూ ప్రోగ్రామ్‌లో మన ఆశయాలూ, మనం ఎంత తెలివైన వాళ్ళమో ఇవన్నీ చెబుతాం. మధ్యమధ్యలో టింగ్ టింగ్‌ల స్టయిల్లో మాడిజం నినాదాలు వుంటాయి".

"ఈ గంట సేపూ రేడియోలో పనిచేస్తున్న వాళ్ళు ఊరుకుంటారా మధ్యలో ఆఫ్ చెయ్యరూ?" అని అడిగాడు ఒక యువకుడు.

"అక్కడికే వస్తున్నా" అన్నాడు పరశురాముడు. "రేడియోలో వస్తున్న ప్రతీ ప్రోగ్రామ్‌నీ వినటానికి డ్యూటీ ఆఫీసర్స్ అని ఇద్దరుంటారు. వీళ్ళలో చాలా మందికి తెలుగు సరిగ్గా రాదు. అయినా ఆ విషయం మనని యిప్పుడు అంతగా బాధించదు. రేడియోలో వస్తున్న ప్రసారాన్ని యింకొక చోట నుంచి కూడా ఆపుచెయ్యవచ్చు. దాన్ని ట్రాన్స్‌మిటింగ్ టవర్ అంటారు. ఊరికి దూరంగా వుంటుందది. మనం జాగ్రత్త తీసుకోవలసింది యిక్కడే.

"ముందు రేడియో స్టేషన్ గురించి చెప్పండి. అక్కడ చాలా మంది వుంటారు కదా. వాళ్ళకన్ను కప్పటం ఎలా?"

"చాలా మంది వుండరు. రాత్రి ఎనిమిదింటికి కొద్ది మంది వుంటారు"

"అయినా గంట సేపు ప్రోగ్రాంని ప్రసారం చెయ్యటం అంటే... అది అసలు సాధ్యమేనా? డ్యూటీ ఆఫీసర్స్ వూరుకొంటారా? గూర్ఖాలు చేతులు కట్టుకుని కూర్చొంటారా?".

"డ్యూటీ ఆఫీసర్స్ వినే రేడియో తాలూకు స్పీకర్ గోడకి వేలాడు గట్టి వుంటుంది. రేడియో స్టేషన్ తాలూకు ఇంజనీర్ వేషంలో మన ఇంజినీరింగ్ యువకుడు అనీల్ వెళ్తాడు ఆ రోజు సాయంత్రం నాలుగింటికి. స్పీకర్స్ అన్నింటికీ కలిపి టేప్ రికార్డర్ కనెక్షన్ యిస్తాడు. ఆ టేప్ రికార్డర్ ఎనిమిదింటికి ఆటోమాటిక్‌గా ఆ సంతట తానే ప్రారంభం అయ్యేలా చెయ్యటం పెద్ద కష్టమేమీ కాదు. ఏం కష్టమా ?

"కాదు" అన్నాడు అనీల్ కుమార్ అనే ఇంజనీరు.

"కాబట్టి రేడియో స్టేషన్‌లో వున్న వాళ్ళకి మామూలు తమ ప్రోగ్రామే జరుగుతున్నట్టూ వాళ్ళవాళ్ళ స్పీకర్లలోంచి వినబడుతుంది. శ్రోతలకు మాత్రం మనది వినబడుతుంది. ట్రాన్స్‌మిషన్ టవర్ దగ్గరమాత్రం మనవాళ్ళు ఇద్దరు అక్కడి ఇంజనీర్స్‌ని స్నేహంగా కంట్రోల్ చేస్తారు." అన్నాడు 'స్నేహం' అన్న పదాన్ని వత్తి పలుకుతూ.

ఒక యువకుడు లేచి, "అన్నిటికన్నా కష్టమైన పని ఇంకొకటి వున్నది" అన్నాడు.

"ఏమిటి?"

"టేపులు మార్చటం. మన టేపు ఆ స్థానంలోకి వెళ్ళాలి. ఎవరికీ అనుమానం రాకుండా అది ప్రసారం కావాలి. ప్రసారం జరుగుతున్నంత సేపూ ఎలా జాగ్రత్తలు తీసుకోవాలా అనే మనం ఆలోచిస్తూ వచ్చాం. డ్యూటీ ఆఫీసరు పెర్సనల్ ఫోను వైరు కూడా కత్తిరించి పబ్లిక్ ఎవరూ ఫోన్‌చేసి చెప్పకుండాకూడా జాగ్రత్త పడతాం. కానీ ఎలా టేపులు మార్చటం?"

"ఆ విషయం నేను చూసుకుంటాను. మనకి తెలిసినవాడు రేడియో స్టేషన్‌లో ఒకడున్నాడు. చెప్పింది చేస్తాడు."

"ఎవడు"

"కృష్ణ - తాండవకృష్ణ"

.........

"ఇంపాసిబుల్. నేను చచ్చినా చెయ్యను" అన్నాడు కృష్ణ. అసలిది సాధ్యమయ్యే పనేనా? ఎవరికైనా తెలిస్తే నాకు జైలుశిక్ష తప్పదు."

"ఎందుకు సాధ్యం కాదు? కొంచెం తెలివితేటలతో వ్యవహరిస్తే సాధ్యం కానిదంటూ ఏమీలేదు. ఎవరికైనా తెలిసిపోవటం అంటావా? ఎలా తెలుస్తుంది? ఆస్కారమే లేదు. అంతా నీ చేతిలోనే వుంది—"

"సారీ నేను చెయ్యను. అసలు ఊహించటానికే వళ్ళు గగుర్పొడుస్తుంది" అన్నాడు కృష్ణ.

"రిజిస్ట్రార్ ఆఫీసు పెయింట్ వేసి పెళ్ళి చేసుకొన్నప్పుడు గగుర్పొడ్చలేదా వళ్ళు?" అని అడిగాడు పరశురాముడు. కృష్ణ పాలిపోయిన మొహంతో "ఏం బెదిరిస్తున్నారా?" అన్నాడు.

"కాదు హెచ్చరిస్తున్నాను. ఆ రోజు మీరు దండలు మార్చుకొంటున్న ఫొటోలు ఇంకా నా దగ్గిరే వున్నాయి. అవి చాలు మీ పెళ్ళయినట్టు ఋజువు చెయ్యటానికి. చెప్పు, టేపు మారుస్తావా?"

కృష్ణ తటపటాయించి "మారుస్తాను" అన్నాడు.

"గుడ్. ప్రపంచ చరిత్రలోనే లేని ఒక అపూర్వ సంఘటనని మాడిజం సంస్థ జరపబోతుంది. రాత్రి ఎనిమిదింటికి - రేడియో వింటున్న వాళ్ళ మతులు పోతాయి. పిల్లలు మాడిజం వేసే జోకులకు కేరింతలు కొడుతూ నవ్వుతారు. ఆడవాళ్ళు 'అసలు ఇది రేడియోయేనా' అని ఆశ్చర్యపోతారు. మగవాళ్ళు బాండులు మారుతూ చెక్ చేస్తారు. అంతా అయోమయం. పరశురాముడు ప్లానింగ్‌కి మరో నిదర్శనం....

....జూలై ఆరో తారీఖు - ఆదివారం రాత్రి ఎనిమిది గంటలకి."

o o o o

జులై ఆరో తారీకు_ఆదివారం.

కృష్ణ టెన్షన్‌తో వణికిపోతున్నాడు. మాడిజం తాలూకు ఇంజనీర్లు, ఇద్దరిద్దరు చొప్పున ఆరుగురు లోపలికి వచ్చారు. వాళ్ళు ఎంత మామూలుగా ప్రవర్తించారంటే, రేడియో స్టేషన్‌లో పని చేస్తున్న వాళ్ళు కూడా, ఆ వచ్చిన వాళ్ళు తమ వాళ్ళేనని భావించారు. నిశ్శబ్దంగా వాళ్ళు తమ పని చేసుకుపోయారు. ఇంటర్నల్ స్పీకర్స్‌కి' రేడియోలకి టేప్ కనెక్టు చేయబడింది. స్టేషన్ గేటు ముందున్న సెంట్రీలకు లోపల జరుగుతున్నది ఏమీ తెలియదు.

కృష్ణ చేతిలోని టేపుని చూసేడు. అచ్చు ఫిలిం హీరో గొంతులానే వుంది పరశురాముడి గొంతు. మధ్యలో టింగ్ టింగ్‌లూ అమ్మాయీ అబ్బాయి కలిసి పాడిన అడ్వర్టయిజ్‌మెంట్ పాట శంకరాభరణం స్టయిల్లో మోసాలు ద్వేషాలు కలబోసినా రంగమే - ఈ ప్రభుత్వమూ" అని. ఎవరైనా చెప్తే తప్ప, తెలుగు రాని ట్రాన్స్‌మిషన్ టవర్ దగ్గిరుండే ఇంజనీరుకి అర్థం కాదు. చెప్పాలీ అంటే అంత దూరం వెళ్లాలి. మామూలు పౌరులు వెళ్ళరు. ఫోను పని చెయ్యదు. అదే రోజు స్టేడియంలో సెంట్రల్ గవర్నమెంటు ఉద్యోగస్తుల సాంస్కృతిక కార్యక్రమాలున్నాయి. కాబట్టి, చాలా మంది, పార్థసారథితో సహా, అక్కడే వుంటారు.

"పరశురాముడూ - యూ ఆర్ రియల్లీ ఇంటలిజెంట్" అనుకున్నాడు కృష్ణ చేతిలోని టేపు చూస్తూ.

o o o o

ఆదివారం రాత్రి 7-50 నిముషాలైంది.

పరశురాముడు రేడియో ఆన్ చేసేడు. అంతకు అయిదు నిమిషాల క్రితమే అతడు డ్యూటీ ఆఫీసర్‌కి ఫోన్ చేసేడు రింగ్ కాలేదు. అంటే అంతా అనుకున్నది అనుకున్నట్టే జరుగుతుందన్న మాట.

ఏదైనా గొడవ అవుతే ట్రాన్స్‌మీటర్ టవర్ దగ్గిరే అవ్వాలి. అక్కడే ఓ జీపు రెడీగా వుంది. ఏ మాత్రం గొడవైనా తమ వాళ్ళని ఎక్కించుకొని వచ్చేయ్యటానికి. కానీ గొడవ జరగటానికి ఏ కోణంలో చూసినా స్కోపు లేదు.

8_00 అవటానికి యింకా ముప్పై సెకన్లున్నాయి.

వాద్య సంగీతం వినిపిస్తూంది.

ఒక వేళ ఎవరైనా రేడియో స్టేషన్ కొచ్చి స్వయంగా బైట రేడియోల్లో వినిపిస్తూన్న విషయం గురించి చెప్పాలన్నా పావు గంట పడుతుంది. ఆ మాత్రం చాలు అలజడి సృష్టించటానికి. మరుసటి రోజు పేపర్ల నిండా యీ వార్తలే. ఫారిన్‌లో కూడా యింత వరకూ ఎవరూ చెయ్యనిది ...

ఎనిమిదయింది.


అంత వరకూ వస్తూన్న వాద్య సంగీతం ఆగిపోయింది. అమ్మాయి గొంతు - "ఆకాశవాణి .... కేంద్రం యిప్పటి వరకూ బాలమురుగన్ గారి వాయొలిన్ విన్నారు. తరువాతి అంశం వెంటనే ప్రసారం ..." పరశురాముడు పక్క స్టేషన్ ట్యూన్ చేసేడు.

ఒక క్షణం నిశ్శబ్దం తరువాత కృష్ణ గొంతు "ఆకాశవాణి - మా శ్రోతలకు యీ వారపు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రఖ్యాత నటులు శ్రీ ... గారు నిర్వహిస్తారు". లైవ్ నుంచి రికార్డర్‌కు మారిన చప్పుడు " .... శ్రోతలకు నమస్కారం" నటుడి కంఠం వినబడింది. "దాదాపు ఇరవై సంవత్సరాల క్రితం నేను రంగ ప్రవేశం చేసేను. అప్పట్లో మాకు ఇన్ని సాంకేతికమైన పరికరాలుండేవి కావు - కానీ అప్పటి నటులకూ యిప్పటి నటులకూ పోల్చుకుంటే..." రేడియో కట్టేసిలేచాడు పరశురాముడు. అతడి మొహం ఎర్రగా కందిపోయింది.

ఇది జరిగిన గంటకి కృష్ణ చేతులు కట్టుకొని అతడి ఎదురుగా నిలబడి వున్నాడు పరశురాముడు కోపంతో చిటపటలాడుతున్నాడు.

కవితకి కార్టూన్ :

ఐడియా: దేవిప్రియ ; బొమ్మలు: జయదేవ్




కప్పి చెప్పేది కవిత్వం

విప్పి చెప్పేది విమర్శనం — డా॥ సి. నారాయణరెడ్డి.

"ఈ ఆపరేషన్ వల్ల మా సంస్థకు కలిగిన నష్టం ఎంతో తెలుసా? ఆరు వేలు".

"నెలకు మూడు వందలు చొప్పున ఇచ్చుకొంటాను" అన్నాడు కృష్ణ.

"డబ్బు సంగతి సరే – చెవులు పిండి మరీ వసూలు చేస్తాను – నా పథకం –"

"దాని కేముంది సార్ – మళ్ళీ యింకోసారి పెట్టుకోవచ్చు"

పరశురాముడు మరింత మండిపడి, "ఇదేమన్నా పెళ్ళి నిశ్చయం అనుకున్నావా – ఒక ముహూర్తం దాటిపోతే యింకొకటి పెట్టుకోవటానికి – అసలు యిలా ఎందుకు చెయ్యాల్సివచ్చిందీ చెప్పవేం?" అన్నాడు.

"ఇది మనం అనుకున్నట్టు జరిగితే నేరం మొట్టమొదట రాధ మీదకే వెళ్తుంది. పోలీసులు ఆమెని నిర్బంధిస్తారు. ఆమె ఉద్యోగం పోతుంది. అందుకు"

"మాడిజం సంస్థలో ఆడి తప్పటం వుండదు. నీ పెళ్ళి ఫోటోలు పత్రికలో వేయిస్తాను".

"థాంక్స్ సార్. నాకు ఖర్చు తప్పింది."

"ష్యాట్" అని అరిచేడు పరశురాముడు.

"అవును. రాధని ఈసారి నిజంగా పెళ్ళి చేసుకుందా మనుకొంటున్నాను. నేను చాలా ఆలోచించాను పరశురాముడుగారూ. ఈ పెళ్ళి అనేది ఎంత కాదనుకున్నా మనసులో ఓ పచ్చని ముల్లులా గుచ్చుకొంటూనే వుంది. మామూలు సెక్స్ సంగతి వదిలేస్తే – స్నేహం కూడా కలవాలి – ఆత్మీయత పంచుకోవాలీ అంటే పెళ్ళి అనేది ఓ మంచి సాధనంగా కనబడుతూంది. పెళ్ళి లేకుండా సెక్స్ ఏదో కాలక్షేపానికీ థ్రిల్‌కి సరిపోతుందే తప్ప అనుమాన రహితమైన దగ్గిరతనానికి దారితీయదు. రాధతో ఇంత ముగ్ధమైన అనుభవం జరిగేక నాకు మామూలు స్నేహం సంతృప్తి ఇవ్వటంలేదు. అయితే నేను పశ్చాత్తాపంతో కృంగిపోతున్నాననీ – పెళ్ళి అయ్యాక ప్రవరాఖ్యుడి నయిపోతాననీ అనటంలేదు. ప్రస్తుతం మాత్రం రాధని చేసుకోకపోతే ఉండలే ననిపిస్తూంది. అమాయకమైన తన మొహమే జ్ఞాపకం వస్తూంది మాటి మాటికీ. మరి దాన్నే స్నేహమంటారేమో" అని ఆగేడు కృష్ణ.

చాలాసేపు పరశురాముడు మాట్లాడలేదు. తరువాత అన్నాడు "అంతా అయిపోయేక ఇప్పుడు ప్రేమేమిటోయ్ – ఏం సుఖపడ్తావ్?"

"అయ్యా పరశురాముడుగారూ. ఇప్పటికే మేం నలుగురం ప్రేమ గురించి నాలుగు థియరీలు ప్రతిపాదించాం. మీరు అయిదో థియరీ చెప్పకండి. నేను నా పాట్లేవో పడతాను. ఆఖరుగా చిన్న ప్రశ్న. నేను చేసిన పనికి ప్రతిగా మాకు హాని చెయ్యరుగా."

"మాడిజంకి వ్యక్తుల్ని గాయపర్చటంలో నమ్మకం లేదు"

"థాంక్స్ గురూగారూ"

"మీ ఆవిడ్నికూడా మా సంస్థలో చేర్పించు"

"కుదర్దేమో సర్. ఇంకో రెండు నెలల్లో మెటర్నిటీ లీవ్ పెడ్తుంది. ఆ తర్వాత ఎలానూ పిల్లల్ని చూసుకోవటమే సరిపోతుంది."

పరశురాముడు మొదటిసారి ఆశ్చర్యపడి "ఉద్ధండుడివే" అన్నాడు.

కృష్ణ సిగ్గుపడి, "అదేకద్సార్ ఈ కథని సెంటిమెంటల్‌గా ముగించింది" అన్నాడు.

o o o

ఇది జరిగిన నాల్గురోజులకి జయ రిజైన్ చేసింది.

ఆ విషయం అంతకుముందే గాలివార్తలా తెలిసిన సారథి ఆశ్చర్యపడలేదు. కొంచం బాధగా "ఎందుకు జయా రిజైన్ చెయ్యడం" అన్నాడు.

"అక్కడ జీతం ఇంకా ఎక్కువ వస్తుంది సర్" అన్నది నవ్వటానికి ప్రయత్నిస్తూ. అతడు నవ్వలేదు. తలెత్తి సూటిగా చూసేడు. ఆమె తల దించుకొంది. ఇద్దరికి తెలుసు అసలు కారణమేమిటో.

ఆమె లేచింది.

"బెస్ట్ ఆఫ్ లక్ జయా"

"థాంక్యూ సర్"

ఆమె బైటకి నడిచింది. అతడూ లేచి కిటికీ దగ్గిరకి నడిచేడు. ఆమె నడుస్తూ వెళ్ళిపోవటం కనిపిస్తూంది. నెమ్మది నెమ్మదిగా అదృశ్యమైపోయింది. అతడు చాలాసేపు అలానే శూన్యంలోకి చూస్తూ నిలబడ్డాడు.

తరువాత రూమ్‌లోంచి బైటకొచ్చేడు.

పక్కనే అసిస్టెంట్ డైరెక్టర్ రూమ్. ఆయన ఈ సంవత్సరం రిటైరవుతున్నారు. ఇంకో ఇరవయ్యేళ్ళకి తనూ రిటైరైపోతాడు. రేడియో మాత్రం మోగుతూనే వుంటుంది. కొంతమంది ఆ సాధనాన్ని అపూర్వంగా తీర్చి దిద్దటంకోసం కష్టపడుతూ వుంటారు. కొందరు నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తూనే వుంటారు. జీవితంలోకి ప్రవేశించినట్టు అందులోకి రకరకాల వ్యక్తులు వస్తూవుంటారు. తమ అభిప్రాయాల్ని బహిర్గతం చేసి, వెళ్ళిపోతూ వుంటారు. కామెడీలు... ట్రాజెడీలు... హాస్యం... దుఃఖం.... అన్నీ.

అతడు టాక్సీ పక్కనున్న రూమ్ దగ్గిర ఆగేడు. ఎవరో కొత్త అమ్మాయి టేప్‌తో కుస్తీ పడ్తోంది.

"ఏం చెయ్యాలి"

హఠాత్తుగా వినబడిన ప్రశ్నకి ఆమె ఉలిక్కిపడి చూసి, బెదురుగా "ఓ నాటకాన్ని డబ్ చెయ్యాలి సార్" అంది.

అతడు టేప్ ఇన్సర్ట్ చేస్తూ "ఏం టేప్ ఇది" అని అడిగేడు.

"కావ్య శాకుంతలం"

"నువ్వు చేసేది ఏది"

"వరూధినీ ప్రవరాఖ్యం"

అతడు రివైండ్ బటన్ నొక్కేడు. గతస్మృతుల్ని చెరిపేసుకోవటానికి టేప్ వెనక్కి తిరుగుతూంది. జీవితం కాదది. టేపు. సులభంగా తిరిగిపోతూంది.

## కృతజ్ఞత

ఈ నవల వ్రాయటానికి చాలామంది సహకరించేరు. అందరికీ కృతజ్ఞతలు. అందరూ రేడియో స్టేషన్‌లో పనిచేసేవారే అయివుండటం విశేషం. అయితే, ఈ నవలలోని పాత్రలూ, సంఘటనలూ కేవలం కల్పితం. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినవి కావు.

—వీరేంద్రనాథ్.